ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, డిసెంబర్ **14, 2010**

పదమూడవ సమావేశము, సంపుటము **VII**, నంబరు. **4**

వికృతి నామ సం. మార్గశిర శు. **8**

**TUESDAY, THE 14TH DECEMBER, 2010**

**THIRTEENTH SESSION, VOLUME VII, NO.4**

**23 AGRAHAYAN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ పి. సత్యనారాయణ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ సూరారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**మంగళవారం, డిసెంబరు 14, 2010**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : 1) వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

   2) తెలుగు దేశం పార్టీ నాయకుల అరెస్టు గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. ప్రత్యేక ప్రస్తావన.

4. అర్జీల సమర్పణ.

5. ప్రశ్న నం. 28 (4820 )

   – ఎపిఐఐసి చే ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు భూముల కేటాయింపుపై చర్చ కొనసాగింపు.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

**2010, డిసెంబరు 1 4వ తేది, మంగళ వారం**

పదమూడవ సమావేశపు నాలుగవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

\- - -

## సభా కార్యక్రమం – వాయిదా తీర్మానాల అనుమతి గురించి

తెలుగు దేశం పార్టీ ఎమ్ ఎల్ ఏ ల అరెస్టు గురించి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ( అసెంబ్లీ ) : సార్, ప్రజాస్వామ్యంయొక్క గొంతు నొక్కబడుతోంది. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. చర్చకు అనుమతించండి.

శ్రీ దాడి వీరభద్రరావు ( విశాఖపట్నం ): నిన్న జరిగిన సంఘటన మీద అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. రైతుల సమస్య గురించి రైతు సంఘాల ప్రతినిధులు 14మంది మాత్రమే ముఖ్యమంత్రిగారిని కలవడానికి వచ్చారు. అయితే, అక్కడ ఉన్న సిస్టమ్స్ వల్ల విజటర్ పాసులు ఇవ్వడానికి వీలవదని చెప్పడం జరిగింది. దాంతో వారు, కొంతమంది నాయకులు బయటకు వస్తే రిప్రజెంటేషన్లు ఇచ్చి వెడతామని చెప్పడం జరిగింది. అందుచే కొంతమంది ఎమ్ఎల్ఏలు రిప్రజెంటేషన్లు తీసుకోవడానికి అసెంబ్లీ బయటకు రావడం జరిగింది. ఈ లోపల గన్ పార్క్‌లో ఉన్న రైతు సంఘాల ప్రతినిధులను అరెస్ట్ చేసి తీసుకు వెళ్లారు. అలా ఎందుకు జరిగిందని పది మంది ఎమ్ఎల్ఏలు వచ్చి అడిగితే వారిని కూడా పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువెళ్లారు. ఇంతలో చంద్రబాబు నాయుడు గారు, ఇతర ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్‌సీలు రిప్రజెంటేషన్లు బయటే తీసుకుందామనే ఉద్దేశంతో పబ్లిక్ గార్డెన్స్ గేటువరకూ రావడం జరిగింది. అప్పటికే రైతు సంఘాల ప్రతినిధులను, ఎమ్ఎల్ఏలను అరెస్ట్ చేసి తీసుకువెడుతున్న విషయం వారి దృష్టికి వచ్చింది. అయితే ఎమ్ఎల్ఏలను ఆపండి, వారిని అరెస్ట్ చేయవలసిన అవసరం ఎందుకని అడగడం జరిగింది. అయినా, వినకుండా పోలీసులు చాలా స్పీడ్‌గా, దౌర్జన్యంగా ఎమ్ఎల్ఏలను తీసుకువెళ్లడం జరిగింది. అందుకు నిరసనగా పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా రోడ్డుమీద, చంద్ర బాబు నాయుడు గారు, ఇద్దరు ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్‌సీలు బైఠాయించడం జరిగింది. మా డిమాండ్ ఏమిటంటే అరెస్ట్ చేసి తీసుకువెళ్లిన ఎమ్ఎల్ఏలను, రైతు సంఘాల ప్రతినిధులను తీసుకురండి. మేము వెళ్లిపోతామని చెప్పడం జరిగింది. దానిని కన్సిడర్ చేయకుండా, అందరినీ గోషామహల్ తీసుకువెళ్లడం జరిగింది. సార్, అరెస్ట్ చేసే ముందు పోలీసులు కనీసం మిమ్మల్ని డిటెన్షన్ గురించి గానీ, ఫలాన సెక్షన్ కింద అరెస్ట్ చేస్తున్నామని గానీ అక్కడకు వచ్చిన ఉన్నతాధికారి ఒక్క మాట కూడా చెప్పలేదు. కనీస మర్యాద కూడా పాటించకుండా ఎక్కడకు తీసుకువెడుతున్నారో తెలియదు, సంఘటన జరిగినప్పుడు అక్కడ నేను కూడా ఉన్నాను, ఏమి చెయ్యబోతున్నారో తెలియకుండా, గోషామహల్‌కు తీసుకువెళ్లారు. సాయంత్రం 7.00 గంటలవరకూ మమ్మల్ని పట్టించుకున్న నాథులు లేడు. అసలు మమ్మల్ని డిటెయిన్ చేశారా? అరెస్ట్ చేశారా అసలు ఏమిటనే విషయాలు కూడా మాకు తెలియలేదు. ప్రాథమిక హక్కులకు

భంగం కలిగే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం పేరు చెప్పి, ముఖ్యమంత్రిగారు అరెస్ట్ చేయమన్నారు, చేస్తున్నామనే పద్ధతిగా ఉంది. పోలీసుల ప్రవర్తన ప్రభుత్వానికి కూడా చాలా అవమానకరం. పోలీసుల విధానం ప్రజాస్వామ్య గొంతు నులిమే పరిస్థితిగా కనపడుతోంది? ఇంత అన్యాయంగా అరెస్ట్ చేయడంపై దీనిపై మా నిరసన వ్యక్తం చేస్తున్నాము. ధర్నా చేస్తే రక్షణ లేదన్నట్లుగా నేటి పరిస్థితి ఉన్నది, ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుంది? పోలీసులు హై హ్యాండెడ్‌గా ప్రవర్తించడం చూస్తే అధికార దుర్వినియోగం చేస్తున్నట్లుగా మాకు అనిపిస్తోంది. దీనిపై ప్రభుత్వం ఈ సంఘటనపై క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, దురదృష్టవశాత్తు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలనే నిర్ధారణకు వచ్చిందనే అనుమానం వస్తోంది. ప్రజాస్వామ్యం అభివృ ద్ధి చెందిన తరువాత, గతంలో రికగ్నైజ్‌డ్ అపోజిషన్ లీడర్లకు కాబినెట్ ర్యాంకు ఇచ్చి గౌరవించారు. నేడు కూడా మన అపోజిషన్ లీడర్లు కాబినెట్ ర్యాంకు హోల్డర్లు. కనీసం అరెస్ట్ చేసేటప్పుడు ఒక ఉన్నతాధికారి వెళ్లి ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో మర్యాదకైనా చెప్పకపోతే ఎలా? ఈ ప్రజాస్వామ్యాన్ని ఏం చెయబోతున్నారు? 14 సంఘాలు వెళ్లి......

(ఈ సందర్భంలో శ్రీ దానం నాగేందర్ వివరించే ప్రయత్నం చేశారు)

నాగేందర్ గారు తరువాత చెబుదురుగానీ, తరువాత ఆన్సర్ చేద్దురు గానీ, No running commentary, we don't allow it. Please.

శ్రీ దాడి వీరభద్రరావు : వారిని (శ్రీ దానం నాగేందర్ నుద్దేశించి ) రన్నింగ్ కామెంటరీ పూర్తి చేయమనండి సార్, అప్పుడు మాట్లాడతాము. మంత్రులు రన్నింగ్ కామెంటరీ చేయమనండి సార్, మేము కూర్చుంటాము.

శ్రీ డి. నాగేందర్ : రన్నింగ్ కామెంటరీ కాదు సార్, నిన్న హౌజ్‌లో రెండు సెన్సిటివ్ ఇష్యూస్ రేయిజ్ అయ్యాయి. రెండు ఇష్యూస్ ఏమిటంటే, విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం ఒకటి, రెండవది రైతుల సమస్యలపై చర్చించడం దానిపై షార్ట్ డిస్‌కషన్ మీద సభాపతి అంగీకరించారు. అయితే, హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, it will be the responsibility of the Opposition Parties to offer their constructive and valuable suggestions.

శ్రీ దాడి వీరభద్రరావు వారిని ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వమనండి సార్. రన్నింగ్ కామెంటరీ చెయ్యకూడదు.

శ్రీ డి. నాగేందర్ : ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏమున్నది. నిన్న రోడ్డు మీద కూర్చున్నారు. ఎందుకు కూర్చున్నారో, చెప్పి కూర్చున్నారో, అది రిస్ట్రిక్ట్ ఏరియా కాబట్టి పోలీసులు రియాక్ట్ అయ్యారు. Then, how can you name the Hon'ble Chief Minister?

(అంతరాయం)

ఉ. 10 .10

ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారని ఎవరన్నా మీకు చెప్పారా? అపోజిషన్ లీడర్‌గారు ముఖ్యమంత్రిగారి ఆదేశాలమేరకు చేస్తారని చెప్పారు. ముఖ్యమంత్రిగారి ఆదేశాలని ఎవరు చెప్పారు? మీరు ఇక్కడ ముఖ్యమంత్రిగారిని క్రిటిసైజ్ చేసే ముందు, otherwise, if you want to offer any valuable suggestions, the Government is prepared to examine the same.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, దురదృష్టవశాత్తు, మిత్రులు నాగేందర్‌గారు కూడా సభా మర్యాదలను పాటించలేకపోతున్నారు . Please don't make any comments in between the discussion. వారు ఏదో తగువులాడినా, ఎవరి అనుభవాలు వారికి ఉన్నాయి. మా అనుభవాలు మాకు వున్నాయి. మీ అనుభవాలు మీకున్నాయి. మీ దగ్గర ఏమన్నా ఉంటే నేర్చుకుంటాము. లేకపోతే వదిలివేయండి. మీకు ఇష్టం లేకపోతే వదిలివేయండి. కామెంట్ చేయకండి. మీరు అభివృద్ధిలోకి రావాలి. ఇంకా పైకి రావాలి. వయస్సు చిన్నది. We expect you to grow more in future. డెమొక్రసీలో ఆ అవకాశం ఉంది. అవకాశం ఉంటే వారు ఎదగాలనే కోరుకుంటున్నాము. మేము విమర్శ చేస్తున్నాము అంటే సద్విమర్శ చేస్తున్నాము. అది కూడా భరించలేకపోతే ఇబ్బందిగా ఉంటుంది. రాష్ట్రం ఎట్లా ఉందో వారికి తెలియడంలేదు. కంట్రోల్‌లో ఉందని అనుకుంటున్నారు. కంట్రోల్ చేస్తున్నాము, పరిపాలన చేస్తున్నాము అని మంత్రులు అనుకుంటే, మీ పరిపాలన బయట నడవడంలేదు. దురదృష్టవశాత్తు, రోశయ్యగారు నిన్న చెప్పారు, ఆయన ఏదో నిర్ణయం తీసుకోవడం వలన ఈ పరిస్థితి వచ్చింది. ఇది రాష్ట్రానికి మంచి పరిస్థితి కాదు. చాలామంది మంచి పరిస్థితి అనుకుంటున్నారు. I don't think it is a good change. It is a negative change.

( శ్రీ బి. రాధాకృష్ణయ్య తమస్థానం నుండి లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు )

శ్రీ దాడి వీరభద్ర రావు : నాగేశ్వర రావుగారిని మాట్లాడనివ్వండి .

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మీకు ఏదన్నా పదం ఇష్టం లేకపోతే విత్‌డ్రా చేయాలని చెప్పండి. మీకు అభ్యంతరకరమైనదని చెప్పండి. ఎక్స్‌పంజ్ చేయించండి. నాకు ఇష్టం లేదు, ఈ పరిణామం మంచిది కాదని చెప్పండి.

శ్రీ బూదాటి (రాధాకృష్ణయ్య నామినేటెడ్) : మా ప్రభుత్వం పని చేయడంలేదా? చేయడంలేదని ఎట్లా చెబుతున్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః పనిచేయడంలేదు. ఇది నూరుపాళ్లు వాస్తవం. దానికి ఆందోళన అవసరం లేదు. మీ ప్రభుత్వం పనిచేయడంలేదనేది గొప్ప విమర్శా? బాగా పనిచేస్తుందని మీరు చెప్పండి. వారికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాలంటే మాట్లాడలేము. ఇది సద్విమర్శ. పనిచేస్తుందని చెప్పండి. మీకు కనిపించడంలేదని చెప్పండి. మీకు ఇష్టమైతే వినండి లేకపోతే it is up to. . . . . ?

శ్రీ ఆర్. రెడ్డెప్ప రెడ్డి ( చిత్తూరు) ః ఛైర్మన్ సర్, చాలా క్వశ్చన్స్ ముఖ్యమైనవి ఉన్నాయి . We have come prepared to participate in the business of this august House. రోజూ ఏదో ఒక గొడవ పెట్టుకుంటే ఎట్లా సార్ ?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః ఎడ్జర్నమెంట్ మోషన్ కూడా ఎజెండాలో ఒక భాగం. అది కూడా అర్థం చేసుకోకపోతే .........

శ్రీ ఆర్. రెడ్డెప్ప రెడ్డి ః They can make their points in a brief manner. But repeatedly reminding the same issue, is eating away our time.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః మీరు చెబితే నేర్చుకుంటాము.

MR. CHAIRMAN: Everybody is concerned about the time of the House.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః సార్, నిన్న జరిగిన సంఘటన చర్చనీయాంశం. రైతు సంఘాలు, వివిధ పార్టీల వారిని కలవడానికి మీరు పనిచేస్తున్నారనే అభిప్రాయంతో వచ్చారు. పనిచేయడంలేదు అనుకుంటే కలవలేదు. ప్రజా ప్రతినిధులను కూడా కలిసి విజ్ఞాపనపత్రాలు ఇవ్వాలని వారు అనుకున్నారు. బయట జరిగే పరిణామాలు మీకు ఇష్టం లేద. అపోజిషన్ లీడర్ అంటే గుర్తింపు లేదు. అగౌరవం చేయాలనే అభిప్రాయం ఉంది.

( అధికారపార్టీ నుండి అభ్యంతరం )

మేము దేనికి వున్నాము చెప్పండి?

శ్రీ దాడి వీరభద్ర రావు ః మమ్ములను మాట్లాడనివ్వరా? మేము ఎంతసేపు మాట్లాడాలో వారు చెబుతారా? మేము ప్రభుత్వంపైన మాట్లాడకూడదు. విమర్శించకూడదు. ప్రభుత్వాన్ని విమర్శించకూడదని రూలింగ్ ఇవ్వండి. అపుడు ప్రజా ప్రతినిధులుగా ఉండాలా మానాలా తేల్చుకుంటాము.

(తెలుగుదేశం, సిపి ఐ, సిపిఎం పార్టీలకు చెందిన గౌరవసభ్యులు తమతమ స్థానాలలో నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

మిస్టర్ ఛైర్మన్ ః అందరూ సహకరించితేనే సభ జరుగుతుంది.

శ్రీ ఆర్. రెడ్డెప్ప రెడ్డి ః మాకున్న హక్కులు మేము కోల్పోతున్నాము అనే భావనతో చెప్పడం జరిగింది. బిజినెస్ చాలా ఉంది. అది అర్థం చేసుకోండి.

మిస్టర్ ఛైర్మన్ః నాగేశ్వర రావుగారూ, త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః మీరు ప్రొటెక్ట్ చేయాలికదా సార్! మీరు ప్రొటెక్ట్ చేస్తే, మాట్లాడడానికి అభ్యంతరం లేదు . మాట్లాడవద్దు అంటే మాట్లాడము .

మిస్టర్ ఛైర్మన్ః ఓపిక ఉండాలి కదా సార్!

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః ప్రభుత్వపక్షానికి చెప్పరా? దయచేసి మా సహనాన్ని పరీక్షించవద్దు.

మిస్టర్ ఛైర్మన్ః అందరికీ చెబుతున్నాను.

శ్రీ కె. దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః అధ్యక్షా, తమరిని అడ్రస్ చేస్తూ, పాయింట్స్ రేయిజ్ చేయవచ్చు గాని, ఈ విధంగా డైరెక్ట్‌గా మాట్లాడడం సభా మర్యాద కాదని వారు అర్థం చేసుకోవాలి .

మిస్టర్ ఛైర్మన్ః మొదటి నుండీ చేస్తున్నారు .

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః సార్, ప్రభుత్వం యాక్ట్ చేయదలచుకున్నపుడు మర్యాద పాటించాలి, అపోజిషన్ లీడరన్నా, ఫ్లోర్ లీడరన్నా ఇతర పార్టీలు నాయకులన్నా మర్యాద ఇవ్వదలచుకుంటే, పుచ్చుకోదలచుకుంటే పద్ధతి ఉంది. అందరిని పక్కకు తీసి మిగిలినవారిని గోషామహల్ స్టేడియం దగ్గర ఉంచినట్లుగా టీవిలలో, పత్రికలలో చూడాల్సి వచ్చింది. అసెంబ్లీ ప్రిమిసెస్ నుండి ఖాళీ చేయించారు. వేరేచోట వారిని సీజ్ చేశారు. ప్రజాస్వామ్యంలో మీకు ఇష్టంలేకపోతే గొంతునొక్కుదామనా? మాట వినరా? హౌజ్‌లో ఎట్లా జరుగుతుందనేది. All big people are sitting here in this House. ఏమి చేస్తున్నాము? ఇక్కడ కూడా జరగనివ్వని పరిస్థితి తెస్తారా? Did we not cooperate with the Chair? Did we not cooperate with the Government for the last three and a half years. మూడున్నర సంవత్సరాల పైన సవ్యంగా అన్ని ప్రొసీడింగ్స్ జరిగాయి. ఇక్కడ కూడా గందరగోళం వీలులేకుండా ప్రయత్నం చేస్తున్నాము. మేము సహకరించామని అనిపించుకున్నాము. చీఫ్ మినిస్టరుతో కూడా అనిపించుకున్నాము.

ఉ.10.20

సర్, ఈ పద్ధతి బాగోలేదు. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి. మమ్మల్ని, మా రైట్స్‌నీ చెయిర్ ప్రొటెక్ట్ చేస్తుంటే మేము మాట్లాడగలుగుతాము. వారు ఇట్లాగే అడ్డం పడదలచుకుంటే, ఒ.కే., మీరు సహనం కోల్పోతున్నారు. బయట ప్రజలు చూస్తున్నారు. మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః సర్, మమ్మల్ని మాట్లాడమంటే మేము మాట్లాడతాము కాని అక్కడ నుంచి రన్నింగ్ కామెంటరీ వుంటే ఎట్లా? నిన్న చూసాము కదా! ఒక మెంబర్ సత్యాగ్రహం చేస్తూంటే, దాని మీద మాట్లాడే ప్రయత్నం చేస్తుంటే, అప్పుడూ కామెంటరీ. రఘువీరా రెడ్డి గారు సమాధానం ఇస్తూ వుంటే, దాని మీద కామెంటరీ. ఇట్లా అయితే ఎట్లా సర్ ?

మీరు మాకు రక్షణ కల్పించాలి కదా! ఈ రోజు మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. నిన్న రైతు ప్రతినిధులు రైతుల యొక్క ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ఇవ్వాలని వెళితే, వారిని అరెస్ట్ చేసారు. వారి అరెస్టు అప్రజాస్వామికం . ముఖ్యమంత్రి గారికీ, మంత్రి గారికీ మెమోరాండం ఇవ్వకపోతే మేము ఎవరికి ఇవ్వాలి? వారిని అరెస్టు చేస్తే, ఇదేమి న్యాయమని శాసన సభ్యులు అడిగితే, వారిని అరెస్టు చేయడం, ప్రతిపక్షనాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం . దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను. రైతుల సమస్యలు చాలా తీవ్రంగా వున్నాయి, వాటిని చర్చించి మెరుగైన పరిష్కారం చూపించాలి. సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల ఇటువంటి కొత్త సమస్యలు ఏర్పడుతున్నాయి.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, గత రెండు రోజులుగా మన అజెండాలో రైతుల సమస్యలను గురించి చర్చించాలని అనుకుంటున్నాము కాని కుదరడం లేదు. ఈ విషయానికి సంబంధించి, మన చర్చలకు ఉపయోగపడేటట్లుగా రైతులు మనకు అదనపు సమాచారం ఇవ్వడానికి వచ్చారు. గుంపులు గుంపులుగా వారు రాలేదు. వారి నుంచి మెమొరాండం తీసుకుని పంపిస్తే డిగ్నిఫైడ్‌గా వుండేది. మీరు గ్యాలరీలో కూర్చోండని చెప్పడం మంచి పద్ధతి కాదు. మాట్లాడానికి వచ్చిన శాసన సభ్యులను, ప్రతిపక్షనాయకులను అరెస్టు చే యడం కరెక్ట్ కాదు. ఇది ఇట్లాగే కొనసాగితే, భవిష్యత్తులో ఎవరూ రాయబారాలకు పోరు. మర్యాదగా ఇచ్చే రిప్రజెంటేషన్లను మీరు తిరస్కరిస్తారు, గుంపులు గుంపులుగా వస్తే కేసులు పెడతారు. అందువల్ల నిన్న జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః సర్, మా కేసు అంతా సబ్మిట్ చేసాము. ఇది సభ్యుల ప్రివిలేజ్‌కు సంబంధించిన అంశం. మా ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విషయం. హోం మంత్రి గారిని సభకు పిలిపించండి, జరిగిన సంఘటనకు వారు పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని కోరుతున్నాను. అట్లా కానట్లయితే, మాకు రక్షణ లేదు. ఇది పోలీసుల తాలూకు ఎక్సెస్ యాక్షనా లేకపోతే ప్రభుత్వం యొక్క డైరక్షన్‌తో ఇట్లా చేసారా అనేది మాకు కూడా తెలియాలి కదా!

శ్రీ డి. నాగేందర్ ః సర్, ఇందులో రెండు ఇష్యూస్ వున్నాయి. పెద్దలు నాగేశ్వరరావు గారితో కలిసి నేను దశాబ్ద కాలం పాటు శాసన సభ్యుడిగా పనిచేసాను. వారు ఒక రిమార్కు పాస్ చేసారు. Definitely, the Government would welcome the constructive and valuable suggestions from the Opposition and other Parties. వారు ఇచ్చే కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ అన్నిటినీ వినడానికి మేము ఓపికతో వున్నాము. కాని ఫార్చునేట్లీ ఆర్ అన్‌ఫార్చునేట్లీ, ఆ రోజు జరిగిన సంఘటనలకు సంబంధించి మీరు కూడా ఒకటి అర్థం

చేసుకోవాలి. ఇష్యూ మీద ప్రభుత్వం చాలా క్లారిటీతో వుంది. ఇమ్మీడియట్‌గా చర్చించాలి, ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలు ఏ రకంగా తీసుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది. కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడ జరిగిన నష్టాలకు సంబంధించి టెంటేటివ్‌గా వచ్చిన నివేదికను పంపించడం కూడా జరిగింది. పూర్తి స్థాయిలో నివేదిక వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వ సహాయం ఎట్లా తీసుకోవాలి అనేది ఆలోచించడం జరుగుతుంది. రైతుల పట్ల ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ఆలోచనతో వుంది.

ఇక నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి వారేమన్నారంటే, ప్రభుత్వం మా గొంతు నొక్కుతున్నదని చెప్పారు. మమ్మల్ని అరెస్టు చేసిన తరువాత మమ్మల్ని ఏమి చేస్తున్నారో తెలియదని చెప్పారు. పోలీసులు క్లియర్‌గా చెప్పడం జరిగింది. పర్సనల్ బెయిల్ మీద వెళ్లిపోవచ్చునని చెప్పారు. ఇంటెన్షనల్‌గా మీరు అక్కడ కూర్చున్నారు కాని, మిమ్మల్ని రాత్రంతా అక్కడే వుంచాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఒక సంఘటన జరిగినపుడు ప్రభుత్వం ఆ ఇష్యూ యొక్క సెన్సిటివిటీని అర్థం చేసుకుని ముందుకు వెళుతుంది కాని కక్ష తీర్చుకోవాలనే వెంజెన్సీ నేచర్‌తో ముందుకు వెళ్లారు. ఆ రకంగా ఆలోచించడం కరెక్ట్ కాదు. మీరు కూడా అర్థం చేసుకోవాలి.

రోడ్డు మీద బైఠాయించినపుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని లిఫ్ట్ చేసారు తప్ప మీరు అక్కడ కూర్చోకూడదని కాదు. మీరు పబ్లిక్‌కు ఇన్‌కన్వీనియన్స్ కాని ప్లేస్‌లో ఎక్కడ కూర్చున్నా లేక ధర్నా చౌక్ దగ్గర కూర్చున్నా మిమ్మల్ని లిఫ్ట్ చేసి వుంటే ప్రభుత్వాన్ని తప్పు పట్టవచ్చు. కాని ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోనీయకుండా చేస్తూ, ప్రభుత్వం అడ్డం పడిందని అంటే ఎట్లా ?

ప్రభుత్వం చాలా క్లియర్‌గా వుంది. ఏ సమస్య వచ్చినా, ఏ డిస్కషన్ వచ్చినా అందరి అభిప్రాయాలనూ పరిగణనలోకి తీసుకున్న తరువాత ప్రభుత్వ పరంగా ఏ చర్య తీసుకోవాలనేది ప్రభుత్వానికి ఆలోచన వుంటుంది. కాని ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా ముందుకు పోతోందని, సహనం కోల్పోయిందని ఎవరో చెబుతున్నారు, డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేకుండా దీని మీద కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్‌ను ఇవ్వండని కోరుతున్నాను. Even now, the Government is ready to receive your important and valuable suggestions, if any. ఈ ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటుంది.

రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి పూర్తి సానుభూతి వుంది. తెలుగుదేశం పార్టీ వారు రైతుల గురించి మాట్లాడుతుంటే, బయట అనుకుంటున్నారు, నేను అనేది కాదు, తెలుగుదేశం వారికి రైతుల మీద ఇంత ప్రేమ ఎప్పుడొచ్చిందని భారతదేశ మంతా ముక్త కంఠంతో రైతుల గురించి మనం తీసుకుంటున్న చర్యలను గురించి మాట్లాడుతున్న పరిస్థితి ఏర్పడింది. రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, వంటి సదుపాయాలను ఎన్నిటినో రైతులకు మనం కల్పించడం జరిగింది. అందువల్ల మీరు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వండి. నిన్న అక్కడ ఏర్పడిన పరిస్థితులను అదుపు చేయడానికి పోలీసులు చేసారు తప్ప ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో పోలీసులు వ్యవహరించలేదు, కేసులు పెట్టలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, మంత్రి గారు హోం మంత్రి కాదు కాబట్టి వారికి తగిన సమాచారం వుండి వుండదు.

శ్రీ డి. నాగేందర్ : నేను హైదరాబాదు వాడినే, నాకు అన్నీ తెలుసు.

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు సంబంధిత మంత్రి కాదు కాబట్టి, మీ దగ్గర పూర్తి సమాచారం వుండదు. కాని నేను ప్రత్యక్ష సాక్షిని. నేను అక్కడే వున్నాను. వారు వెళ్లిపోమని చెప్పారన్నారు. నాకు వారు చెప్పలేదు. అరెస్టు చేసారు. వెళ్లిపోమని చెప్పిన నాథుడు లేడు. నా ప్రక్కనే చంద్రబాబు నాయుడు గారున్నారు. ఆయనకూ చెప్పిన వారు లేరు. ఏడు గంటలైనా మమ్మల్ని విడుదల చేసిన వారు లేరు. నేనే డైరక్ట్ విటనెస్‌ను. మేము తప్పు చెప్పవలసిన అవసరం లేదు. ఏది ఏమైనప్పటికీ, రైతుల సమస్యలు ఎట్లాగూ చర్చిస్తున్నాము. కౌన్సిల్‌లో చర్చలు బాగా జరుగుతున్నాయని అప్రీసియేషన్ వుంది. ఆ పేరు నిలబెట్టుకోవాలంటే దానికి మంత్రులు సహకరించాలి. మంత్రులు మాకు సహకరిస్తే పరవాలేదు. అసెంబ్లీలో వున్న కోపం, వేడి అంతా ఇక్కడకొచ్చి మామీద దులుపుతున్నారు. కౌన్సిల్‌కు వచ్చేసరికి ఇక్కడ వాతావరణం వేరుగా వుంటుంది. ఇక్కడ వేరేగా వుండాలనే భావం మంత్రులకు వుంటే బాగుంటుంది. అక్కడ వేరే మూడ్‌లో వుంటారు, అక్కడి అసహనం, కోపం ఇక్కడ ప్రదర్శిస్తారు. మేము చాలా ఓర్పుతో మాట్లాడుతున్నాము. అయినా వారు మా మీద విరుచుకు పడిపోతుంటారు. ఒక సోదరుడు అన్నారు, మేము ఎక్కువ సేపు మాట్లాడుతున్నామని.

శ్రీ డి. నాగేందర్ : సర్, శాసన మండలికి మేము వచ్చిన రోజున మా క్వశ్చన్స్ వుంటే మాకు చాలా హాపీగా వుంటుంది. ప్రశాంతంగా, కూల్‌గా, పెద్దలు ఇచ్చే సలహాలు వింటూ మాట్లాడవచ్చు. కాకపోతే స్వీపింగ్ రిమార్క్స్ చేసారు కాబట్టి నేను మాట్లాడాను.

10.30am

మిస్టర్ ఛైర్మన్: అక్కడ ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడడానికి అరగంట సమయం ఇవ్వడం జరిగింది. Here also you deserve for it. You should keep it.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు చాలా హుందాగా తెలియచేశారు. నిన్న జరిగిన పోలీసు సంఘటనకి క్షమాపణ చెప్పమనండి. హుందాతనంగా మిమ్ములను బాధ పెట్టామనో లేదా మా ఆదేశాల మేరకు పోలీసులు బాధ పెట్టారనో చెప్పమనండి. జరిగిన దానికి we express our regrets.

శ్రీ డి. నాగేందర్: నేను హోమ్ మినస్టర్‌ని కాదని చెప్పారు. హైదరాబాదులో ఏ ఇన్సిడెంట్ అయినా నేను రియాక్ట్ అవుతాను. అందుకుగాను క్షమాపణ చెప్పమని అడగడం న్యాయం కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రభుత్వం నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి పశ్చాత్తాపం చెందుతూ, క్షమాపణ తెలియచేయాలి. పోలీసు ఘటనకి సంబంధించి ప్రభుత్వం ఎక్స్‌ప్రెస్ చేయాలి. హోమ్ శాఖామాత్యులను రమ్మనమనండి. పశ్చాత్తాపం చెప్పవలసిన అవసరం లేదంటే హోమ్ శాఖామాత్యులు వచ్చి చెబుతారు. అంతవరకూ సభను వాయిదా వేయమనండి.

శ్రీ కె. జానారెడ్డి: ఇప్పటివరకూ జరిగిన విషయాలను ఇక్కడ ప్రభుత్వానికి తెలపడం జరిగింది. ఏది ఏమైనా నిన్న జరిగిన సంఘటన విషయాలను తెలుసుకొని భవిష్యత్తులో అటువంటివి జరగకుండా చూస్తాము. నిన్న జరిగిన సంఘటన దురదృష్టకరమైనది. అందుకుగాను విచారిస్తున్నాము.

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: అది అయిపోయింది. వదిలివేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, జరిగిన దానికి వారు సమాధానం ఏమి చెబుతున్నారు?

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నిన్న జరిగిన విషయం బాధాకరమైనది. దానికిగాను మేము విచారిస్తున్నాము. భవిష్యత్తులో అటువంటివి జరగకుండా ఉండడానికి మేము, వారు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతాము.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు జరిగినదానికిగాను విచారాన్ని వ్యక్తపరచారు. కాబట్టి మేము సంతృప్తిని వ్యక్తపరుస్తున్నాము.

( అంతరాయం )

ప్రతిపక్షంలో మేము కాదు. వారు ప్రతిపక్షంలో ఉన్నారు. ఈ ప్రభుత్వానికి కంట్లో నలకలుగా వారు తయారయ్యారు. వేరే ప్రతిపక్షం అవసరం లేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానానికి మేము సంతృప్తిని వ్యక్తపరుస్తున్నాము. భవిష్యత్తులో జరగకుండా చూస్తామని మంత్రిగారు హామీ ఇచ్చినందువల్ల ఇటువంటి సంఘటనలు జరగకుండా క్యాబినెట్‌లో చర్చించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురమ్మని కోరుతున్నాను. నాగేందర్‌గారు కాంగ్రెస్ పార్టీకీ, ప్రజలకు గాడ్‌ఫాదరే కాదు. మాకు కూడా గాడ్ ఫాదర్‌గా ఉండి ఇటువంటివి జరగకుండా చూడమని కోరుతున్నాను. హోమ్ మినిస్టర్ ఎవరైనా, పోలీసు శాఖ వారి కంట్రోల్‌లోనే.

<u>నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు</u>

<u>ఆర్ డి ఎస్ ప్రాజెక్టుకు మరమ్మతులు</u>

ప్రశ్న నెం: 22 (4566)

డా.కె. నాగేశ్వర్, ఎంఎల్‌సి., ( మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాదు )

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కొంత మంది దుండగులు నష్టపరచిన విషయం వాస్తవమేనా?
ఆ) ఏవైనా అరెస్టులు చేయడమయిందా?
ఇ)దెబ్బతిన్న భాగానికి మరమ్మతు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి )

అ) అవునండి. 13.08.2010 తేదీన అర్ధరాత్రి సమయంలో ఆనకట్ట కుడివైపున ఉన్న రివర్ స్లూయాస్ గేట్లలో ఒకదానిని కొంత మంది దుండగులు నష్టపరిచారు. అంటే కర్నూలు జిల్లా వైపు ఉన్న (5 గేట్లలో) ఒక గేటులోని 4 భాగాలను తొలగించి ఆ భాగాలను ఎగువ ప్రవాహ నీటిలో పారవేసారు.
ఆ) అవునండి 16 మంది వ్యక్తులను అరెస్ట్ చేయడమయింది. కర్నూలు జిల్లా, కొసిగి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టరు ఐపిసి 430,431 విభాగం క్రింద క్రైమ్ నెం:145 / 2010 కేసును రిజిష్టరు చేయిడమయింది.
ఇ) నీటి ప్రవాహం తగ్గిన వెంటనే యధాతథ స్థితికి గేట్లను పునరుద్ధరించడమవుతుంది.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఈ సారి అధిక వర్షాలు రావడం వల్ల ఇష్యూ కాలేదు. రెండు జిల్లాల ప్రజల మధ్య వైషమ్యాలు రగిలే ప్రమాదం ఉంది. గతంలో కూడా జరిగింది. కేసు పెట్టారని అన్నారు. కేసు ప్రస్తుత పరిస్థితి ఏమిటి? ఎవరికి ఏ శిక్ష పడింది? ఇది మొదటిసారి కాదు. ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కొంత మంది దుండగులు నష్టపరిచారు. ఆర్‌డిఎస్ తూములు పగలగొట్టడం వల్ల ప్రజల మధ్య వైషమ్యాలు పెరిగాయి. భవిష్యత్తులో ఇటువంటివి నివారించడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటి? భవిష్యత్తు గురించి మేము చెప్పలేమని అనవద్దు. గతం అనుభవం ఉంది కాబట్టి, ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు? శాశ్వత చర్యలు ఏమి తీసుకుంటారు? ఈ దుందుడుకు చర్యలకు పాల్పడిన వారిపై కేసు పెట్టామని అన్నారు. కేసు ప్రస్తుత పరిస్థితి ఏమిటి? కేసులు అలాగే ఉంటాయి. కర్ణాటకకి 1.2 టియంసికిగాను 8 టియంసి వారు వాడుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నష్టపోతున్నది. 8 లక్షల ఎకరాలలో సాగునీరు రావాలి. కేవలం 2 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు వస్తోంది. కావున ఈ ఆర్‌డిఎస్., ప్రాజెక్ట్ వల్ల మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. కావున ఒక విశ్వాసం కలిగించే విధంగా ప్రభుత్వం ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు ఏమి హామీ ఇస్తున్నారు?

శ్రీ పి. సుదర్శనరెడ్డి: ఆర్‌డిఎస్ ఆయకట్టు క్రింద ఉన్న మొత్తం 93,790 ఎకరాలకుగాను, ఆంధ్రప్రదేశ్‌లో 87,500 ఎకరాలు ఉంది. ఈ కెనాల్ మొత్తం 140 కి.మీ ఉంది. దానిలో 40 కి.మీ కర్ణాటకలో ఉంది. ఈ ప్రాజెక్ట్ చాలా పాతది 1975 నాటిది. దీనిని దృష్టిలో పెట్టుకొని 8.5 టి.ఎం.సి. లకు గాను, కర్ణాటకకి 1 టియంసిపోను, మిగిలిన 7.5 టియంసిలు మనకు రావాలి. కానీ రావడం లేదనే ఉద్దేశ్యంతో కెనాల్ లైనింగ్ చేయడం జరుగుతోంది. దాదాపు 70 శాతం లైనింగ్ పూర్తి అయింది. ఆ తరువాత నీరు రావడానికి బాగా అవకాశం ఉంటుంది. రివర్ స్లూయిస్ గేట్లు దుండగులు నష్టపరిచారు. అది చాలా బాధాకరమైన దుర్ఘటన. నీరు వృథా అవుతోంది. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులతో

మాట్లాడి, భవిష్యత్తులో ఇలా జరగకుండా నిర్మాణం ఏ విధంగా చేస్తే బాగుంటుందో అనే దానికిగాను కమిటీని వేసాము. కమిటి సూచన మేరకు తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

డా.కె. నాగేశ్వర్: నేను అడిగిన దానికి సమాధానం రాలేదు అధ్యక్షా. కమిటీలు వేయడం, ప్రజాప్రతినిధులతో చర్చలు ఇదంతా ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతున్న తతంగం. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఎంతో బాధ పడుతున్నారు. ఈ దుందుడుకు చర్య వల్ల రెండు జిల్లాల ప్రజల మధ్య వైషమ్యాలకు దారి తీస్తుంది. ఇది దురదృష్టకరం. కొద్ది మంది దుందుడుకువాదుల చర్యల వల్ల ప్రజలు ఎందుకు నష్టపోవాలి? నిర్దిష్టంగా ఏ చర్యలు తీసుకొని ఆర్‌డిఎస్.,కి భవిష్యత్తులో తూములు పగలగొట్టకుండా ఉండడానికి ఏమైనా హామీ ఇస్తారాఅంటే, కమిటి వేసాము అంటే, ఆ కమిటి అక్కడ ఉంటుందా? కాంక్రీట్ చర్యలు ఏమి చేపడుతున్నారు? ఈ అంశం మన చేతుల నుండి దాటిపోకుండా చేయమని కోరుతున్నాను.

శ్రీ కె. దిలీప్‌కుమార్: అధ్యక్షా, ఆర్‌డిఎస్‌లో ఇలా జరగడం మొదటిసారి కాదు. గతంలో కూడా జరిగింది. గతంలో పెట్టిన నామమాత్ర కేసులకు సంబంధించి స్పష్టమైన చర్యలు తీసుకోలేదు. ఇందాక సభ్యులు చెప్పినట్లు, రెండు జిల్లాల మధ్య కాదు, రెండు ప్రాంతాల మధ్య వైషమ్యాలకు, చిచ్చుకు దారి తీస్తోంది. పేపర్లో వచ్చింది. ఇక్కడే కాదు. పోతిరెడ్డిపాడుకు సంబంధించికూడా వ్యక్తపరచాము. రిపీటెడ్‌గా పేపర్లో వచ్చింది. ఈ ప్రాంతంలో కేసులకు సంబంధించి కావాలనే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఇదివరకు పెట్టిన కేసుల ఫలితాలు చెబుతారా? రాబోయే రోజులలో ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, సోదరులు నాగేశ్వర్, దిలీప్‌కుమార్‌గార్లు మాట్లాడారు. ఈ ఆర్‌డిఎస్ విషయంలో చాలా సమస్యలు ఉన్నాయి. చాలా సంవత్సరాల నుండి రగులుతున్న వివాదం. ఇందులో కావాలనే కొందరు బలవంతులయిన వారు దౌర్జన్యంగా ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ తూములను పగలగొట్టి ప్రాంతాలమధ్య చిచ్చురేపే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండేందుకుగాను చర్యలు గైకొనాలి తప్ప ప్రాంతాల మధ్య వైషమ్యాలు పెంచడానికి దోహదపడరాదని కోరుతున్నాను.

ఉ.10.40

అధ్యక్షా, ఇప్పుడు సుదర్శన రెడ్డి గారు కొత్తగా ఇరిగేషన్ శాఖామాత్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. వారు బలవంతులు కాబట్టి తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, తదుపరి ఇటువంటివి జరగకుండా ఖచ్చితంగా ఉండడానికి తప్పు చేసిన వారిపై కేసులు రిజిస్టర్ చేయడం జరిగింది. సీ.ఆర్ నెం. 145 ప్రకారం ఐపీసీ 430, 431 సెక్షన్ల క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఇకముందు ఎటువంటి సందేహాలు రాకుండా ప్రభుత్వం తప్పని సరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే

విధంగా, భవిష్యత్తులో షట్టర్స్ పడగొట్టకుండా, మరల ఇటువంటి కటింగ్స్ జరగకుండా, నీళ్లను వృధా చేయకుండా, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లా ప్రజలు తగాదాలు పెంచుకోకుండా ప్రాక్టికల్‌గా తప్పనిసరిగా ఏ విధంగా బాగుంటుందో ఆలోచించి ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, చర్యలను తప్పని సరిగా తీసుకుంటామని చెబుతున్నారు కాని, కేసు ప్రస్తుత పరిస్థితి ఏమిటని మేము అడుగుతున్నాం. ఎవరిపైన, ఏ స్థాయిలో ప్రస్తుత కేసు ఉంది. కేసు పెట్టగానే అయిపోతుందా? దేశంలో కోట్లాది కేసులు ఉంటాయి. ఈ కేసు పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం తీసుకున్న కనీసం రెండు చర్యలను నిర్దిష్టంగా చెప్పమనండి. ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే మేము ఇక్కడ అడగడం ఎందుకు?

శ్రీ యస్. జగదీశ్వర్ రెడ్డి (మహబూబ్‌నగర్): అధ్యక్షా, ఈ సమస్య ఇప్పటిది కాదు. 2003 వ సంవత్సరంలోనే మొత్తం తూములను పగల గొట్టడం జరిగింది. అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం కూడా జరిగింది. అప్పుడు కూడా దీనిపై ఆమరణ నిరాహార దీక్షలు జరిగాయి. ఇప్పుడు మంత్రిగా ఉన్న అరుణ గారికి దెబ్బలు కూడా తగలడం జరిగింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల మధ్య ఈ విషయంలో వైషమ్యాలు పెరిగాయి. మరల అది పునరావృతమైంది. దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనవలసి ఉంది. అప్పుడు దాడికి పాల్పడిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. శాశ్వతంగా చర్యలు తీసుకోకపోతే, ఈ విధంగానే జరుగుతూపోతుంటే ఈ వైషమ్యాలు ఇంకా పెరిగి పోవడానికి అవకాశం ఉంది కాబట్టి చాలా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, 16 మంది మీద కేసులు పెట్టడం జరిగింది.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, గతంలో పెట్టిన కేసులు ఏమి చేశారో చెప్పమనండి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న రెండు చర్యలను నిర్దిష్టంగా చెప్పమనండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో కాదు. మొన్న జరిగిన ఇన్సిడెంట్‌లో 16 మందిపై కొసిగి పోలీసు స్టేషన్ యస్.ఐ ఈ సెక్షన్ల క్రింద కేసులు పెట్టడం జరిగింది. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో ఉంది. కేసులు పెట్టిన 16 మంది పేర్లను నేను ఇస్తాను.

MR. CHAIRMAN: Pending in the Court.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారి చేత చర్యలు ఏమి తీసుకున్నారో చెప్పిస్తామన్నారు కదా! మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక కాంక్రీట్ సమాధానం చెప్పమనండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, ఎప్పుడూ లేని విధంగా 16 మంది పైన కేసులు పెట్టించడం జరిగింది. తరువాత ఇటువంటివి రాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటే

బాగుంటుందనేది నిర్ణయించి ఇక మీదట ఇటువంటి పరిణామాలు జరగకుండా చూడడానికి ప్రయత్నం చేస్తాము.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, మేము అడిగిన దానికి సమాధానం రాలేదు. మంత్రి గారి దగ్గర ప్రస్తుతం సమాధానం లేకపోతే, తెప్పించి తరువాత వ్రాత పూర్వకంగా అయినా ఇవ్వమని డైరక్షన్ ఇవ్వండి.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, గండి కొట్టిన వాళ్ల మీద కేసులు పెట్టారా లేక వేరే వాళ్ల మీద పెట్టించారా?

శ్రీ డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఆర్డీయస్ పైన మహబూబునగర్ రైతాంగానికి ముఖ్య మంత్రి గారిని హామీ ఇవ్వమనండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో కూడా గ్రౌండ్‌లో 10 స్లూయిసు గేట్లుండేవి. వాటిల్లో 1986 వ సంవత్సరంలో 7 గేట్లను మూసివేయడం జరిగింది. 2006 వ సంవత్సరంలో కూడా మరలా నీళ్లు వృధా కాకుండా ఏ విధంగా అయితే క్లోజ్ చేశారో, అదే విధంగా ఈ షట్టర్స్‌ను కూడా క్లోజ్ చేయడానికి ఆలోచిస్తున్నాం. సాంకేతిక పరంగా సలహాలు తీసుకొని ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి, మరల షట్టర్స్‌ను డ్యామేజి చేసి నీళ్లను వృధా చేయకుండా, అక్కడ ప్రాంతీయ విభేదాలు రాకుండా తగిన చర్యలను తప్పని సరిగా తీసుకుంటాము.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల నివాసులకు కాస్మటిక్ ఛార్జీలు

ప్రశ్న నెం. 23 (4512)

శ్రీ చంగల్ రాయుడు (అసెంబ్లీ )

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సాంఘిక సంక్షేమ హాస్టళ్ల బోర్డర్లకు కాస్మెటిక్ ఛార్జీలను చెల్లిస్తున్నారనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, బాలికలు, బాలురకు చెల్లిస్తున్న మొత్తమెంత?

ఇ) గత సంవత్సరానికి, ప్రస్తుత సంవత్సరానికి కాస్మెటిక్ ఛార్జీలను చెల్లించలేదనే విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ) :

అ) అవునండీ.

ఆ) బాలురకు ఒక విద్యార్థికి నెలకు రూ.50లు, మూడవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థినులకు నెలకు ఒక విద్యార్థినికి రూ.50లు, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలికా బోర్డర్లకు ఒక బోర్డరుకు నెలకు రూ.75లు ఇవ్వడం జరుగుతోంది.

ఇ) లేదండీ. 2009-10 సంవత్సరానికి కాస్మెటిక్ ఛార్జీల నిమిత్తం రూ.17.00కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. 2010-2011 ప్రస్తుత సంవత్సరానికి 3వ త్రైమాసికం వరకు కాస్మెటిక్ ఛార్జీలను చెల్లించడమయింది.

ఈ) ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఆడ పిల్లలకు కాస్మెటిక్ ఛార్జీలు ఇచ్చే దగ్గర ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు రూ.50లు, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఆడ పిల్లలకు రూ.75లు ఇవ్వవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఆరవ తరగతి నుండి చదువుతున్న ఆడ పిల్లలకు శానిటరీ నాపికిన్స్ అవసరం ఉంటుంది కాబట్టి శానిటరీ నాపికిన్స్‌ను ప్రొక్యూర్ చేసి సరఫరా చేసే వ్యవస్థ గతంలో ఉండేది. ఇప్పుడు అటువంటిది లేనందున ఆ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించవలసిన పరిస్థితి ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవది, పూర్వం పిల్లలకు సంవత్సరానికి రెండు జతల చెప్పులు ఇచ్చేవారు. ఇప్పుడు చెప్పులు ఇవ్వడం పూర్తిగా మానేసారు. పూర్వం మాదిరిగా చెప్పులను కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మూడవది, హాస్టళ్లలో ట్యూటర్స్ లేరు. సాయంత్రం పూట పిల్లలకు చదువు చెప్పేదానికి విద్యా పరమైన చర్యలు జరగలేదా అని అడిగితే.. విద్యా వాలంటరీలను నియమించుకోవద్దని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని చెబుతున్నారు. ట్యూటర్లను నియమించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. చివరిది, గురుకుల పాఠశాలల్లో కోచింగ్ తీసుకొని పిల్లలు చదువుతున్నారు. హాస్టళ్లలో చేరే వారికి కూడా మంచి ఎడ్యుకేషన్‌ను డెవలప్ చేసే దానికి అన్ని హంగులతో కూడిన వసతులను కల్పిస్తామని ఇంతకుముందే హామీ ఇచ్చారు కాబట్టి అలాంటి అన్ని హంగులను సమకూర్చడానికి ఎలాంటి చర్యలను తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలకు ఇచ్చే కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని ఒక సూచన చేశారు. కాని, హాస్టళ్లలో మూడవ తరగతి నుండి చదివే వారికి మాత్రమే వసతి కల్పించడం జరుగుతోంది. మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలకు కాస్మెటిక్ ఛార్జీల క్రింద ఈ ప్రభుత్వం మౌలికంగా ..

మిస్టర్ ఛైర్మన్ : కాస్మెటిక్ ఛార్జీల క్రింద ఏమేమి సరఫరా చేస్తారు?

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, సబ్బులు, పౌడర్లు, దువ్వెనలు, కొబ్బరినూనె మొదలైనవి వస్తాయి. వీటి నిమిత్తం అయ్యే ఖర్చులను డైరక్టుగా విద్యార్థికి ఇవ్వడం జరుగుతుంది తప్ప హాస్టళ్ల వార్డన్లకు ఇవ్వడమనేది జరగదు. ఎనిమిదవ తరగతి నుండి చదివే ఆడపిల్లలకు కాస్మెటిక్ ఛార్జీలతోపాటు శానిటరీ నాపికిన్స్ క్రింద రూ.25లు అదనంగా ఇవ్వడం జరుగుతోంది. అంటే వీరికి నెలకు మొత్తం రూ.75లు ఇవ్వడం జరుగుతోంది. మామూలుగా, విద్యార్థులకైతే నెలకు కాస్మెటిక్ ఛార్జీల క్రింద నెలకు రూ.50లు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. విద్యార్థినులకైతే శానిటరీ నాపికిన్స్ ఖర్చు కూడా కలుపుకొని మొత్తం రూ.75లు ఇవ్వడం జరుగుతోంది. అదే కాకుండా, గౌరవ సభ్యులు ఈరోజు హాస్టళ్లలో ట్యూటర్లు లేరని చెబుతున్నారు. 9 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం జిల్లాకు ఒక స్పెషల్ హాస్టల్‌ను ఏర్పాటు చేసి అక్కడ చదువుకునే పిల్లలకు స్పెషల్ కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతోంది.

10.50am

విద్యా వాలంటీర్ల విషయమై త్వరలో టేకప్ చేయదలుచుకున్నాము. మధ్యలో కొద్దిగా గ్యాప్ వచ్చింది, దానిని సరిచేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. చెంగల్ రాయుడు : బాలికలకు ఎనిమిదవ తరగతి నుండి శానిటరీ నాప్‌కిన్స్ కొరకు రూ. 25 ఇస్తున్నారు. కానీ, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ ఉన్న బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ కొరకు కాస్మొటిక్ ఛార్జీతో కలిపి ఇచ్చే రూ.25 ఇవ్వడం లేదు.

శ్రీ పితాని సత్యనారాయణః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుంది. బాలికలకు సంబంధించిన ఈ విషయంలో మెచ్యూర్డ్ గర్ల్స్‌కు ఆరవ తరగతి నుండి ఇవ్వడం జరుగుతుంది. అన్ మెచ్యూర్డ్ గర్ల్స్‌కు అవసరముండదు కాబట్టి, ఈ విషయమై బాలికలకు ఎంతవరకూ అవసరమున్నదో మరొక్కసారి వెరిఫై చేయించి తప్పకుండా విద్యార్థినులకు అందచేయడం జరుగుతుంది. పదవ తరగతి విద్యార్థుల విషయంలో స్పెషల్ క్లాసులకు సంబంధించిన కోచింగ్ విషయంలో ప్రతి ఇరవై, ముప్పై మంది విద్యార్థులకు స్పెషల్ కోచింగ్ ఇవ్వడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ ) : మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, విద్యార్థినుల సంఖ్య ఎంత, కాస్మొటిక్ ఛార్జీల నిమిత్తం చెల్లిస్తున్న మొత్తం ఎంత? వీటిపై నిఘా గురించి తీసుకుంటున్న చర్యలేమిటి? ఎందుకంటే మేము ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు, విద్యార్థుల హాజరు అరవై ఉండగా, కాస్మొటిక్ ఛార్జీల నిమిత్తం వందమందికి చెల్లిస్తున్నట్లు రికార్డులలో చూపిస్తున్నారు. కాబట్టి, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నిఘా ఏ విధంగా ఉందనే విషయాన్ని, ఇటువంటి అవకతవకలకు పాల్పడిన వారిపై తీసుకున్న చర్యలేమిటి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, కాస్మొటిక్ ఛార్జీల విషయంలో రికార్డులలో బాగానే ఉంటోంది గానీ, ప్రాక్టికల్‌గా రెండు నెలలకు, మూడు నెలలకు గానీ ఇవ్వడం లేదు. అలా కాకుండా ప్రతి నెలా వారికి అందేలా చూడవలసిన బాధ్యత ఉన్నది. అదే విధంగా, కాస్మొటిక్ ఛార్జీలను విద్యార్థులకు నేరుగా ఇవ్వకుండా, వార్డెన్లు డ్రా చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ప్రభుత్వ హాస్టళ్లలో పదవ తరగతి రిజల్ట్స్ విషయంలో కూడా ఒకసారి సోషల్ వెల్ఫేర్ బాలుర, బాలికల హాస్టళ్లను పోల్చి చూడాలి. ఎందుకంటే ఇంత డబ్బు ఖర్చు పెట్టి చేస్తున్నప్పుడు, మనం జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉన్నది. పిల్లల మీద అనేక ప్రయోగాలు చేస్తున్నారు. కాస్మొటిక్ ఛార్జీల విషయంలో ఆరునెలలకు ఒక్కసారి ఇవ్వడంతో వారు అనారోగ్యం పాలవుతున్నారు. చూడడానికి చాలా చిన్న విషయంగా ఉన్నప్పటికీ, ఇది చాలా సీరియస్ ఇష్యూ. పిల్లల ఆరోగ్యానికి, ఇంటెగ్రిటీకి, చదువుకి సంబంధించిన విషయం ఇది. దీనిపై తగు చర్యలు తీసుకోవలసిన అవసరమున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కచ్చా జార్జి విక్టర్ (తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు) : సార్, ఈ మధ్య హాస్టళ్లలో జరిగిన అవకతవకలపై అనేక పత్రికలలో వచ్చింది. దానిపై ఏమి చర్యలు చర్యలు తీసుకున్నారో మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుత సంవత్సరం నుండి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కొత్తగా అయిదవ తరగతిని పెట్టడం జరిగింది. కానీ, టీచర్లను మాత్రం అలాట్ చెయ్యలేదు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కాంట్రాక్ట్ టీచర్ల ఎక్కువ మంది ఉన్నారు......

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రశ్న టీచర్లకు సంబంధించింది కాదు, కాస్మొటిక్ ఛార్జీలకు సంబంధించింది.

శ్రీ ఏ. నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, వాస్తవంగా కాస్మొటిక్ ఛార్జీల విషయంలోనే కాదు మిగతా విషయాలపై కూడా సుదీర్ఘమైన చర్చ జరగాలి. పప్పులు, బియ్యం, కాస్మొటిక్ వంటి వాటిపై ప్రభుత్వం చాలా తక్కువ మొత్తం చెల్లిస్తోంది. ఇందులో ఎక్కువమంది బోగస్ పేర్లు ఉంటున్నాయి. దీనిపై నిఘా ఉంచవలసిన అవసరమున్నది. ప్రభుత్వ డబ్బు వృధా అవుతోంది. ఇందులో లొసుగులు చాలా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా దీనిని ప్రక్షాళన చేయవలసిన అవసరమున్నది, దీనిపై ఒక కమిటీని వేయవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ మధ్య హాస్టళ్లలో అవకతవకలు జరిగిన విషయం పేపర్లలో వచ్చింది. కొంతమంది పిల్లలు ఫుడ్ పాయిజన్‌కు కూడా గురయ్యారు. కొంతమంది ఎమ్‌ఎల్‌సీలతో హాస్టళ్లను తనిఖీ చేయించి, తగు చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ మధ్య నేను బిసి వెల్ఫేర్ కమిటీ తరఫున కొన్ని హాస్టళ్లను పరిశీలించడం జరిగింది. హాజరు విషయంలో అరవైమంది ఉంటే ఎక్కువమందిని రికార్డులలో చూపించడం జరుగుతోంది. అలాగే, కాస్మొటిక్ ఛార్జీల విషయంలో కూడా నాలుగైదు నెలలకు ఒకసారి ఇవ్వడం జరుగుతోంది. దీనిపై మంత్రిగారిని తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపురము, కర్నూలు) : అధ్యక్షా, కాస్మొటిక్ ఛార్జీలు ప్రతి నెలా విద్యార్థులకు అందుతున్నాయా, లేదా, అనే విషయాలపై ప్రభుత్వం పరిశీలన చేసిందా? నేను బిసి కమిటీలో మెంబరుగా ఉన్నప్పుడు నేను స్వయంగా పరిశీలించాను. విద్యార్థులకు ఏ నెలకు ఆ నెల కాస్మొటిక్ ఛార్జీలు చేరడం లేదు. తమ ద్వారా మంత్రిగారు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, వాస్తవంగా ప్రభుత్వం ఇచ్చేటువంటి కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు సరిపోవడం లేదు.హాస్టళ్లలో సరిపడినంతమంది వార్డెన్లు లేరు. అందుకని చదువు చెప్పే టీచర్లను తీసుకువచ్చి వార్డెన్లుగా డిప్యుటేషన్ ఇస్తున్నారు. అసలు టీచర్లే సరిపడినంతమంది లేరు. ఈ విషయాలు వాస్తవమేనా? అయితే, అందుకు తీసుకున్న చర్యల గురించి మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మార్కెట్‌లో రోజురోజు కాస్మొటిక్స్ రేట్లు బాగా పెరుగుతున్నాయి. కాబట్టి, గిరిజన కార్పొరేషన్ ద్వారా సబ్బులు తదితర ఉత్పత్తులను హోల్‌సేల్ రేటుకి తీసుకొని పిల్లలకు సరఫరా చేసినట్లయితే ప్రభుత్వానికి కూడా రేటు అడ్జస్ట్ కావడానికి అవకాశముంటుంది. అలాగే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ కూడా అభివృద్ధి చెందుతుంది ఆ విధంగా ఏమైనా చెయ్యగలరా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, కాస్మొటిక్ ఛార్జెస్‌కు సంబంధించినంతవరకూ రెగ్యులర్‌గానే పే చేస్తున్నాము.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : రెగ్యులర్‌గా పే చెయ్యడం లేదు, కావాలంటే రికార్డులు తెప్పించుకొని చూడండిసార్.

శ్రీ పితాని సత్యనారాయణ : సభ్యులు చెప్పిన విషయాలను వెరిఫై చేస్తాము. ఏవైనా అవకతవకలు జరిగినట్లయితే, అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటాము. ఇంతవరకూ హాస్టళ్లలో రెండు లక్షల నలభై ఎనిమిదివేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిపై 17 వందలకోట్ల రూపాయలు గత సంవత్సరం ఖర్చు చేయడం జరిగింది. విదార్థుల హాజరులో వ్యత్యాసాలు తదితర విషయాలపై ప్రభుత్వం ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను నియమించడం జరిగింది. త్వరలో అధికారిని నియమించడం జరుగుతుంది. డిస్ట్రిక్ట్ లెవల్‌లో మానిటరింగ్ సెల్, యాక్షన్ కమిటీ తప్పకుండా చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాము.

11.00 am

నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత హాస్టళ్లకు సంబంధించిన అవకతవకల గురించి పత్రికల్లో కూడా వచ్చాయి. ఏసిబి రైడ్స్ కూడా జరిగాయి. తద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను పట్టుకుని ప్రభుత్వం వద్ద అంతకు ముందు ఉన్న సమాచారాన్ని తీసుకుని అన్ని విభాగాలను కూడా కంప్యూటరైజ్ చేయడం కోసం, ఎక్కడా అవకతవకలు జరుగకుండా ఉండటం కోసం

ప్రత్యేకంగా ప్రభుత్వం పనిచేస్తున్నది. త్వరలో ఆ పాలసీలను కూడా సభ ముందుకు తీసుకు రావాలనే ఆలోచనతో ఉన్నాం. తప్పకుండా ఈ అవకతవకల మీద సభ్యులను ఒకసారి పిలిచి మీ యొక్క ఆలోచనలను కూడా తీసుకొని తప్పకుండా వ్యవస్థలో ఉన్న అవకతవకల లోటు పాట్లను తొలగించి మంచి క్వాలిటీతో ఉండేలా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పని చేసేవిధంగా ఒక లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆలోచనను ముందుకు తీసుకు పోతామని ఇందుకు సభ్యుల సహకారం కావాలని కోరుకుంటున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ దాచూరి రామిరెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : రామిరెడ్డి గారూ మీ అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మంత్రి గారు చెప్పారు. That is enough whatever you want you can do.

(ఈ సందర్భంలో శ్రీ చేరుపల్లి సీతారాములు మాట్లాడటానికి ప్రయత్నించారు)

సీతారాములు గారూ, మంత్రి గారు మీతో ఫర్దర్‌గా చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. Don't waste the House time. రన్నింగ్ కామెంటరీ చేయవద్దు.

<u>రాళ్ల గనులు, గ్రనేటు గనుల నుండి రాయల్టీ వసూలు</u>

ప్రశ్న నెం. 24 (4709) శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) చిత్తూరు జిల్లాలో కౌలుకిచ్చిన స్టోన్ క్వారీలు/గ్రానైట్ క్వారీల సంఖ్య ఎంత ;

ఆ) గత 3 సంవత్సరాలలో ఈ క్వారీల నుండి వసూలు చేసిన రాయల్టీ మొత్తమెంత ;

ఇ) సదరు క్వారీల నుండి రాయల్టీగా వసూలు చేసిన మొత్తం నుండి పంచాయతీలకు ఇచ్చిన మొత్తమెంత?

<u>గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి) :</u>

అ) చిత్తూరు జిల్లాలో 373 స్టోన్ క్వారీలు, 534 గ్రానైట్ క్వారీలను కౌలుకివ్వడమయింది.

ఆ) గత 3 సంవత్సరాలలో ఈ క్వారీల నుండి వసూలు చేసిన రాయల్టీ మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | కోట్లలో రూపాయలు |
|---|---|
| 2007-08 | 23.06 |
| 2008-09 | 25.22 |
| 2009-10 | 28.92 |
| మొత్తం | 77.20 |

ఇ) గత మూడు సంవత్సరాలకు చిత్తూరు జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఇచ్చిన సీనరేజి ఫీజు మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | రూపాయలు |
|---|---|
| 2007-08 | 60,10,600/- |
| 2008-09 | 39,19,800/- |
| 2009-10 | 18,79,500/- |
| మొత్తం | 1,18,09,900/- |

SRI R.REDDAPA REDDY: Putting this question, our Mining policy has become outdated in the context of the rising prices of Ore, Granite or other things. ఒకప్పుడు Royalty is collected on the basis of quantity. ఇప్పుడు దాన్ని వాల్యూ బేసిస్ మీద పెడితే ప్రభుత్వానికి గానీ, పంచాయతీలకు గానీ విపరీతంగా డబ్బు వస్తుంది. ఐరన్ ఓర్‌ను తీసుకుంటే టన్ను రూ.50/- ఉన్నప్పుడు రాయల్టీ ఏదో ఫిక్స్ చేసి ఇప్పుడు అది వేల రూపాయల్లోకి వెళ్లింది. అదే గ్రానైట్ విషయంలో కూడా granite quarry owners are earning more but panchayats are getting very small amount. అక్కడ బోర్ వేయాలన్నా లక్ష రూపాయలైనా సరే కలెక్టర్ దగ్గర డబ్బులు తీసుకోవాలి. నేను మంత్రి గారిని అడిగేది మీరు పాలసీలో మార్పు తీసుకు వచ్చి రాయల్టీని వాల్యూ బేసిస్ మీద వేస్తారా? మొట్ట మొదట వచ్చిన అప్లికెంట్‌కే ఇస్తామనే పాలసీని మార్చి, టెండర్ పద్ధతి పెడితే ఇంకా ఆదాయం ఎక్కువగా వస్తుంది. So the policy changes are very essential to see that the Granite quarries in Iron ore or what ever the ore or Minerals are the property of every citizen. But now they become the property of a few individuals capturing these things.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, గ్రానైట్ క్వారీలను ఎలాట్ చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సంబంధించి రిజర్వేషన్లు పాటించే పద్ధతి ఏమన్నా ఉందా? ఫెయిర్ ప్రైస్ షాపులలో రిజర్వేషన్స్ పాటిస్తున్నారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పాటిస్తున్నారు. అలాగే ఇండస్ట్రీల్లో కూడా రిజర్వేషన్లు పాటిస్తున్నారు. కాబట్టి క్వారీల ఎలాట్‌మెంట్‌లో కూడా రిజర్వేషన్లు ఎందుకు పాటించరు అనే విషయం తెలియజేయాలి.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ ) : అధ్యక్షా, గనులతో పాటు ఇసుక సీనరేజీల మీద వచ్చే ఆదాయాన్ని ఇసుక ర్యాంపులు ఉన్నటువంటి స్థానిక పంచాయతీలకు ఇవ్వడంలో ఇబ్బందులున్నాయనే మాట వినబడుతున్నది. దానికి కారణమేమిటో తెలియచేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ.నరసా రెడ్డి : అధ్యక్షా, రాయల్టీలు వసూలు చేయడంలో నేషనల్ హైవేస్ విషయంలో ప్రైవేటుని కాకుండా గవర్నమెంటుని.... ఉదాహరణకు మా నిజామాబాద్‌లో నేషనల్ హైవే-7 పని జరుగుతున్నది, నేషనల్ హైవే - 7 కొరకు మొత్తం బయట ప్రైవేట్ క్వారీల నుంచి తెస్తున్నాం. ప్రభుత్వం నుంచి తెస్తేనే బిల్లులో ముందే రాయల్టీ కట్ చేస్తారు. ప్రైవేట్ వాళ్లు టెండర్లు పెట్టి టోల్ ట్యాక్సు వసూలు చేస్తారు. మా నిజామాబాద్‌లో సుమారు వంద కిలోమీటర్లకు సంబంధించి క్వాంటిటీ ప్రకారం చూసుకుంటే దాదాపు రూ.100 కోట్ల రాయల్టీని వసూలు చేయవలసిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద వాళ్లు ఇప్పటి వరకూ కట్టింది సుమారు రూ.7 కోట్లు కాబట్టి నిజామాబాదే కాదు, నేషనల్ హైవేస్ మాత్రమే కాదు, స్టేట్ హైవేస్‌లో కూడా ఎక్కడైతే టోల్ ట్యాక్సు విధానం పెట్టామో దానిలో రాయల్టీని సరియైన విధానంలో వసూలు చేయడం లేదనే విషయం వాస్తవమా కాదా క్లారిటీ ఇవ్వాలి.

శ్రీ టి.భాను ప్రసాద రావు (కరీంనగర్) : అధ్యక్షా, లోకల్ బాడీస్‌కి ఏవైతే రాయల్టీలు రావాలో అవి రావడం లేదు. పంచాయతీకి కానివ్వండి, లేదా మండలానికి గాని రావలసిన సీనరేజీలో వాళ్లకు రావలసిన షేర్ ఏదైతే ఉందో అది రావడం లేదు. మంత్రి గారు చెప్పిన ఫిగర్స్ ప్రకారం కొన్ని పంచాయతీలకు ఏమన్నా షేర్ అందిందేమో తెలియదు కానీ మా జిల్లాలో గ్రానైట్ క్వారీలు ఎక్కువ జరగుతున్న జిల్లా కరీంనగర్ జిల్లా. మాకు ఎటువంటి రాయల్టీ రావడం లేదు. రెండవ విషయం ఈ క్వారీల విషయంలో ఏవైతే కొలతలు తీసుకుంటున్నారో అవి కరెక్ట్ కాదు. దాదాపు 50 శాతం కంటే ఎక్కువుగా ఇల్లీగల్‌గా మైనింగ్ జరిగిన మెటీరియల్ బయటకు పోతున్నది. కాబట్టి దాని మీద చెక్ పోస్టు పెట్టి ప్రతీ చోటా చెక్ చేసే పాలసీ ఏమన్నా పెట్టండి. లేదా పర్మిట్ ఇచ్చిన తరువాతనే వాళ్లు అక్కడ నుంచి రిలీజ్ చేసేలా పాలసీ ఏమన్నా పెట్టండి.

(ఈ సందర్భంలో శ్రీ మల్లుల లక్ష్మీ నారాయణ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్ సమయం ముగిసింది. ఇంకా ప్రశ్నలున్నాయి. ఎమ్మార్ ప్రాపర్టీస్ క్వశ్చన్ ఉంది, ఇంకా మిగతా ప్రశ్నలున్నాయి.

శ్రీ మల్లుల లక్ష్మీ నారాయణ (పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, గ్రానైట్ విషయంలో గానీ, శాండ్ విషయంలో గానీ నేను ప్రభుత్వానికి చెప్పేదేమంటే మార్కెట్ వాల్యూ పెరిగినప్పుడు దానికున్న డిమాండ్‌ను బట్టి మనం రాయల్టీ ఇవ్వాలి. రాయల్టీ ఎప్పుడో పది సంవత్సరాల క్రితం ఫిక్స్ చేసి టన్నుకు రూ. 50/-లు చొప్పున తీసుకుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతున్నది. శాండ్ విషయంలో కూడా కోట్ల రూపాయల్లో మాఫియా జరుగుతున్నది. శాండ్ విషయంలో నేను ప్రభుత్వానికి చేసే సూచన ఏమిటంటే ట్రక్కుకి ఇంతని లేదా యూనిట్‌కి ఇంతని ఒక లెక్క

తీసుకోవాలి. ఉదాహరణకు భద్రాచలంలో రూ. 2 కోట్లకు ఒక వ్యక్తి పాట పాడాడు. 10 క్వారీలకు పాడి డబ్బులు కట్టకుండా ఉంటే డిపాజిట్ మీద అతన్ని వదిలేసి...... ఒక ర్యాంపు మీద రోజుకి 600 నుంచి 1000 ట్రక్కులు అతను రెండు నెలలు తోలాడు. దాంట్లో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎక్కడుంది? మొత్తం 10 ర్యాంపుల మీద అతను ఫోర్‌బిడ్ చేస్తే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోలేదు. దీని వల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది. కాబట్టి ట్రక్కుకు ఇంత, యూనిట్‌కు ఇంత అనేది ఒకటి. గవర్నమెంటుకిచ్చే ల్యాండు లీజుకిస్తే అది ఓపెన్ ఆక్షన్ ద్వారా ఇవ్వాలి. మొదటగా ఫైల్ చేసిన అప్లికెంట్‌కు ఇస్తామంటే ఎలా? (మైక్ కట్ చేయబడింది)

MR.CHAIRMAN: I am not allowing your question, Minister will not answer to your question.

ఉ. 11.10

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (రంగారెడ్డి) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మైన్స్ ద్వారా వచ్చిన సొమ్మును ప్రతి గ్రామ పంచాయతీలకు 50 శాతం, మండల పరిషత్తులకు 25 శాతం చొప్పున, జిల్లా పరిషత్తులకు 25 శాతం చొప్పున ఇవ్వవలసి ఉంటుంది. ఆ విధంగా ఇవ్వకుండా, అమౌంట్ అంతా ప్రభుత్వ ఖజానా దగ్గరే జమ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు నిధులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ సొమ్మును సంబంధిత మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులలోనూ జమ చెయ్యాలి. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్డుకు వేల, కోట్ల రూపాయలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. దానిమీద కూడా కొన్ని వందల, కోట్ల రూపాయలు అక్కడ ఉన్నటువంటి జిల్లాపరిషత్తులకు, సంబంధిత గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు రావలసి ఉంది. కాబట్టి వాటిని కూడా జమ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సహజంగా ఖనిజాలను స్థూలంగా పెద్దతరహా అంటే మేజర్, చిన్న తరహా ఖనిజాలను మైనర్ మినరల్స్‌గా, వర్గీకరించడం జరిగింది. పెద్దతరహా ఖనిజాలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చిన్న తరహా ఖనిజాలకు సంబంధించిన అంశాలను క్రమబద్ధీకరించడానికి ఆంధ్రప్రదేశ్ మైనర్, మినరల్ కన్సెషన్ రూల్స్ 1996లో రూపొందించడం జరిగింది. ఈ మేజర్ మినరల్స్ నుండి వసూలు చేసిన మొత్తము రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమ అవుతుంది. ఈ మైనర్ మినరల్స్ నుండి వసూలు చేసిన ఆదాయాన్ని ఈ మైన్స్ మరియు మినరల్స్ శాఖ హెడ్ ఆఫ్ అకౌంట్స్‌కు జమ అవుతాయి. ఈ నిధుల నుండి ఆర్థిక శాఖ ద్వారా పంచాయతీ రాజ్ శాఖలకు విడుదలైన నిధుల నుండి తగిన నిష్పత్తి ప్రకారం లోకల్ బాడీలకు ఈ నిధులను కేటాయిస్తారు. అదేవిధంగా గతంలో అంటే 1994 వరకు మైన్స్ మరియు జియాలజీ శాఖ వసూలు చేసిన సేవరేజెస్‌ను లోకల్ బాడీల హెడ్ ఆఫ్ అకౌంట్‌కు జమ చేశారు. కానీ అకౌంటెంట్ జనరల్ సిఫారసుల మేరకు 1994 తరువాత మైనర్, మినరల్స్‌పై రాయల్టీగా వచ్చిన మొత్తాన్ని మైన్స్ మరియు జియాలజీ శాఖ హెడ్ ఆఫ్ అకౌంట్‌కు జమ చెయ్యాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆర్థిక శాఖ నుండి పంచాయతీ రాజ్ శాఖకు విడుదలైన నిధులను గ్రామ పంచాయతీలకు 25 శాతం, మండల పరిషత్తులకు 50 శాతం, జిల్లా పరిషత్తులకు 25 శాతం

చొప్పున కేటాయిస్తారు. ఈ మండల పరిషత్తులకు, గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు జమ అయిన సీనరేజ్ ఫీజులలో 35 శాతాన్ని ముఖ్యంగా మైనింగ్ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికోసం ఖర్చు చెయ్యాలని కూడా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మైన్స్ మరియు జియాలజీ శాఖ వారు వసూలు చేసిన మినరల్ రెవెన్యూను లోకల్ బాడీలకు కేటాయించడానికి ఎటువంటి అధికారం లేదు. వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ కన్‌సాలిడేటెడ్ ఫండ్‌కు జమ చేస్తారు. ఆ ఫండ్ నుండి ఆర్థిక శాఖ వారు విడుదల చేసిన నిధుల మేరకు పంచాయతీ రాజ్ శాఖ వారు, గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఎప్పటికప్పుడు జమ చేస్తారు. అంతేగాకుండా, శాండ్ ఆక్షన్‌ను కూడా కండక్ట్ చేస్తున్నాము. ఇందులో సుమారు 95 శాతం లోకల్ బాడీలకు వెడతాయి. 2007-08వ సంవత్సరంలో సుమారుగా రూ.66కోట్ల 85 లక్షలు; 2008-09లో సుమారు రూ.82కోట్ల, 63 లక్షలు; 2009-10లో 100కోట్ల, 66 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ గ్రానైట్ క్వారీల నుండి వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నామని ఇదివరకే చెప్పాను. అక్రమమైన మైనింగ్‌ను నిరోధించడానికి అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నాము. జిల్లా పరిషత్తులు, ఎం.పి.పి.లు, గ్రామ పంచాయతీలలో పనిచేసే 36,385 మందికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.600 కోట్లు వేతనంగా చెల్లిస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా దాదాపు రూ.2,000 కోట్లతో గ్రామాలలో రోడ్లు, పంచాయతీ భవనాల నిర్మాణం, మంచినీటి పథకాలలాంటి అభివృద్ధి పనులను కూడా చేపడుతున్నాము. అదేవిధంగా గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఎప్పుడో వేసినటువంటి రాయితీల కన్నా ఇప్పుడు మార్కెట్ వాల్యూని బట్టి వేస్తే బావుంటుందన్నారు. అది నాకు కూడా చాలా సబబుగా అనిపిస్తున్నది. కాబట్టి దానిని వెంటనే పరిశీలించి, దానిపైన తగిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఇందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించిన రిజర్వేషన్ల మీద కనీసం మంత్రిగారు సమాధానం చెప్పలేదు, రెస్పాండ్ కూడా కాలేదు...

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటిని పరిశీలిస్తామని సమాధానం చెప్పాను. రెస్పాండ్ అవలేదంటే, మొన్ననే ఛార్జ్ తీసుకున్నాను. ఈ విషయం మీ అందరకూ తెలుసు. క్రొత్త సబ్జక్టు, క్రొత్తగానే అన్నీ పరిశీలిస్తున్నాము.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, బి.సి.లకు సంబంధించి...

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఇప్పుడే చెప్పమంటే ఏం చెబుతాము. అన్నింటిని పరిశీలించి తగిన న్యాయం చేస్తాము.

## ఎస్‌పిఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలోని వసతి గృహాలలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగు, కాంట్రాక్టు సిబ్బంది

ప్రశ్న నెం. 25 (4660)

శ్రీ బి. రాధా కృష్ణయ్య ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) నెల్లూరు జిల్లా ఎస్‌పిఎస్‌ఆర్ వివిధ హాస్టళ్ళలో ఔట్ సోర్సింగు, కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న వ్యక్తుల వివరాలేమిటి ;
ఆ) ప్రతి నెలా వారికి జీతం చెల్లిస్తున్నారా?

సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పితాని సత్యనారాయణ)

అ) నెల్లూరు జిల్లా ఎస్‌పిఎస్‌ఆర్‌లో, 2010-11 సంవత్సరానికి గాను మొత్తం 206 మంది ఔట్‌సోర్సింగు ఉద్యోగులు పనిచేస్తున్నారు.
ఆ) లేదండీ.
ప్రతి సంవత్సరం చెల్లించవలసిన బకాయిలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(రూపాయిలు లక్షలలో)

| సంవత్సరం | ఉద్యోగుల సంఖ్య | వార్షిక జీతం | చెల్లించిన మొత్తం | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|
| 2006-07 | 152 | 39.52 | 48.61 | -- |
| 2007-08 | 152 | 39.52 | 48.62 | -- |
| 2008-09 | 182 | 39.52 | 26.12 | 13.40 |
| 2009-10 | 182 | 70.98 | 75.68 | 8.69 |
| 2010-11 | 206 | 80.34 | 44.94 | 98.60 |

బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగు చర్యలు త్వరలో తీసుకుని, వారికి కూడా చెల్లించడం జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, హాస్టళ్ళలో స్వీపర్లుగా, వాచ్‌మెన్‌లుగా ఎక్కువగా దారిద్ర్య రేఖకు దిగువననున్న వారే పనిచేస్తున్నారు. ప్రస్తుతం మంత్రిగారు చెప్పినదానిలో రూ. కోటి, 21 లక్షలు జీతాలు ఇచ్చేది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిస్‌లో. ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు అవుట్‌సోర్సింగ్ ఏజన్సీలు అయితే, ముందుగా నెలవారీ డబ్బును వారు పే చెయ్యాలి, తరువాత వారికి గవర్నమెంట్ పే చెయ్యాలి. వాళ్లు కూడా పే మెంట్ చేయకపోతే ఈ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఏజన్సీలు ఎందుకు? కాబట్టి జీతాలను వాళ్ళకు ఇప్పించాలి. ప్రభుత్వం ఇచ్చేదాకా కాంట్రాక్టు ఏజన్సీల వాళ్లు ఆపితే ఎట్లా? Contractors and out sourcing agents, agencies must be directed to pay every month regular salaries వాళ్ళని ప్రభుత్వం నుండి ఎప్పుడైనా వసూలు చేసుకోమనండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, లెక్కల్లో తేడాలున్నాయి

శ్రీ పితాని సత్యనారాయణ : పోచింరెడ్డి సుబ్బారెడ్డి గారు, ఇది నెల్లూరు జిల్లాకు సంబంధించిన సమస్య, మీరు రాష్ట్రానికి పెట్టకండి. రాష్ట్రానికి సంబంధించినంతవరకూ 1665 మంది అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. నెల్లూరు జిల్లాకు సంబందించినంతవరకూ 206 మంది పనిచేస్తున్నారు. దానికి సంబంధించిన వివరాలన్నీ తెలియజేయడం జరిగింది. తప్పకుండా దీనికి సంబంధించినంతవరకూ త్వరలో బడ్జెట్ రిలీజ్ చేయడానికి ఆర్థిక శాఖను కూడా అడగడం జరిగింది. తప్పకుండా, ఏదైతే డ్యూస్ ఉన్నాయో, అవుట్ సోర్సింగ్‌లో ఈ జీతాలలో ఎక్కడైనా చెల్లించకపోతే, వాటిని చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, కాంట్రాక్టర్లకు, అవుట్ సోర్సింగ్ ఏజన్సీలకు పేమెంట్ చెయ్యడానికి నేను అడగలేదు. పేద కార్మికులకు నెలవారీ జీతాలు ఇవ్వండి. వారు చెప్పినదాని ప్రకారం ఒక్కొక్క కార్మికుడికి రూ.50,000లు ఇప్పుడు బకాయి ఉంది. Is it possible? పేద కార్మికుడు 50,000రూపాయలు బకాయిలు భరించడానికి సాధ్యపడుతుందా, దయచేసి మీరు చెప్పండి. ఏ నెలకు ఆ నెల వారికి జీతాలు ఇప్పించే విధంగా కాంట్రాక్టర్లు, అవుట్‌సోర్సింగ్ ఏజన్సీల మీద తగిన విధంగా యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ఇది పేదవాళ్ళకు సంబంధించింది.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, ఎవరైతే థర్డ్‌పార్టీ కాంట్రాక్టు ఉద్యోగస్తులను తీసుకుని ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నారో, వారికి చెల్లించాలని చెబుతున్నారు. తప్పకుండా దానిని పరిశీలిస్తాము. సాధారణంగా చాలాచోట్ల ప్రభుత్వం ఇచ్చిన తరువాత మిగిలిన ఏజన్సీలు ఇచ్చే అలవాట్లు కొన్ని చోట్ల ఉంటున్నాయి. అటువంటివి ఏమన్నా ఉంటే, తప్పకుండా దానికి సంబంధించి ప్రభుత్వం ముందుగానే ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటుంది.

ఉ.11.20

ఆంధ్రప్రదేశ్ మురికి వాడల ( అభివృద్ధి ) చట్టం అమలు

ప్రశ్న నెం. 26 (4741)

శ్రీ చెరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ఎం‌ఎల్‌సి .

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ 2010 ఆంధ్రప్రదేశ్ మురికివాడల (అభివృద్ధి) చట్టం అమలుపేరుతో, ప్రత్యామ్నాయాలను కల్పించకుండా, మురికివాడలలో నివసించే ప్రజలను బలవంతంగా ఖాళీచేయిస్తున్నారనే విషయం వాస్తమేనా?
ఆ అయితే, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి .
శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి,

అ లేదండీ .
ఆ ఈ సమస్య ఉత్పన్నం కాదు .

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వేసిన ప్రశ్నకు సమాధానం దాదాపుగా లేదని చెప్పారు. మురికివాడల అభివృద్ధి చట్టం ముసాయిదాలో పేదలకు వ్యతిరేకంగా నిబంధనలు ఉన్నాయా లేవా తెలియజేయాలని కోరుతున్నాను. కెనాల్, చెరువు శిఖం, గ్రామకంతానికి సంబంధించి ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారికి ఇండ్లపట్టాలు ఇవ్వవద్దని ముసాయిదా ప్రతిపాదించిన విషయం వాస్తవమా? అయితే, ప్రతిపాదించినదానిని ఉపసంహరించుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా అని అడుగుతున్నాను. అదేవిధంగా ఈ ముసాయిదా చట్టం వలన మురికివాడలలో ఉన్న పేదలకు నష్టం జరుగుతుందా లేదా అనేది తెలియజేయాలని అడిగితే, దానికి సంబంధించి లేదని చెప్పారు. ముసాయిదాచట్టంలో అనేక రకమైన ప్రమాదకరమైన ప్రతిపాదనలు ఉన్నందున దానిని ఉపసంహరించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఉదాహరణకు 65 గజాల స్థలం ఇవ్వాలని ఉంది. అది చాలదు, 100 గజాల స్థలం ఇవ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తుందా లేదా? మురికివాడలలో కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వం నిధులు ఇస్తుంది. మిగతా 90 శాతం ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల నుండి, ప్రజలనుండి విరాళంగా వసూలు చేసుకుని, అభివృద్ధి చేసుకోవాలని ఉంది. ఈ విధానం చాలా అసమంజసంగా ఉంది. అందువలన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిధులు ఇచ్చి, మురికివాడలను అభివృద్ధి చేస్తారా లేదా అనే విషయం తెలియజేయాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. మహీధర రెడ్డి : అధ్యక్షా, ఎపి స్లమ్ యాక్ట్ 2010 ముసాయిదా తయారుదశలో ఉంది. అది పూర్తయిన తరువాత సభ్యుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటాము. తయారయిన తరువాత సభలో చట్టం చేసేముందు ప్రవేశపెడతాము. దానిలో సూచనలు, సలహాలు ఉంటే పూర్తిస్థాయిలో తయారయిన తరువాత ఈ విషయంలో చర్చించడానికి వీలుంటుంది. కేవలం ప్రాథమిక దశలో ఉంది. ఇది ఫైనల్‌స్టేజ్‌కి వచ్చిన తరువాత తప్పకుండా వారి సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుంటాము.

గ్రామ పంచాయితీలలో సెల్ టవర్ల ఏర్పాటు

ప్రశ్న నెం. 27 (4646 )

సర్వశ్రీ గిడుగు రుద్రరాజు, ( తూర్పు గోదావరి) కందుల లక్ష్మీ దురేష్ ప్రసాద్, ఎంఎల్‌సిలు.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ సంబంధిత మొబైల్‌ఫోన్ సర్వీసు ప్రొవైడర్లు వివిధ గ్రామ పంచాయతీలలో టవర్స్‌ను ఏర్పాటుచేయడానికి ఏమైనా ప్రమాణాలు వున్నాయా ?

ఆ గ్రామపంచాయతీలు, ప్రయివేటు, పబ్లిక్‌స్థలాలలో వారి టవర్లను స్థాపించడానికి అట్టి మొబైల్ ఫోన్ సర్వీసు సమకూరుస్తున్న వారి నుండి చార్జీలను వసూలుచేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా ?

ఇ అయితే, ఆ వివరాలు ఏమిటి?

పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖమంత్రి ( శ్రీ కె. జానా రెడ్డి) ,

అ అవునండీ .
అవి ఏమిటంటే,

1. ఎత్తు నిర్బంధం నుండి పై కప్పు యాంటినా వుండేటట్లయితే అట్టి మినహాయింపు అవసరమయినపుడు మినహాయింపు కోసం వారు భారత విమానాశ్రయ అథారిటీ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ ఆమోదం పొందాలి .

2 .భవనానికి, భద్రతకు ఏదేని నష్టం వాటిల్లినట్లయితే అట్టి నష్టానికి వారే బాధ్యులు .

3 . అగ్నిమాపక రక్షణ, పిడుగులు మున్నగువాటి నుండి భద్రత కల్పించడానికిగాను వారు ప్రత్యేక ముందస్తుచర్యలు తీసుకోవాలి .

4 . అట్టి ఏర్పాటు విషయాన్ని స్థానిక అథారిటీకి తెలియజేయాలి .

ఆ, ఇ గ్రామ పంచాయతీలు/ప్రైవేటు, పబ్లిక్ స్థలాలలో టవర్లను ఏర్పాటుచేసే మొబైల్‌ఫోన్ సర్వీసు ప్రొవైడర్ల నుండి చార్జీలను వసూలుచేసే ప్రతిపాదన పరిశీలనలో వుంది .

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, సమాజంలో మారుతున్న పరిస్థితులలో విపరీతంగా పెరుగుతున్న మొబైల్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు మేలు ఎంత జరుగుతుందో, హాని కూడా అంతే జరిగే అవకాశం ఉంది. రేడియేషన్ అనేది చాలా ఎక్కువగా రావడం వలన చుట్టుప్రక్కల ప్రాంతాలలోని ప్రజలకు కొంచెం ఇబ్బంది కలిగే పరిస్థితి ఉందని అనేక కథనాలు వస్తున్న నేపథ్యంలో, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేది, దీనికి సంబంధించి టెక్నికల్ మెజర్స్ , ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఏర్పాటుచేసి దీనిద్వారా వచ్చే కష్టనష్టాలను బేరీజు వేసి, నివారణ చర్యలు తీసుకోడానికి ఈ రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుందా? రాష్ట్రవ్యాప్తంగా దీనిపైన నియంత్రణ ఉందా? నెట్ వర్క్‌ర్లందరూ సెల్ టవర్స్ ఏర్పాటుచేయడం జరిగింది. ఇవి లీగల్‌గా వున్నాయా? ఇల్లీగల్‌గా వున్నాయా? రాష్ట్రవ్యాప్తంగా వీటి సంఖ్య ఎంత? వీటన్నింటికి పర్మిషన్ ఇచ్చారా? ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు సెల్‌టవర్లు కూలిపోవడం వలన ప్రజలకు ప్రాణహాని కలిగే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత యాజమాన్యం నుండి ప్రజలకు కాంపెన్సేషన్ ఇప్పించే అవకాశం ఉందా?

మా జిల్లాలో పి. గన్నవరం, ఉప్పలగుప్తం, ఎన్ కొత్తపేట ప్రాంతాలలో సెల్‌టవర్స్ వలన సమస్యలు వస్తున్నాయి, వద్దని ప్రజలు చెబుతుంటే, పంచాయతీ వారు నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలకు అనుమతి ఇస్తున్నారని చెబుతున్నారు. మీ ద్వారా మంత్రివర్యులను కోరేది, దీనిపైన సమగ్రమైన చర్యలు తీసుకోవాలి. దీనిపై కంట్రోల్ పాలసీ ఏర్పాటుచేయాలని చెబుతున్నాను. సెల్ టవర్స్ ఏర్పాటుచేసేప్పుడు .............

మిస్టర్ ఛైర్మన్ : ఎంఎల్‌ఏ కాలనీలో సెల్ టవర్స్ ఉన్నాయి. మా ఇంటిపక్కనే ఉంది. రేడియేషన్ వలన పిల్లలకు హాని ఉంటుందని చెబుతున్నారు. I am not allowing, I am going to next question.

శ్రీ గిడుగు రుద్రరాజు : పంచాయతీ వారి నుండి ప్రభుత్వానికి ఇందుకు సంబంధించి వచ్చే ఆదాయంలో భాగం ఉందా?

శ్రీ కందుల లక్ష్మీ దురేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఒకే సెల్ టవర్‌కు రకరకాల కంపెనీలు యాంటెనాలు ఏర్పాటుచేసుకునే అవకాశం ఉందా? ఉంటే ఈ రకమైన ఇబ్బంది లేకుండా ఉండే విషయం పరిశీలిస్తారా ? Sir, I am the Co-Signatory of this question.

మిస్టర్ ఛైర్మన్ : ఇది ముఖ్యమైనది, ప్రజలకు సంబంధించిన సమస్య . క్వశ్చన్ వేయడం మీ లీగల్ రైట్, ఇటువంటి డిస్కషన్ చేసేప్పుడు .............

శ్రీ కందుల లక్ష్మీ దురేష్ ప్రసాద్ : There is a possibility of having a solution for a particular problem.

మిస్టర్ ఛైర్మన్ : పంచాయతీ, మునిసిపాలిటీ అనుమతి ఇస్తే సెల్ టవర్ వస్తుంది . అది పంచాయతీ మీటింగ్‌లో రెయిజ్ చేయవచ్చు . కానీ అక్కడ చేయరు ఇక్కడే చేయాలి . The Minister has agreed to it and he has on record also. ఇది చాలా సెన్సెటివ్ సబ్జక్టు . We want expert in it. మీరు అందరిని పిలిచి మాట్లాడండి . తప్పేముంది ?

ఉ.11.30

శ్రీ కె.జానారెడ్డి : సర్, గౌరవ సభ్యులు ఇప్పుడున్న నిబంధనలు ఏమిటి అన్నారు, అవి చదివి వినిపించాను. అక్కడ వున్న భవనానికి ఏమైనా నష్టం జరిగితే వారే బాధ్యులు. సేఫ్టీ కల్పించాల్సిన అవసరం వుంది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అథారిటీ నుంచి పర్మిషన్ తీసుకురావాలి. అవి తీసుకువస్తేనే కాని, వీటి మీద అగ్రిమెంట్ చేస్తేనే కాని గ్రామ పంచాయతీ పర్మిషన్ ఇవ్వదు. దాని తరువాత, ఇప్పుడే గౌరవ సభ్యులు, తమరు కూడా ఫీల్ అయినట్లుగా ...

MR.CHAIRMAN: My office sent a letter before raising. I did not give the question before the House. . మా ఆఫీసు నుంచి ఎగ్జామిన్ చేయమని 2 నెలల క్రిందట పంపించాను. It is there. నేను ఒక ప్రయత్నం చేసి మాట్లాడాను. మీరు ఏమి ప్రయత్నం చేసారు ?

శ్రీ కె.జానారెడ్డి : మీరు సూచించినట్లుగా వెంటనే ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసి ఈ రేడియేషన్ ప్రభావం వల్ల చుట్టు ప్రక్కల వాతావరణానికి కాని, అక్కడ ప్రజలకు కాని ఏమైనా ఇబ్బందులు వున్నాయా అనే విషయాన్ని పరిశీలన చేయించి, అధ్యయనం చేయించిన తరువాత గవర్నమెంటు నుంచి తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

ఇంకొక్క విషయం, ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం కూడా. గౌరవ సభ్యులు అడిగిన దానికీ ఈ ప్రశ్నకూ అసలు సంబంధం లేదు. దానికి జవాబు ఈ డిపార్టుమెంట్ నుంచి రాదు. సెల్ టవర్లు కట్టి, వారు ఏవో కంపెనీలను పెట్టి నిర్వహించడమంతా సెంట్రల్ సబ్జక్ట్. రేపు మొబైల్స్ వస్తే యాంటెన్నా పెట్టాలనేది వారికి సంబంధించింది. గ్రామ పంచాయతీ పర్మిషన్ ఇవ్వాలా లేదా, ఒక వేళ పర్మిషన్ ఇస్తే ఫీజు ఎంత తీసుకోవాలి, ఎంత ఆదాయం కల్పించాలి అనేది మాకు సంబంధించింది. ఫీజు ఎంత వసూలు చేయాలనేది ఇంకా నిర్ధారణ కాలేదు. ఇది చాలా ముఖ్యమైనది. ఫైల్ ప్రాసెస్‌లో వుంది. ఇన్‌స్టాలేషన్ అప్పుడు ఇచ్చే పర్మిషన్ కు సంబంధించి, తీసుకోవలసిన ఫీజు గురించి ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః గౌరవ మంత్రి గారికి నేను విన్నవించుకునేది, ప్రజలలో భయాందోళనలు వున్నాయి కాబట్టి, మీ పరిధిలోకి వచ్చినా రాకపోయినా ప్రభుత్వం యొక్క బాధ్యత. ఒక పాలసీని తయారు చేసి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం ఒకటే ఇంపార్టెంట్ కాదు, ప్రజల రక్షణ కూడా ఇంపార్టెంట్.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (కృష్ణా) ః సర్, మీరు లేఖ వ్రాసినా స్పందించలేదంటే, చాలా విచారకరం . మంత్రిగారు కొన్ని జాగ్రత్తలు, పర్మిషన్లు తీసుకోవాలని చెప్పారు. అసలు ఈ జాగ్రత్తలు, పర్మిషన్లు మీద ఎవరి చెక్ పాయింట్ వుంది, ఎవరి దగ్గర నుంచి పర్మిషన్ తీసుకోవాలనేది మంత్రి గారు చెప్పలేదు. తరువాత లోకల్ బాడీస్‌కు ఇంటిమేట్ చేస్తే చాలని చెప్పారు. ఇంటిమేట్ చేస్తే చాలా లేక పర్మిషన్ తీసుకోవాలా ? పర్మిషన్ ఖచ్చితంగా తీసుకోవాలని పెట్టాలి. సెల్ టవర్ల ద్వారా కంపెనీలు వందల వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నాయి. స్థానిక సంస్థలకు కట్టవలసిన ప్రొఫెషన్ టాక్స్ కాని, లేక ఇతర పన్నులు కాని వసూలు చేసుకునే అధికారం గ్రామ పంచాయతీలకు ఇస్తున్నారా? ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో కాని, మునిసిపాలిటీలలో కాని పర్మిషన్లు లేకుండా అడ్డుగోలుగా కన్‌స్ట్రక్ట్ చేసుకోవడం జరుగుతోంది.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, ఇప్పటి వరకూ ఎందుకు వెయ్యలేదు, ఎందుకు ఆలస్యం జరిగిందని మీరు అడగాల్సిన విషయాల మీద మీరు అడిగారు. ఆలస్యం జరిగిందంటే, నేను ఈ శాఖను మూడు రోజుల నుంచి మాత్రమే చూస్తున్నాను. ఇకపై వెంటనే పరిశీలిస్తాను. ఏది ఏమైనా మూడు మాసాలలో ఎంత వెయ్యాలో ఫిక్స్ చేసి జిఒ ఇస్తానని మీకు హామీ ఇస్తున్నాను. ఇది ప్రాసెస్‌లో వుంది.

నియంత్రణకు మాకు అథారిటీ వుందా లేదా అని, ప్రజలకు రక్షణకు సంబంధించిందని చెప్పారు కాబట్టి ఎక్స్‌పర్ట్‌లతో ఒక కమిటీని వేస్తాము. ఎవరు చర్యలు తీసుకోవాలి, మేమా, ఇతరులా అనే విషయాలు పరిశీలిస్తారు. మనకు రాష్ట్రంలో సుమారు 9500 సెల్ టవర్లు వున్నాయి. యాంటెన్నా మార్పులు, చేర్పులు, ఎటువంటి ఇన్‌స్ట్రుమెంట్లు పెడతారనే విషయాల గురించి వారు అడుగుతున్నారు. ఆ ఇన్‌స్ట్రుమెంట్లు పెట్టే అంశం మా డిపార్ట్‌మెంట్ పరిధిలోకి రాదు.

కేవలం టవర్ పెట్టుకుంటే పర్మిషన్ ఇవ్వడం, పర్మిషన్ ఇచ్చేటపుడు ఫీజు వసూలు చేయడం, గ్రామ పంచాయతీలకు రెవిన్యూ పెంచడం మాత్రమే మాకు సంబంధించింది. ఇతర అంశాలకు సంబంధించి మీరు వ్యక్తం చేసారు కాబట్టి మా శాఖ ద్వారా ప్రజలకు అందించవలసిన సహాయ సహకారాలను అందిస్తాము.

మిస్టర్ చైర్మన్ ః మీరు ఎగ్జామిన్ చేసి, అవసరమైతే you come along with necessary documents.

## Allotment of Land to EMAAR Properties by APIIC

LCQ No.28 (4820)

SRI DADI VEERABHADRA RAO, MLC
SRI PUVVADA NAGESHWAR RAO, MLC
SRI CHERUPALLY SEETHA RAMULU, MLC

Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that APIIC allotted 535 acres of land at Hyderabad to EMAAR properties under the special purpose vehicles and revised the original MoU subsequently;

b) if so, all the relevant agreements be placed on the Table of the House;

c) whether any deviations and irregularities have been found by the APIIC and Solicitor General;

d) if so, relevant reports may be placed on the Table of the House; and

e) action taken to cancel the agreements and to take back the land?

MINISTER FOR MAJOR INDUSTRIES, SUGAR, COMMERCE & EXPORT PROMOTION (DR.J. GEETA REDDY) – DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) Yes Sir,

b) Copies of the relevant agreements are placed on the Table of the House.

c) Yes Sir,

d) Copies of the reports are placed on the Table of the House.

e) i) Registration of all documents pertaining to the subject properties have been stopped by issuance of G.O. dated 8-10-2010 under section 22 A of the Registration Act.

ii) In terms of the Collaboration Agreement, dated 19-8-2003, a legal notice dated 29-10-2010 was issued to Emaar Properties PJSC, Dubai, Emaar Holdings, Mauritius for rectification of breaches/violations within 60 days.

iii) A civil suit has been filed by APIIC in the City Civil Court for permanent injunction and rendition of accounts on 22-11-2010.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, సుమారుగా రూ.25000 కోట్ల ఆస్తికి సంబంధించిన అంశం ఇది. రూ.1.70 కోట్లు పెట్టుబడి పెట్టి ఒక సంస్థ రూ.25000 కోట్ల ఆస్తిని స్వాధీనం చేసుకున్న వైనం. దీని మీద ముఖ్యమంత్రి గారు చాలా విచారణలు జరిపించారు. అదే విధంగా

సొలిసిటర్ జనరల్ ఒపీనియన్ కూడా రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు తెప్పించడం జరిగింది. ఎపిఐఐసి బోర్డు ఛైర్మన్ గారు వీటన్నిటి మీదా చర్య తీసుకుంటామని పదే పదే ప్రకటనలు ఇవ్వడం జరుగుతోంది. చేసిన ఆరోపణలు అన్నీ కూడా ఖచ్చితమైనవే. మంత్రులు కూడా ఈ ఇష్యూ మీద రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని ప్రకటనలు చేసి వున్నారు. దీనిని నిరూపించకపోతే నేను ఉరి వేసుకుంటానని ప్రెజెంట్ మంత్రి రవీంద్రా రెడ్డి గారు చెప్పారు. ఇది చాలా సీరియస్ ఇస్యూ. నేను ప్రభుత్వాన్ని ప్రశ్నించేది, సొలిసిటర్ జనరల్ గారి ఒపీనియన్ ప్రకారం ఏ ఏ రికమండేషన్లను అమలు జరిపారు.

MR.CHAIRMAN: It is already 11.40 A.M.

SRI KOMPALLY YADAVA REDDY: Sir, this involves about Rs.25, 000 Crore....

MR.CHAIRMAN: This is the Question Hour.

SRI KOMPALLY YADAVA REDDY: From the past three days, we have sacrificed Question Hour.

11.40pm

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: మీరే చెప్పండి.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: ఇది చాలా సీరియస్ ఇష్యూ. స్పెషల్ ఇంపార్టెన్స్ క్రింద దయచేసి అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్: నేను మొదటి నుండే చెబుతున్నాను. 11.40 అయింది. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. టైమ్ సేవ్ చేద్దామని అప్పుడే అన్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, దీనికి కొంత సమయం కేటాయించాలని కోరుతున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: షార్ట్ డిస్కషన్‌కి ఒప్పుకుందాము.

MR.CHAIRMAN: We will have half-an-hour discussion.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ రేపు తీసుకున్నా పరవాలేదు.

శ్రీ కె. యాదవరెడ్డి (అసెంబ్లీ ): రేపటికి వాయిదా వేస్తే ఏ రోజు ఏమి అవుతుందో తెలియదు. ఈ రోజే కానివ్వండి.

( అంతరాయం )

డా. జె. గీతారెడ్డి: అధ్యక్షా, ప్రారంభించాము కాబట్టి కొనసాగిద్దాము. ఒకటే ప్రశ్న ఉంది కదా.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః మంత్రిగారు చెబితే సరే.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, టీ విరామం అనంతరం అరగంట దీనికిగాను కేటాయించండి.

DR.J. GEETA REDDY: Would you like to have EMAAR short discussion? I feel, we could go ahead now, Sir.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, టీ విరామం అనంతరం దీనిని కొనసాగిద్దాము.

డా. జె. గీతారెడ్డిః ఇప్పుడు అడగవలసినదీ, తరువాత అడగవలసినదీ ఒకటే ఉంటుంది కదా. ఇప్పుడే కొనసాగిద్దాము.

శ్రీ దాడి వీరభద్రరావుః నాకు ఎప్పుడైనా అభ్యంతరం లేదు.

(అంతరాయం)

DR.J. GEETA REDDY: OK Sir, after tea break.

MR. CHARIMAN: Now, the House is adjourned for 10 minutes for tea break.

(The House then adjourned at 11.45 A.M. for tea break)

మ.12.20

(After the tea break the House re-assembled at 12.24 p.m)

(The Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN : Now, Special Mention.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఇటీవల సంభవించిన వర్షాల వల్ల చేనేత కార్మికుల ఇళ్లు కూలిపోయాయి. మగ్గాలు కూడా దెబ్బతిన్నాయి. మగ్గాల మీద ఉన్న నూలు దెబ్బ తిని వాళ్లకు 15 రోజుల నుండి పని లేకుండా పోయింది. తక్షణమే ప్రభుత్వం వారికి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టవలసి ఉంది. పాడైపోయిన మగ్గాల స్థానంలో క్రొత్త మగ్గాలను సరఫరా చేయాలి. ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి కనీసం రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా, అప్పులను మాఫీ చేస్తామని గతంలో హామీ ఇచ్చినా, ఇప్పటికీ అమలు జరగ లేదు. ఇప్పటికైనా చేనేత కార్మికులకున్న అప్పులను మాఫీ చేయించాలనీ, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. CHAIRMAN : Now, Petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, మొదటి పిటీషన్, నరసారావు పేట లింగంకుంట్ల గ్రామంలో శనివారపు చిన కోటేశ్వరమ్మ, మిగతా భూమి లేని లేబర్ పుష్పగిరి పీఠానికి చెందిన భూములను కొనుక్కోవడానికి అనుమతిని కోరుతున్నారు. రెండవ పీటీషన్, గుంటూరు జిల్లా కామేపల్లికి చెందిన పల్లపు శ్రీనివాసరావు మరియు మిగతా వాళ్లు అద్దంకి-నార్కెట్‌పల్లి బై పాస్ రోడ్డును బ్రాహ్మణపల్లి గ్రామం నుండి వేయాలని, కామేపల్లి గ్రామం నుండి తప్పించవలసిందిగా కోరుతున్నారు. ఈ రెండు పిటీషన్లను పరిశీలించవలసిందిగా తమను కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, నెల్లూరులో చేనేత కార్మికులకు మంజూరు చేసిన స్థలానికి సంబంధించిన లే అవుట్‌లోని గార్డెన్ ప్లేస్‌ను కూడా ఇతరులు ఆక్రమిస్తున్నారు. చేనేత పని వారికి కేటాయించిన స్థలాన్ని రక్షించడానికి తగు చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మండలానికి సంబంధించిన శ్రీ జి. సత్యనారాయణరావు అనే ఒక కంట్రాక్టర్ ఆర్.డబ్ల్యు.యస్ శాఖలో 1995-2001 వ సంవత్సరాల మధ్య కాలంలో కొన్ని కంట్రాక్టులు చేశాడు. 2001 వ సంవత్సరం నుండి 2010 వ సంవత్సరం వరకు ఆర్. డబ్ల్యు.యస్ శాఖ బిల్లుల చెల్లింపు జరగక పోవడం మూలానా, అతను మతి స్థిమితం కోల్పోయి రోడ్ల మీద తిరుగుతున్నాడు. గతంలో కూడా ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తే పరిశీలిస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారు కాని ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు కాబట్టి దీనిని తక్షణమే పిటీషన్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి ( అసెంబ్లీ ): అధ్యక్షా, నెల్లూరు జిల్లా వేదాయపాలెం గ్రామంలో ఒక ఆశ్రమానికి ఐదు ఎకరాల భూమిని అసైన్ చేశారు. ఆ భూమి అన్యాక్రాంతమవుతున్నది కాబట్టి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: I will forward all these petitions to the Committee on Petitions, Legislative Council for further examination and necessary action.

Now Short Discussion on question related to the APIIC issue. There are 12 members in the list of speakers and I will have to accommodate all of them within the time available as such I request the Members to speak only for five minutes each. Please cooperate with the Chair.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎక్కువ టైం తీసుకోం. రిక్వైర్డ్ టైం అడుగుతాం.

మిస్టర్ ఛైర్మన్ ః మిగతా సబ్జెక్టులున్నాయి. రైతుల సమస్య, ఇంకా వేరే సబ్జక్టులున్నాయి. పాయింటు చెప్పండి. కూల్‌గా డిస్కస్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా,క్వశ్చర్ అవర్‌లో సమయం చాలదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ అనుమతితో దీనిని షార్ట్ డిస్కషన్ క్రింద కన్వర్ట్ చేసి చర్చకు అనుమతించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది గత చాలా కాలంగా ఎం.ఆర్ సంస్థ ప్రభుత్వం ఇచ్చినటువంటి అవకాశాన్ని దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి, ప్రభుత్వ సంస్థలైన ఏపీఐఐసీకి విపరీతమైన నష్టాన్ని కలుగచేస్తున్న విషయం. దీని మీద అనేక చర్చలు జరిగాయి. అనేక విచారణలు కూడా జరిపించారు కాని, ఫలితాలు మాత్రం కనపడడం లేదు. దాదాపు రూ.25వేల కోట్లు విలువ చేసే ఈ ఆస్తి ఒక ప్రయివేటు వ్యక్తికి ధారాదత్తమైపోయింది. ధారదత్తమైన తరువాత ఇది నా స్వంతం అనే రీతిలో ప్రవర్తిస్తున్నారు. వాళ్లు అనధికారికంగా, ఏపీఐఐసీ అనుమతి లేకుండా దానిని తిరిగి వేరే వాళ్లకు కేటాయిస్తూ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లు కుదుర్చుకోవడం, తిరిగి సబ్-డెవలప్‌మెంట్‌కు ఇచ్చేసుకోవడం జరిగింది. వాళ్లు ఈ స్థలాలను అమ్ముకోవడం అనేది కూడా జరుగుతోంది.

12.30pm

సార్, సుమారుగా 535 ఎకరాలలో 285 ఎకరాలను టౌన్‌షిప్ కోసం, 235 ఎకరాలు గోల్ఫ్‌కోర్సు కోసం, 17 ఎకరాలు వేరే డెవలప్‌మెంట్ కింద 3 SPV లకింద ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. కానీ, గతంలో కురుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఎస్‌పివి 1, 3 కింద 26 శాతం ఏపిఐఐసి కింద, 74 శాతం డెవలపర్‌కు చొప్పున ఇవ్వాలని ఎమ్‌ఒయు మరియు అగ్రిమెంట్ జరిగింది. తరువాత ప్రభుత్వం దానిని మార్చి ఏపిఐఐసి ప్రభుత్వానికి అయిదు శాతం డెవలపర్‌కు తొంభై అయిదు శాతం చేయడం జరిగింది. ఈ విధంగా అగ్రిమెంట్‌కు మార్పు చేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగింది. ఈ విధంగా చెయ్యడం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు తొంభై అయిదు శాతం వెళ్లిపోయింది. సాధారణంగా ఇటువంటివి 40ః60, లేదా 45ః65 లేదా 50ః50 కూడా జరుగుతాయి.

డా. జె. గీతారెడ్డి ః సార్, మధ్యలో ఆపుతున్నందుకు క్షమించాలి. ఇది 95:5 శాతం కానే కాదు. వీరభద్రరావు గారు please go through the papers once again.... ఇది వారు చేసుకున్న ఒప్పందం గానీ, ప్రభుత్వం చేసిన ఒప్పందం కాదు. I request, please do not mislead the House.

శ్రీ దాడి వీరభద్రరావు ః మీరు ఇచ్చినటువంటి నోట్‌లో కూడా క్లారిటీతో ఇచ్చి ఉంటే బాగుండేది. ఏది ఏమైనా 95ః5 శాతం కింద దీనిని మార్చడం జరిగింది.

DR J. GEETA REDDY: Please do not insist on that. I request you. ఇది ఎమ్మార్ ఎమ్‌జిఎఫ్ వారి మధ్యలో జరిగిన అండర్‌స్టాండింగ్ గానీ, ఏపిఐఐసి చేసింది కాదు. It is still 74:26 and I would like to go on record. I do not want the House to be misled.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రి గారు చెప్పిన విషయానికి చాలా సంతోషం. అయితే, ఈ విధమైన అగ్రిమెంట్ రాసుకోవడం వల్ల ఏపిఐఐసికి నష్టం వచ్చింది. ఎపిఐఐసికి అయిదు శాతం వస్తుంది. 26 శాతానికి బదులుగా కేవలం 5 శాతం మాత్రమే ఏపిఐఐసికి వచ్చే పరిస్థితి వస్తుంది. మరి దానికి ఏపిఐఐసి వారి అనుమతి తీసుకున్నారా? ఏపిఐఐసి తాలుకు కొంతమంది అధికారులు అందుకు అనుమతి ఇచ్చినట్లు తెలియవస్తోంది. అందుకు మంత్రిగారు క్లారిటీ ఇవ్వాలి. ఏపిఐఐసి అగ్రిమెంట్ కుదుర్చుకోవడానికి కానీ, తిరిగి వారు డెవలప్‌మెంట్‌కు ఇతర సంస్థలకు ఇవ్వడానికి గానీ ఎపిఐఐసి అధికారులు in anticipation of the Board అనుమతి ఇచ్చారా? లేదా? ఇచ్చినట్లయితే అటువంటి మాడిఫికేషన్లు ప్రభుత్వం దృష్టికి ఎప్పుడు వచ్చింది? తరువాత దీనిని టౌన్‌షిప్‌గా మార్చి విల్లాలను నిర్మించి అమ్ముకోవడం ప్రారంభించారు. విల్లాలుగా మార్చిన తరువాత కూడా అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది. మార్కెట్ రేటును సప్రెస్ చేసి చాలా డబ్బును తీసుకోవడం జరిగింది. గజం ఎనభైవేలు చేసే స్థలాన్ని కేవలం అయిదు వేలకు మాత్రమే అమ్మినట్లు చెప్పడం జరిగింది. ఏపిఐఐసి వారు చెప్పిన అయిదు శాతం ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. ఏపిఐఐసిని, ప్రభుత్వాన్ని మోసం చేసి ఎక్కువ రేటుకు అమ్ముతూ, తక్కువ రేటుకు చూపించడం వాస్తవమేనా? కాదా?డెవలపర్ ఎన్ని విల్లాలు అమ్మడం జరిగింది? ఎన్నింటికి అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు? ఎన్నింటికి రిజిస్ట్రేషన్ అయింది? ఎంత అమౌంట్ వచ్చింది? అధికారికంగా ఎంత వచ్చింది? ప్రభుత్వం అంచనా వేసే అనధికార రాబడి ఎంత? సొలిసిటర్ జనరల్ కూడా అండర్ ప్రైస్ చూపిస్తున్నారని పాయింటవుట్ చేయడం జరిగింది. ఏపిఐఐసికి వచ్చిన నష్టం ఎంతో ప్రభుత్వం తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. సొలిసిటర్ జనరల్ కొన్ని సూచనలు చేశారు. ఈ సూచనలలో మొదటిది కొలాబరేషన్ అగ్రిమెంట్‌ను టెర్మినేట్ చేయమని సూచించారు. మొత్తం డీటైల్డ్ ఎన్‌క్వైరీ చేయవలసిందిగా చెప్పారు. ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. దీనిమీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. అయితే రద్దు చేసేముందు డీవియేషన్లను రెక్టిఫై చేయడానికి వాళ్లకు అవకాశం ఇవ్వాలని, అందుకు అరవై రోజుల సమయాన్ని ఇస్తూ, ఏపిఐఐసి వారు నోటీసులు ఇచ్చినట్లు సమాధానంలో చెప్పారు. ఈ నోటీసుకు ఈ నెలాఖరుతో సమయం అయిపోతుంది. ఇందుకు సంబంధించి ఏదైనా సమాధానం వచ్చిందా? తరువాత టెర్మినేషన్ కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలేమిటి? అసలు దీనిని టెర్మినేట్ చెయ్యాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చిందా? లేదా? రెండవది – కంపెనీ లా బోర్డుకి పర్మిషన్ కోసం అప్లై చేయమని కూడా సూచించడం జరిగింది. దీనిపై చర్యలు తీసుకోవడానికి కంపెనీ లా బోర్డు కి ప్రొసీడ్ అవ్వవలసిందిగా సూచించడం జరిగింది. అయితే కంపెనీ లా బోర్డుకి ప్రొసీడ్ అయినట్లు ప్రభుత్వం తాలూకు రిప్లైలో లేదు. అసలు కంపెనీ లా బోర్డుకి అప్లై చేశారా? లేదా? అనేది తెలియపరచవలసిందిగా కోరుతున్నాము. ఇవన్నీ సొలిసిటర్ జనరల్‌గారు ఇచ్చిన సమాచారం మేరకు నేను అడుగుతున్నాను.

MR. CHAIRMAN: You have agreed for half-an-hour discussion. You present your case. That's all.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏపిఐఐసి, ప్రభుత్వం జాయింట్‌గా పర్మినెంట్ injunction ఆర్డర్ తీసుకోమని అడిగినప్పుడు సివిల్ సూట్ వేయడం జరిగిందని ప్రభుత్వం తాలూకు రిప్లైలో ఇవ్వడం జరిగింది. అయితే, ఇంతవరకూ injunction ఆర్డర్ వచ్చిందా? లేదా? క్లారిటీ లేదు. ఒకవేళ, ఇంకా రాకపోతే హైకోర్టుకు ఎందుకు మూవ్ చెయ్యలేదు? హైకోర్టుకు మూవ్ చేసి ఇందుకు సంబంధించి స్టే ఆర్డరు ఎత్తివేతకు కానీ, ఇతర సంబంధిత ఉత్తర్వులను తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ విధంగా ప్రభుత్వం ఎందుకు చెయ్యడం లేదని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మ.12.40

రిజిస్ట్రేషన్ అథారిటీస్‌ని, రిజిస్టర్ చేయడానికి వీలు లేదని సొలిసిటర్ జనరల్ అడ్వైజ్ చేశారు. అందువలన రిజిస్ట్రేషన్ ఆపు చేస్తూ ప్రభుత్వం ఒక జీఓ ఇచ్చింది, సంతోషం. అయితే ఆయన ఇంకో సలహా ఇచ్చారు. Options may be explored as to how, such Registration can be cancelled. జరిగిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవలసిన అవసరం కూడా ఉంది. జరిగిపోయిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి కావలసిన మార్గాలను అన్వేషించమని ప్రభుత్వానికి సొలిసిటర్ జనరల్ సూచన చేయడం జరిగింది. అందుకు మీరు ఏ విధమైన మార్గాలను అన్వేషించారు? అన్వేషిస్తే మీ సమాధానాల్లో రాయలేదు. అయిపోయిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? రిజిస్ట్రేషన్ అయిపోయిన వాళ్లు they are enjoying. అవని వారికి రిజిస్ట్రేషన్ ఆపేయాలి. తరువాత క్రిమినల్ ప్రొసీడింగ్స్ తీసుకోమని సజెస్ట్ చేయడం జరిగింది. కంపెనీస్ యాక్ట్‌లోని 235 సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. క్రిమినల్ ప్రొసీడింగ్స్ విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు? అక్కడున్న అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకున్నారా? ఒప్పందాన్ని వయొలేట్ చేసి ప్రభుత్వానికి ఇంత నష్టం కలిగించిన ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఎక్కువ డబ్బుకు అమ్ముకుని రాష్ట్ర ప్రభుత్వానికి తక్కువ డబ్బునిచ్చి వేల కోట్ల రూపాయలు నష్టాన్ని కలుగజేసిన వారి మీద ఏ విధమైన క్రిమినల్ చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నాను. అందుకు సంబంధించి బి.పి.ఆచార్య మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది?

ఈ మధ్య ఒక టి.వి. ఇంటర్వ్యూలో APIIC ఛైర్మన్‌తో ఇంటరాక్ట్ అవడం జరిగింది. ఛైర్మన్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము ముఖ్యమంత్రి గారితో మాట్లాడాము, తప్పనిసరిగా అతన్ని సస్పెండ్ చేసి ఎంక్వైరీని కంటిన్యూ చేస్తామని చెప్పడం జరిగింది. ఆయన చెప్పి కూడా ఇప్పటికి నెల రోజులైంది. అందులో ఇన్వాల్వ్ అయిన అధికారి మీద ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు? పార్థసారథి అనే వ్యక్తి కూడా అందులో ఇన్వాల్వ్ అవడం జరిగింది. కాబట్టి వాళ్లిద్దరి మీద చర్యలు తీసుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నది? ఇదంతా చూస్తుంటే ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులన్నీ కూడా కొల్లగొట్టడానికి చేసే ప్రయత్నంలో ఒక సంస్థ ఉన్నప్పుడు, ఆ సంస్థ మీద చర్యలు తీసుకునే పరిస్థితుల్లో లేనప్పుడు, ఆ సంస్థ తాలూకు

పనులు చేయడంలో కొంత మంది అధికారులుంటే వాళ్ల మీద చర్యలు తీసుకునే విధానంలో కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదంటే ప్రభుత్వాన్ని శంకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎమ్మార్ ప్రాపర్టీస్ వెనుక, ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో సభ్యులుగా తీసుకున్న వాళ్లు, డెవలప్‌మెంటు కొరకు తీసుకున్న వాళ్లు వారందరి వెనకాల పెద్దల హస్తం ఉంది. ఆ పెద్దలను చూసి భయపడుతున్నారా? ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? నేనడిగిన ప్రశ్నలన్నింటికీ చర్యలు కావాలి అందు కొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత సమయం తీసుకుంటుందని అడుగుతున్నాను. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. సొలిసిటర్ జనరల్ ఇచ్చిన తరువాత రెండు నెలల వరకు కూడా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోకుండా, రెండు నెలల తరువాత యాక్షన్ ఇనీషియేట్ చేయడం జరిగింది. APIIC, ప్రభుత్వం కలిసి జాయింట్‌గా సివిల్ సూట్‌ను వేయమన్నారు. Government did not participate. కేవలం APIIC మాత్రమే వేసినట్లుగా ఇచ్చారు.

Dr.J.GEETHA REDDY: The Government will implead itself.

శ్రీ దాడి వీరభద్రరావు : "విల్ ఇంప్లీడ్" అని మాతోటి అంటున్నారు. కానీ ఎప్పుడు? ప్రభుత్వం కూడా పార్టిసిపేట్ చేయాలి. ఇద్దరూ కలిపి జాయింట్‌గా పిటీషన్ వేయాలని సొలిసిట్ జనరల్ ఇచ్చినప్పుడు ఆ సొలిసిట్ జనరల్ తాలూకు ఒపీనియన్ కూడా మనం పూర్తి స్థాయిలో అమలు జరపలేని పరిస్థితిలో ఎందుకుంటున్నాం? గవర్నమెంటులో ఈ హర్డిల్స్ క్రియేట్ చేసేవాళ్లు ఎవరు? ఏ పెద్దల వల్ల ఈ హర్డిల్స్ క్రియేట్ అవుతున్నాయో ప్రభుత్వం తెలియచేయవలసిన అవసరం ఉందని తెలియపరుస్తూ చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, భూమి చాలా విలువైనది. ఆంధ్ర దేశ ప్రజలంతా కొన్ని అంశాల మీద చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి గురించి ఈ మధ్య కాలంలో పదే పదే ఒకదాని తరువాత ఒకటి బయట పడుతున్నాయి. ఈ అంశాలు ప్రజల మధ్య కూడా చర్చకు వస్తున్నాయి. ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించి, APIIC అనేది ప్రభుత్వం తరఫున ఒక సంస్థ, ఇతరులెవరన్నా ఫ్యాక్టరీలు పెడతామంటే ఉద్యోగాలు కల్పించడం కోసం, వాళ్లకు ఇవ్వడం కోసం ఉంది. ఇది ఆ చర్యలు తీసుకోవడం వరకే పరిమితమై లేదు. ప్రజల దగ్గర ప్రభుత్వ భూమిని అండర్-ఎస్టిమేట్ చేసి, భూమిని తీసుకున్న తరువాత దాన్ని ప్రైవేట్ వాళ్లు వాళ్లకిష్టమొచ్చిన రేటుకు అమ్ముకుంటున్నారు. ఇప్పుడు తగువంతా అదే. రైతుల దగ్గర తీసుకున్నవి, ప్రభుత్వం దగ్గర తీసుకున్న వాటికి తగిన వాల్యూ ఉంటే ఇంత తగవు రావలసిన అవసరం లేదు. కానీ ఆ భూమి చాలా విలువైనది. గజం రూ.5000/-లకి అమ్మినట్లు చూపించి రూ.60,000/-లకు అమ్ముకుంటూ జమ చేసేటప్పుడు మాత్రం రూ.5000/- ల చొప్పున జమ చేసే ఘటన ఇప్పుడు బయట పడి దాన్ని పదే పదే చర్చించిన తరువాత...... ఈ ప్రభుత్వమే APIIC ద్వారా ఈ పనులన్నీ నిర్వర్తించింది. Geetha Reddy garu, I am very much appreciating you. నాకు మీ మీద వ్యక్తిగతమైన కోపం లేదు. We have the highest respect for you, but the things have gone in a different direction. మన చేతుల్లో లేదు. ప్రభుత్వానికి సంబంధించినంత వరకు మనం కస్టోడియన్స్. కానీ దురదృష్టవశాత్తూ

మనల్ని ఉపయోగించుకొని (ప్రభుత్వాన్ని) మధ్య దళారీలుగా ఉన్న వాళ్లు వందల కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే వాటిని చూసి మనకు కూడా బాధనిపిస్తుంది. మనం దీనికోసమేనా వాళ్లకిచ్చింది? నీళ్లు అమ్ముకోవడానికేనా? నానక్‌రాంగూడలో రైతులకు సంబంధించిన 90 ఎకరాల భూమిని రైతుల దగ్గర నుంచి చౌకగా తీసుకున్నారు. ఇప్పుడు క్యాన్సిల్ చేస్తున్నారు కాబట్టి రైతుల భూమిని రైతులకు ఇచ్చేయండి. పేదవాళ్ల దగ్గర అంత తక్కువ తీసుకోవడానికి మీకు చెయ్యి ఎట్లా వచ్చింది? పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వమంటే మీకు చెయ్యి రాదే? హృదయం విప్పారదు. పెట్టుబడిదార్లకు, ప్రైవేట్ వాళ్లకు, ఎమ్మార్ ప్రాపర్టీస్ లాంటి వాళ్లకు ఇవ్వాల్సి వస్తే మీ ఇష్టమొచ్చినట్లు దాన ధర్మాలు చేస్తున్నారు. ఎందుకంటే కిక్ బ్యాక్స్ వస్తున్నాయి. రాజకీయాల్లో గొడవంతా అదే. అందుకనే వందల, వేల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి ప్రభుత్వం ఏజెన్సీలను అనుమతించడం వలన మేము ఈ ప్రశ్నలు వేశాము.

(a) Whether it is a fact that APIIC allotted 535 acres of land at Hyderabad to EMAAR Properties under the special purpose vehicles and revised the original MoU subsequently;

Ans: Yes Sir.

(b) if so, all the relevant agreements be placed on the Table of the House;

Ans: Yes Sir.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్నలు, సమాధానాలు మంత్రి గారు చదివారు. మరలా మీరు చదువుతారెందుకు? I am concerned with the time.

మ. 12.50

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మీరు concerned, అని మాకు తెలుసు సార్, కానీ, మేము ప్రజలకు సమాధానం చెప్పాలి ...

మిస్టర్ ఛైర్మన్ : మీరు రిపీట్ చేస్తున్నారా...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఇది రిపీట్ కాదండీ, ఏం ఒప్పుకున్నారో, చెప్పండీ, దీనికి కన్‌క్లూజన్ వద్దాండీ, ఇప్పుడు మీ తరువాతే మేము, మనందరికంటే రోశయ్య గారు, ఆయనలాగా మనకు అవకాశం వచ్చినప్పుడు ...

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూడా సీనియర్, మాకు ఓటు ఇచ్చారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరావు : మీరు ఆ మాట అన్నప్పుడల్లా కూర్చోవడమే. అధ్యక్షా, ఈ ఎం.ఓయూకు సంబంధించిన అంశము నుంచి డీవియేట్ అయిపోయారు. ఇందులో 25 శాతం నుంచి 5 శాతం అని చెప్పడానికి వాళ్ళకు ఏమి హక్కు ఉందండీ?

డా. జె. గీతారెడ్డి ః మేము ఇంతకు ముందే క్లారిఫై చేశాము. Not misleading of the House.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః మీరు అలాగే చెపుతారు. ఇప్పుడు మనమంతా ఎందుకు చర్చిస్తున్నామండీ? డీవియేషన్ వల్ల నష్టం వచ్చిందనే కదా! సర్, ఇప్పుడు ఏదో నష్టం వచ్చిందని కాదు, కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఈరోజు పొలిటికల్ సీన్‌లోఅర్గ్యుమెంట్లు అన్నీ వీటి చుట్టూ చేరుతున్నాయి. Now, the present colleagues of this Government, the entire Government. బయటకు వచ్చి ఓపెన్‌గా సిబిఐ ఎంక్వైరీ అడిగారు, మేము కూడా అడుగుతున్నాము, అప్పటి నుంచి అడుగుతున్నాము, రెండు, మూడు నెలల క్రితం అడిగాము, రోశయ్య గారు ఉన్నప్పుడు అడిగాము, ప్రభుత్వం మారాక కూడా అడిగాము. ఇది మా డ్యూటీ. ఎమ్మార్ ప్రాపర్టీసు విషయంలో అన్యాయం జరిగింది. దీనిని రెక్టిఫై చెయ్యాలి. ఏపిఐఐసిలో బాధ్యతలు నిర్వర్తించిన వారితో కుమ్మక్కై, వాళ్ళ డబ్బులను, ఆస్తులు పెంచుకోవడానికి అండర్‌స్టాండింగ్ అయ్యారు. ఈ డీల్‌లో కొంతమంది దళారీలకు డబ్బులు సంపాదించుకోవడానికి అవకాశం కలిగింది. వాళ్ళ మీద ప్రభుత్వానికి అంత ప్రేమ ఎందుకండీ? వాళ్ళను పట్టుకోవాలి. జైల్లో కటకటాల మధ్యన ఉండవలసిన వారు ఈ రోజు మీకు దమ్ముందా అని తిరుగుతున్నారు. మీరేమో మనకేమీ, ఇతరులకు ఏమీ నష్టం లేదు, అంటున్నారు. కానీ, నష్టం జరిగింది. దానికి తగ్గ ప్రతిఫలం రావాలి. పేదవాళ్ళకు ఈ సొమ్ము చేరాలి. ఇదే విషయాన్ని మేము ప్రభుత్వానికి మెమోరాండంలో ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి స్థలంలో 90 ఎకరాలు పేదవాళ్ళది. వాళ్ళ దగ్గర చాలా తక్కువ రేటుకు తీసుకున్నారు, వాళ్ళది వాళ్ళకు ఇచ్చేయండి. మీరు ఎలాగో చాలా విషయాలలో ముందుకు వెడతామనంటున్నారు, దీనిని కాన్సిల్ చేయండి. ఇందులో ప్రభుత్వం కొంతమందిని రక్షించడానికి మెతకవైఖరిని అవలంబిస్తోంది. నేను ఎవరినీ పేరు పెట్టి చెప్పడం లేదు, ఇది నా సంస్కృతి కాదు, నా లిమిటేషన్స్ నాకు ఉన్నాయి. నా గౌరవాన్ని నేను కాపాడుకోదలచుకున్నాను. కానీ, everybody knows it. Those who are challenging the system, they too know. ప్రజలకు కూడా అర్థం అయిపోయింది. రాబోయే కాలంలో మార్పులు వచ్చే దానికి కూడా ఆ డబ్బే. ఇన్ని వందల, కోట్ల రూపాయల నడమంత్రపు సిరి కొంత మంది చేతుల్లోకి వెడుతోందో, సర్ మన సిస్టంలో చాలా మంది మన ఎలక్షన్ కమీషన్‌లో కూడా చెపుతున్నారు. ఇది సీట్లు కొనుక్కోవడమే కదండి. రోశయ్య గారు ఆ కాంపిటీషన్‌లో పడలేదు. ఇది very very difficult. ఎందుకంటే, ఎలక్షన్లు అంటే డబ్బు. డబ్బుతో కొనుక్కునే పరిస్థితి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులు, తదితరాలు అన్నీ వాళ్ల చేతుల్లోకే వెడుతున్నాయి. ఎన్ని రకాలుగా అయినా నాటకం ఆడచ్చు. ప్రభుత్వం నిజంగానే క్లీన్‌గా ఉండాలనే అభిప్రాయం ఉంటే, గీతారెడ్డిగారి మీద నాకు వ్యక్తిగతంగా గౌరవం ఉంది కాబట్టి చెబుతున్నాను. మీరు మీ శాఖకు, ఇటు ప్రభుత్వానికి, ప్రజలకు కూడా న్యాయం చెయ్యాలి. అన్యాయం జరిగిన ప్రజలకు న్యాయం చేసి, ఎవరైతే అక్రమంగా తీసుకున్నారో వారి నుంచి తీసుకుని, అది ప్రజలకు చేరేలా తగిన చర్యలు తీసుకోండి. ఈ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలలో మీరు కొంతవరకూ ఒప్పుకున్నందుకు సంతోషమే. Solicitor General అడిగిన మేరకు అయినా బయటకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. అంతేగాకుండా, ఈ రిజిస్ట్రేషన్లు ఆపేశామంటే చాలదు, రద్దు చేయవలసిన అంశాలను

రద్దు చేస్తూ, ఈ దొంగల చేతుల్లో హక్కులు కలిగిన డాక్యుమెంట్లు ఇంకా ఉన్నాయి, వాటినన్నింటిని వెనక్కి తీసుకోండి. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్ళండి. ప్రాంతీయ దర్యాప్తులు అయితే, అటు, ఇటు వాళ్ళే డబ్బులు తీసుకుని, యంత్రాంగం వద్ద కూడా డబ్బులు తీసుకుంటున్నారు, అందుకనే సిబిఐ ఎంక్వైరీని అడిగాము. అక్కడ వాళ్లు అయితే కొంచెం గట్టిగా ఉంటారని మా ఉద్దేశ్యం. కాబట్టి, వీటి మీద తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. సార్, ఈ అప్పర్ హౌజ్‌లో దీనిని చర్చించడం ద్వారా మన రాష్ట్రప్రభుత్వానికి రూ. 100కోట్లు, రూ. 200కోట్లు లాభం జరిగిందని ప్రజలు అనుకుంటే, i will be very happy. Thank you Sir.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, సభలో పెద్దలు ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో వేల కోట్ల రూపాయలకు కుంభకోణమునకు సంబంధించి ఇప్పటివరకూ చాలా విషయాలు చర్చించడం జరిగింది. ఈ చర్చ ప్రజలలో కూడా జరుగుతోంది. దానికితోడు పాలకపక్షంలోనే ఒక వర్గం ఇందులో అన్యాయం జరిగిందని, సిబిఐ చేత ఎంక్వైరీ చేయించి, ఇందులో నిజాలను నిగ్గ తేల్చాలని డిమాండు చేయడం ద్వారా దీనికి మరింత విలువ పెరిగింది. ఏదైనా ప్రభుత్వం తగిన సమయంలో సరైన చర్య తీసుకుని ఉంటే, పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. కానీ, మీడియా, పత్రికలు, ప్రతిపక్షాలు, చెప్పేంతవరకు ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఈ ఎమ్మార్ ప్రాపర్టీలో జరిగిన అక్రమాలకు సంబంధించి సొలిసిటర్ జనరల్ శ్రీ గోపాలకృష్ణ ఇచ్చిన నివేదిక మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? అదేవిధంగా తక్షణమే వీటి ఒప్పందాన్ని రద్దు చేసి, విచారణ జరిపించి, దోషుల మీద సరైన కేసులు పెట్టాలని నిపుణుల సంఘం నివేదికను కూడా ఇవ్వడం జరిగింది. ఈ రెండు నివేదికలను ఆధారం చేసుకుని, కఠినమైన చర్యలు తీసుకుని ఉంటే, అది ప్రజలకు ఉపయోగం జరిగి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేది. కానీ, ఆ విధమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, రకరకాల అనుమానాలకు అవకాశం కలుగుతోంది. అదేవిధంగా సుమారు 535 ఎకరాలకు సంబంధించి, నానక్‌రాం గూడ భూమిలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు 2002వ సంవత్సరంలో దీనికి సంబంధించి ఒప్పందం చేసుకున్నదని, అప్పుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉండి, ఇందులో అనేక లోపాలు జరిగాయని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత వీటిల్లో నిజాలను నిగ్గుతేలుస్తామని, శాసన సభలో చెప్పడం జరిగింది. నేను తమరి ద్వారా అడిగేదేమంటే, ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు గారి స్థానంలో ఆ రోజుల్లో ప్రభుత్వంతో ఉన్న ఒప్పందం 49-51 శాతం. ప్రభుత్వ శాతం 49. కానీ, రాజశేఖర్‌రెడ్డి గారు వచ్చాక దానిని 26 శాతానికి మార్చడానికి గల కారణం ఏమిటి? తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఒప్పందంలో తప్పులు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలి తప్ప, 49 నుంచి 26 శాతానికి ఎందుకు తగ్గించవలసిన పరిస్థితి వచ్చింది? దీని వెనకాల కారకులు ఎవరు?

మ . 1 .00

దీని వెనుక ఉన్న కారకులు ఎవరు? పెద్దల పాత్ర ఏమిటి? ఈ విషయం బయట పడాల్సిన అవసరం ఉందని తమరిద్వారా కోరుతున్నాను. వేల కోట్ల రూపాయల కుంభకోణానికి సంబంధించిన ఈ కేసును సిబిఐ ఎంక్వయిరీ వేసి విచారణ చేసి

తగువిధమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి తక్షణ పరిష్కారంగా శీఘ్రతర కోర్టును వేసి ప్రతిరోజూ చర్చించి సకాలంలో పనిష్మెంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉన్నందున చిత్తశుద్ధితో ఆ విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. పువ్వాడ నాగేశ్వర రావుగారు చెప్పారు. భూములు పేదల నుండి సేకరించారు గానీ పక్కనే ఉన్న కొంతమంది పెద్దల భూములను వదిలివేసి సన్నకారు, చిన్నకారు రైతుల భూములను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పేదరైతుల నోళ్లల్లో మట్టిగొట్టి ఈ భూములు స్వాధీనం చేసుకుని పెద్దవాళ్లకు కట్టబెట్టి చేయడం చాలా దారుణమైన విషయం. ఇది రైతులను దగా చేయడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా ఆ సంస్థద్వారా భూములను రాబట్టి నష్టపోయిన రైతాంగానికి ఇవ్వాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక విషయం మేము మాట్లాడుతుంటే ఇబ్బంది వస్తున్నది. గమ్మత్తేమిటంటే, పాపాలు చేసేది పాలకపక్షం, సవాలు చేసేది కూడా పాలకపక్షమే. అందుకని వాస్తవాలు బయటకు రావాలి . ఆ విధంగా రాకుండా కాంగ్రెస్‌పార్టీ లో ఉన్న ముఠా కుమ్ములాటలో భాగంగా దీనిని మార్చవచ్చు. మీరు మీ గుంపు పంచాయతీలు చేసుకోండి. కానీ ప్రజల సమస్యలు పక్కదారి పట్టించవద్దు. ప్రభుత్వానికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే దీనిపై సిబి ఐ విచారణ చేయించాలి. మీ నిజాయితీ నిరూపించుకోండి. మంత్రిగారు సిబి ఐ ఎంక్వయిరీ అన్నపుడు సవాలు చేశారు. మంత్రి అయిన తరువాత నోరు మూసుకుంటున్నారు. గతంలో విద్యార్థులపై కేసుల విషయానికి సంబంధించి మంత్రి కానపుడు సవాలు చేశారు. మంత్రి అయిన తరువాత నోరు మూసుకున్నారు. గుంపు తగాదాలు కాదు. ప్రజల సమస్యలు పరిష్కారం చేయండి. ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో జరిగిన పాపాలు బయటకు తీయాలి. ఇది కాకుండా పాపాలు చేసిన ఎపి ఐ ఐ సి ఈ పాపాలు బయటపెడుతుంది అని బాధ్యత వారికి అప్పగించడం ఎంతమాత్రమూ సరైనది కాదు. అందువలన సిబి ఐ ఎంక్వయిరీ చేయించి నిజానిజాలు బయటకు తేవాలని, నష్టపోయిన పేద రైతులను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి చెంగల్రాయుడు : అధ్యక్షా, ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.. మా కామ్రేడ్ పెద్దలు, చిన్నలు ఇతరులు దీనిపైన మాట్లాడారు. 46 శాతం అయితే సమ్మతినీ, 49 శాతమయితే సమ్మతినీ, 51 శాతం అయితే సమ్మతి లేదని తెలిపారు. మొట్టమొదట ఈ ప్రాపర్టీస్ 51 49, 44 – 54 అని, ఈ పాపానికి కమిట్‌చేసిన పెద్దమనుషులు ఆ పాపం చేయడానికి ఆమోదిస్తున్నారు. ఆమోదం ఇచ్చినట్లుగా పార్టీపరంగా సభలో చెప్పగలిగితే దేశంలో ఉన్న ప్రజానీకం వారి స్టాండ్ గురించి ఏవిధంగా చర్చిస్తారు అనేది అర్థం అవుతుంది . ప్రథమంగా 2002 –03 లో ఒక ఎగ్రిమెంట్ చేశారు. ఆ రోజు ఏపార్టీ ఉందనేది అపోజిషన్ లీడర్ చెప్పి ఉంటే ఆనందపడేవాళ్లం . చేసినపాపం అక్కడ పెట్టుకుని, థెఫ్ట్‌కేసు అనేది కళ్లద్దాలు తీసినా థెఫ్టే అవుతుంది, అసెంబ్లీని తీసుకునిపోయినా థెఫ్టే అవుతుంది. ప్రాపర్టీ 600 ఎకరాలు ధారాదత్తం చేసిన ఘనత మీ చేతులలో పెట్టుకుని ఏదో తగ్గించారు, 49 నుండి 26కు తగించారు అని అనడం

ఎంతవరకు సబబో ఆలోచించాలి. తప్పు చేసింది మీరు తలదించుకోవలసింది మీరు. మెడ దించుకుని నడవవలసింది మీరు. తప్పు ఎవరు చేశారు? తప్పు జరగలేదు అని మేము చెప్పడంలేదు.

( అంతరాయం )

మేము తప్పు జరగలేదు అని చెప్పడంలేదు. అంత సాహసం చేయలేము. పెద్దతప్పు చేసి తలదించుకోవలసిన పరిస్థితి ఉంది. తప్పుచేసి తల దించుకోవలసిన పరిస్థితిలో మీరుంటే, తలెత్తుకోవలసిన పరిస్థితిలో మేమున్నాము.

( అంతరాయం )

మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. అక్కడ ప్రతిపక్ష నాయకులు మాట్లాడినపుడు మేము సైలెంట్‌గా ఉన్నాము. అదేవిధంగా శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుగారు మాట్లాడేప్పుడు ఊరుకున్నాము. మిత్రులు శ్రీ చేరుపల్లి సీతారాములుగారు మాట్లాడేప్పుడు కూడా ఊరుకున్నాము. నోరు వస్తే ఆ మాదిరిగానే అరుస్తారు . అక్కడ జరిగినదానిపై ప్రభుత్వం బాధపడుతున్న విషయం చెబుతున్నాము. This is the transaction between A.P.I.I.C and M.R. Properties గవర్నమెంట్ పాత్ర ఎంతవరకంటే, ఎపి ఐ ఐ సికి ట్రాన్స్‌ఫర్ చేసింది. ఎపి ఐ ఐ సికి ఇచ్చేవరకు గవర్నమెంట్ దగ్గర వుంటుంది. ఈరోజు గవర్నమెంట్ అనుకున్నా, సెక్షన్ 145 తెచ్చి దానిని ఇంటర్‌ఫియర్ కాకుండా చేయవచ్చు. సొలిసిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టును బేస్ చేసుకుని గవర్నమెంట్ ప్రామ్ట్‌గా చేశారు. ఎపి ఐ ఐ సి ద్వారా యాక్షన్ ఇనీషియేట్ చేశారు. డైరెక్ట్‌గా చేయడానికి అవకాశం ఉంది. 302 లో ఒక కేసు వస్తుంది. Who will be the Complainant, Complainant will become the De-facto Complainant, the Station House Officer will be the Complainant ఇచ్చినవారే డైరెక్ట్ కంప్లైనెంట్ అవుతారా? మంత్రిగారు లో ప్రొఫైల్‌లో రిప్లయి ఇద్దామని చూస్తే దానిని ఆసరాగా తీసుకుంటున్నారు. ప్రభుత్వం పొరబాటును గుర్తించి దానిపై స్పందించింది. ఇనీషియేషన్ తీసుకోవడం ప్రారంభించింది. ఇక్కడ డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ ఉంది. ఒక విషయం ఖచ్చితంగా చెప్పాలి. ఎపి ఐ ఐ సి దగ్గర నుండి ఎమ్మార్ ప్రాపర్టీస్ డీవియేషన్ స్పష్టంగా కనిపిస్తున్నది. ఎపి ఐ ఐ సి ఇనీషియేట్ తీసుకుంది. రూ. 5000 ఉన్నదానికి రూ. 60 వేలకు అమ్ముకున్నారు. రూ. 5000 లు ఎకౌంట్ ఫర్ చేసి ఇక్కడ నో ప్రాఫిట్ చూపిస్తున్నపుడు, రాష్ట్రప్రభుత్వ స్పందన కనిపిస్తుందనే విషయం సభాముఖంగా తెలియజేస్తున్నాను. దుబాయిలో ప్రాపర్టీ మీద ఎసెట్ డెవలప్ చేయాలంటే, 51 శాతం దుబాయి గవర్నమెంట్ చేతులలో పెట్టుకుని, 49 శాతం మాత్రమే అక్కడ వున్న ఇతరులకు వస్తుంది. దుబాయి బేస్డ్ అని పేరు చెప్పారు. కాని అతను దుబాయి బేస్ కాదు. విజయవాడ దగ్గరలో పక్కన వున్న ఒక పల్లెలో వుంటాడు. అతనిని తెచ్చి దుబాయిలో ఉన్నట్లు అడ్రసు సృష్టించి, దుబాయిలో వున్న ఒక కంపెనీ పేరుపెట్టి రెండుచేతుల మీద విమానంలో పరుగెత్తించి రాత్రికి రాత్రి ఎగ్రిమెంట్ చేసిన ఘనత, మహానుభావులు, వాళ్లకే దక్కుతుంది. చంద్రబాబు నాయుడు ఇంటిదగ్గర వాచ్‌డాగ్‌లాగా పడి ఉంటున్న కోనేరు ప్రసాద్ మీకు తెలియదా? ఆయనపైన యాక్షన్ ఎందుకు తీసుకోలేదు? ఆ కోనేరు ప్రసాద్ ఒక కోటి 20 లక్షల రూ. ల విలువ గల డైమండ్

నెక్లెస్ ఇక్కడి అధికారికి ఇచ్చిన సంఘటన మీకు తెలియదా? ఆరోజు బయట పెట్టాము. ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్నా మీరు చేసిన తప్పు చూపించాము. 2002 లో ఒక తప్పుచేశారు, 2003 లో మరొక తప్పుచేశారు. ఇంకా తప్పులు చేసుకుంటూ పోయారు.

మ.1.10

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : మీరు సరియైన చర్యలు తీసుకోకపోవడం మీ అసమర్థత కాదా, మీ చాతకానితనం కాదా? మీరు గత ఆరున్నర సంవత్సరాల నుంచీ అధికారంలో వున్నారు, ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. మేము 2002లో, 2003లో తప్పు చేసి వున్నట్లయితే మీరు అధికారంలోకి వచ్చిన తరువాత యాక్షన్ ఎందుకు తీసుకోలేదు ?

CHAIRMAN: Nothing will go on record.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ బి. చంగ్రాయుడు : మా గవర్నమెంట్ సొలిసిటర్ జనరల్ నుంచి ఒపీనియన్ తీసుకుంది. అంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ......

( తిరిగి అంతరాయం )

మీరు తప్పులు చేస్తూనే వుండాలా ? మీరు చేసిన తప్పులను మేము ఎత్తి పోసుకుంటూ వుండాలా ?

( తిరిగి అంతరాయం )

ప్రజాస్వామ్య వ్యవస్థలో సుప్రీం కోర్టుకు సంబంధించిన హయ్యర్ ప్రొఫెషనల్ సొలిసిటర్ జనరల్ గారి నుంచి ఒపీనియన్ తెప్పించుకోవడం అనేది మీ దృష్టిలో చాలా చిన్న పని అనుకుంటున్నారా ? ముడుపులు కట్టి జేబులో పెట్టుకోవడం అనుకుంటున్నారా ? సొలిసిటర్ జనరల్ గారి నుంచి ఒపీనియన్ తెప్పించుకుని మీ చేతిలో పెట్టి డిస్కషన్‌కు అలా చేసారు. అది సామాన్యమైన పని అనుకుంటున్నారా, లేక చిన్న పని అనుకుంటున్నారా ? సొలిసిటర్ జనరల్ గారి ఒపీనియన్‌తో మేమందరమూ ఏకీభవిస్తున్నాము.

ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో సీక్రెసీ లేదు అనే విధంగా ఈ ప్రభుత్వం ఒక మంచి చర్య తీసుకుంది. సొలిసిటర్ జనరల్ గారి నుంచి ఒపీనియన్ తెప్పించుకుని మీ చేతిలో పెట్టడం జరిగింది. ఎపిఐఐసికి ఆదాయం తగ్గుతుంది, నో ప్రాఫిట్ అని వారు చెప్పిన సందర్భంలో నేను రెండు మాటలు చెప్పదలచుకున్నాను. గతంలో 76 : 24 రేషియో వున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం

రూ.110 కోట్లు భారం భరించవలసిన పరిస్థితులలో రూ.110 కోట్లు కట్టకుండా 5 శాతానికి రెడ్యూస్ చేసిన మాట వాస్తవం .

మీరేమో మీ హయాంలో 49 శాతం, 51 శాతం ఇచ్చేసారే. ఒక్క రూపాయి ఆశించకుండా రూ.110 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వం మీద పడకుండా 5 శాతానికి రెడ్యూస్ చేసి, ఇండస్ట్రియల్ గ్రోత్ కు మీరు ఏ దృక్పధంతో చేసారో అదే దృక్పథంతో మేము డబుల్‌గా తీసుకుని కమిట్ అయిన మాట వాస్తవం .

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

డా. జె. గీతారెడ్డి ః సర్, ఇంత గొడవ చేస్తున్నారు. పెద్దలు వీరభద్రరావు గారు మాట్లాడినపుడు కాని, నాగేశ్వర రావు గారు మాట్లాడినపుడు కాని, సీతారాములు గారు మాట్లాడినపుడు కాని, నేను సంబంధిత మంత్రిని అయినప్పటికీ, మేము అంతా మాట్లాడకుండా, రెచ్చిపోకుండా వింటూ కూర్చున్నాము. వారు ఎన్ని తప్పులు పట్టినా, మా జవాబులో ఆన్సర్ చేస్తాము కదా అని కూర్చున్నాము. సభ సజావుగా జరగనిద్దామని మేము ఓపికతో వున్నాము. అటువంటప్పుడు మా సభ్యుడు మాట్లాడుతూ వుంటే ఆయనను మాట్లాడనివ్వలేదు.

ఇప్పుడు నేను గుర్తు చేస్తున్నాను. What happened to the IMG Bharat? 900 ఎకరాలను వారికి ఇచ్చి, 7 స్టేడియాలు కట్టిస్తామని చెప్పారు. ఎవరి హయాంలో జరిగిందో వారికి తెలియదనుకుంటాను పాపం . వాళ్లు కొత్త సభ్యులేమో. ఒక్కొక్క ఎకరం రూ.25000 లకు అమ్ముకుని, ఆ స్టేడియంల మెయిన్టెనెన్స్ కొరకు ఆ రోజు వున్న గవర్నమెంటు 200 ఎకరాలు 25 ః 75 క్రింద ఇస్తామని చెప్పారు. మీరు మరచిపోయారా? Let them find out the reality and come to the House.

మమ్మల్ని మరొక రు వేలెత్తి చూపించవలసిన అవసరం లేదు. మా అంతట మేమే యాక్షన్ ఇనీషియేషన్ చేసాము. మీరు చెబితే కాదు, ప్రతిపక్షాలు చెబితేనో లేక పేపర్లలో వస్తేనో కాదు. ఎపిఐఐసి ఇనీషియేషన్ తీసుకుంది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీరు మాట్లాడేటపుడు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి. ఐఎన్‌జి భారత్ గురించి తెలుసుకుని మాట్లాడండి. 900 ఎకరాల భూమి, వరల్డ్‌వైడ్ స్కామ్.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఫ్యాక్ట్స్ తెలియకుండా మాట్లాడవద్దు. Let us go properly, this is an upper House.

( తిరిగి అంతరాయం )

ఇది పెద్దల సభ. You have given us some questions.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

మీ లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడారు. There is no need for you to get in between.

( తిరిగి అంతరాయం )

ఐఎన్‌జి భారత్‌కు సంబంధించిన సమాచారం తెప్పించుకోండి.

( అంతరాయం )

900 ఎకరాల భూమిని ధారాదత్తం చేసారు I would like to answer, I don't want the House to be disrupted repeatedly. ఎకరం రూ.25000 లకు అమ్ముకుని, ఆ స్టేడియాల మెయిన్టెనెన్స్‌కు డబ్బు ఇస్తామని చెప్పారు. ఎక్కడకు పోయిందంతా ?

( తిరిగి తీవ్ర అంతరాయం )

మీకు జవాబు కావాలా? కూర్చోండి మీరు. మీరు ప్రశ్నలు వేసినపుడు జవాబులు కూడా వినాలి.

( తిరిగి తీవ్ర అంతరాయం )

1.20 pm

( అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః చంద్రబాబునాయుడు అవినీతి కళాశాలకు ప్రిన్సిపాల్‌అని ఎన్.టి.రామారావు అప్పుడు చెప్పారు. వారి చరిత్ర మొత్తం ఆయన చెప్పారు.

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి సోనియా గాంధికి ఎన్ని ముడుపులు పోయాయో చెప్పమనండిఅని అనసాగారు)

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః సోనియా గాంధిగారి కాలి గోటికి కూడా సరిపోరు. వారి నాయకుడు పాపాల భైరవుడు. తెలుగు ద్రోహుల పార్టీ. వారి చరిత్ర మొత్తం తెలుసు.

ఎం.ఆర్. ప్రాపర్టీ మీద పూర్తి ఎంక్వయిరీ అడుగుతాము. చంద్రబాబునాయుడుగారు సత్యహరిశ్చంద్రుడా?

( అంతరాయం )

స్టాంపుల కుంభకోణం మంత్రి ఉన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబునాయుడే అని ఎన్‌టి.రామారావు చెప్పారు. ఎంఆర్ ప్రాపర్టీ మీద ఎంక్వయిరినీ వేయమనండి.

(అంతరాయం )

CHAIRMAN: All the questions are deemed to have been answered.

Supply of Nutritious Food to Children

**LCQ No. 29 (4733)** **SRI K.R. AMOS, MLC (Assembly)**

Will the Minister for Indra Kranthi Patnam, Pensions, Self Help Groups & Women Development, Child Welfare & Disabled Welfare, Juvenile Welfare be pleased to state:

a) Whether it is a fact that most of the children in the State are under weight due to under nourishment;

b) Whether it is also a fact that A.P. Foods is unable to supply nutritious and delicious foods to children; and

c) The details of the steps taken and proposed to be taken in this regard/?

**MINISTER FOR WOMEN, CHILDREN, DISABLED AND SENIOR CITIZENS :: (SMT V. SUNITA LAXMA REDDY)**

a) No sir,

b) The A.P. Foods is supplying Nutritious fortified Food to 229 ICDS Projects in the State.

c) A.P. Foods is setting up a 10MT/Hr. Capacity Project under Expansion, Up-gradation and Automation towards production of ready to cook foods with the assistance of the grant of US $1.828 million from M/s. Global Alliance for improved Nutrition (GAIN), Geneva, Switzerland apart from using internal funds of M/s. A.P. Foods to meet the demand for supply of nutritious food to all the ICDS Projects in the State of Andhra Pradesh.

## Increasing Percentage of Reservations for B.Cs.

**LCQ No. 30 (4824)**

**Sri Sarvasri Bommidi Narayana Rao(W.G)**
**Sri Pogaku Yadagiri (Assembly)**
**Sri Mallula Lakshmi Narayana, MLC's**

(a) Whether there is any proposal to increase the number of groups of Backward Classes;

(b) If so, the details of such proposal;

(c) Whether there is any proposal to include some other castes in B.Cs or to change the BC castes from one group to other;

(d) Whether there is any proposal to increase the percentage of BC reservations since additional castes have been included in the list of BCs recently; and

(e) Whether there is any proposal to provide reservations of BCs in the nominated posts and to increase the reservations in the Local Bodies?

**MINISTER FOR BACKWARD CLASSES WELFARE**
**(SRI BASAVARAJ SARAIAH).**

(a) No, Sir.

(b) Does not arise.

(c) Some requests have been received for inclusion and change of the groups in the A.P. Commission for BCs and the same is under examination in the Commission.

(d) No, Sir.

(e) No, Sir.

మంత్రిగారి స్టేట్మెంట్ తరువాత రిప్లై ఉంటుంది.

( అంతరాయం )

డా.జె. గీతారెడ్డిః ఇక్కడ సోనియా గాంధిగారి పేరెందుకు అధ్యక్షా?

( అంతరాయం )

శీ పొంగులేటి సుధాకరరెడ్డిః వారు సోనియా గాంధిగారి కాలి గోటికి కూడా సరికారు.

( తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

శ్రీ మహమ్మద్ జానీ : సోనియాగాంధిగారి పేరు తీసారు. కాబట్టి రికార్డుల నుండి తొలగించమంటున్నాను.

Mr. Chairman: I have removed from the records.

శ్రీ కె. యాదవరెడ్డిః స్వపక్షం, విపక్షంవారు ఒకరి మీద ఒకరు ఇలా అరుస్తూ ఉంటే అసలు విషయం డీవియేట్ అవుతోంది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడారు. బయట సిబిఐ., ఎంక్వయిరీ అడుగుతున్నారు కానీ వారు ఇక్కడ సిబిఐ ఎంక్వయిరీ అడగలేదు. వారి పాలన సమయంలో ఇది ప్రారంభమయింది. కాబట్టి వారి మీద ఛార్జీలు ప్రూవ్ అవుతాయేమో అనే భయంతో వారు మాట్లాడలేదని నేను అనుకొంటున్నాను. ఎంఆర్ఎఫ్ అనే కంపెనీ గురించి నాకు కొంచెం లోతుగా తెలుసు. ప్రపంచంలో నొటోరియస్ కంపెనీ. ఇది మన దగ్గరే కాదు. ప్రపంచంలో చాలా దేశాలలో ఇటువంటి చీటింగ్, పెద్ద స్కాములు చేసిన విషయం కూడా ఉంది. ఎంఆర్ కోనేరు ప్రసాద్ అంటే వారు ఒక ఏజెంట్ మాత్రమే. ఆ కంపెనీని ఇక్కడకు తీసుకురావడానికి ఏజెంట్గా పని చేశారు తప్ప ఆయన యజమాని కాదు. ఇందులో మూడు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మొట్టమొదట ఈ ఎంఆర్ ప్రాపర్టీస్ ఏపిఐఐసి,తో అగ్రిమెంట్కి వచ్చిన సందర్భంగా ఇది జరిగింది. ఒరిజినల్ అగ్రిమెంట్ ఏది? దానిని ఎంత వయిలేట్ చేశారు. ఎంత ఉంచారు? మొట్టమొదట వయిలేషన్ ఎంఆర్ఎఫ్., కంపెనీని తీసుకువచ్చి మార్కెటింగ్ చేయడం మేజర్ డీవియేషన్ కాబట్టి ఆ ఒక్క విషయం క్రింద ఆ కంపెనీ అగ్రిమెంట్ని టర్మినేట్ చేయవచ్చు. అప్పటి నుండి ఇప్పటి వరకూ జరుగుతూ వచ్చింది. పేద రైతుల దగ్గర ఎంత తీసుకొన్నాము, ఇక్కడ ఎంతకు ఇచ్చాము. రూ.5,000లకు రిజిస్ట్రేషన్ చూపిస్తూ, రూ.50,000, రూ.70,000, రూ.80,000లకు అమ్మడం జరిగింది. ఎంత మంది నాయకులు, అధికారులు, వ్యాపారవేత్తలు ఉన్నారో ఆ లిస్ట్ మంత్రిగారివద్ద ఉంటే చెబితే చాలా సంతోషం. లేకుంటే ఎంక్వయిరీ ద్వారా తేలుతుంది ముఖ్యమైన విషయం, ఎంఆర్ ప్రాపర్టీస్కి సంబంధించి తూర్పు ఢిల్లీలో జరిగిన ఒక ఉదాహరణ చెబుతాను. మున్సిపల్ కార్పొరేషన్ ఆక్షన్లో వీరు పాల్గొని 13 ఎకరాల భూమిని మాల్ కోసం కొన్నారు. దాని తరువాత కార్పొరేషన్ అధికారులతో కుమ్మక్కయి ఇంకా 17 ఎకరాలు తీసుకొని 30 ఎకరాలలో మాల్ కట్టారు. దీని మీద పెద్ద ఎంక్వయిరీ జరిగింది. కావాలంటే మంత్రిగారు తెలుసుకోవచ్చు. కాబట్టి అటువంటి కంపెనీతో మనం సులభంగా చేయలేము. ఎవరు తప్పు చేసారో ఆ

వివరాల్లోకి పోవడం లేదు. ఇది తేలాలంటే, మనం సోలిసిటర్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని వచ్చింది. ప్రభుత్వం చాలా గట్టి చర్యలు తీసుకొన్నది. దానిని హర్షించవలసినదే. దానితోనే సరిపోదు. కొత్త ప్రభుత్వం వచ్చింది. ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు ఏ మంత్రిగా చేయలేదు, ముఖ్యమంత్రిగానే వచ్చారు కాబట్టి వారు ఈ విషయమై చిత్తశుద్ధితో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. అధికారులతో చేయిస్తే సరిపోదు. సిబిఐ ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది.

శీ దాడి వీరభద్రరావు: I am not alleging any body

శ్రీ కె. యాదవరెడ్డి: వారు సిబిఐ ఎంక్వయిరీ అడగలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అదే వారు చేస్తున్న ఎలిగేషన్. నా మీద ఆరోపణ చేశారు. ముందు కేసును ప్రెజెంట్ చేయడం, సభలో ఆనవాయితీ. ఆయన వేరే విధంగా ఎట్రిబ్యూట్ చేయడం దురదృష్టకరం. నేను ఈ ప్రపంచంలో ఎవరికీ లొంగను. You cannot attribute allegation.
ఏ ఒకరికీ నేను లొంగే పరిస్థితి లేదు. నేను ఎవరికీ అమ్ముడుపోను. కాంగ్రెస్ పార్టీ వారు అమ్ముడుపోయేటట్లు నేను అమ్ముడుపోయేవాడిని కాను.

శ్రీ కె. యాదవరెడ్డి: నేను ఎట్రిబ్యూట్ చేయను.

శ్రీ దాడి వీరభద్రరావు: ఏ ఒక్కరికీ నేను లొంగే పరిస్థితి లేదు. నేను ఎవరికీ అమ్ముడుపోను. వారి కాంగ్రెస్ స్థాయి వారు అమ్ముడుపోయేటట్లు నేను అమ్ముడుపోయేవాడిని కాను.

శ్రీ కె. యాదవరెడ్డి: నేను ఏమన్నానంటే, కారణాలు ఏమో వారు చెప్పలేదని అన్నాను. వారు అడగలేదని అన్నానుతప్ప ఏమీ అనలేదు.

CHAIRMAN: They are expected to be removed from the records

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: వారు అలా అనలేదు.

శ్రీ కె. యాదవరెడ్డి: నేను ఏమన్నానంటే, కారణాలు ఏమో వారు చెప్పలేదని అన్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అలా అయితే పరవాలేదు. నేను ఇందాక మాట్లాడేటప్పుడు కూడా ఫైనల్‌గా మనం సిబిఐ ఎంక్వయిరీకి అడగాలని అన్నానా, లేదా? (గౌరవ సభ్యులు శ్రీ కె. యాదవ రెడ్డిగారిని చూపిస్తూ) ముందుగా కేసు ప్రెజెంటేషన్ చేస్తాము. కాంగ్రెస్ సభ్యులు అడిగితే ఏమన్నారంటే, ఇంకా వేడెక్కలేదు. ఆగండని అన్నారు. ముందు ప్రెజెంటేషన్ సాఫ్ట్‌గా చేస్తాము. మంత్రిగారు సమాధానం చెబుతారు. మంత్రిగారి సమాధానంతొ సంతృప్తి కలిగితే సరె, లేదంటే డిమాండ్ చేస్తాము.

మ. 1.30

అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలోనే సీబీఐ ఎన్క్వైరీ వేస్తున్నామనీ, లేదా తప్పు చేసిన వారిని ఉరి తీసేస్తున్నామనీ, వారి పీక తీసేస్తున్నామనీ చెప్పినప్పుడు ఇక మేము డిమాండ్ చేయాల్సిన పని లేదు. జనరల్‌గా జరిగే పని అది. ముందుగా, మంత్రి గారి సమాధానం కోసం వేచి ఉంటాం. మంత్రి గారు సమాధానం ఇచ్చిన తరువాత పరిస్థితిని బట్టి మేము రేయిజ్ చేస్తాం. అప్పుడు అలా కాదు, ఈ విధంగా చేయమని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఎన్నడూ కూడా ముందుగా డిమాండ్ చేయలేదు, చేయం.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమున్నది. I am not yielding Sir.

మిస్టర్ ఛైర్మన్ : ఇక అది అయిపోయింది కదా!

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నన్ను వెళ్లిపొమ్మంటే వెళ్లి పోతాను. నేను చెప్పే దాక ఆగకపోతే ఎలా? నాలుగు సంవత్సరాల నుండి నేను ఇదే పద్దతి ఫాలో అవుతున్నాను. ఇనిషియల్ స్టేజీలోనే ఏదో కంఠతా పెట్టుకొని సభకు వచ్చేసి, సీబీఐ ఎన్క్వైరీ వేసేయండి, ఏసీబీ ఎన్క్వైరీ వేయండని ఎప్పుడూ చెప్పలేదు. మీరు రికార్డులను చూడండి. ఏనాడు కూడా నా మొదటి స్పీచ్‌లో అలా డిమాండ్ చేయలేదు. ప్రభుత్వం సమాధానం చెప్పిన తరువాత అవసరమనిపిస్తే నేను డిమాండ్ చేస్తున్నాను. యాదవరెడ్డి గారు ఇక్కడ తప్పుడుగా ఎట్రిబ్యూట్ చేసారనేది నా అభిప్రాయం.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, నేను అన్నది వారు తప్పుగా భావిస్తే.. నేను తప్పుగా ఏ ఉద్దేశ్యంతోనూ ఎట్రిబ్యూట్ చేయలేదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఎమ్మార్ మరియు ఎం.జి.ఎఫ్ వ్యవహారం మీద ఇంత పెద్ద చర్చ జరిగింది కాబట్టి దీనిపై సుదీర్ఘమైన విచారణ జరిపించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. దీని మీద ముఖ్యమంత్రిగా రోశయ్య గారు ఉన్నప్పుడు ఎన్క్వైరీ చేయడానికి ఏపీఐఐసీకి 60 రోజుల సమయాన్ని ఇచ్చారు. ఈ సమయం కరెక్ట్ కాకపోతే కరెక్ట్ చేయండి. దాని మీద చర్య ఎంతవరకు వచ్చింది? ఆ స్టేజి ఏమిటనేది ఒకటి. రెండవది, సొలిసిటర్ జనరల్ గోపాల్ సుబ్రమణియం గారు ఇచ్చిన రిపోర్టును ఎంత వరకు అమలు చేశారు? రైతులు చాలా ఇబ్బందులలో ఉన్నారు కాబట్టి వారి భూములు వారికి కావాలని ఉంది. దీని మీద అనేక అవకతవకలు వచ్చిన నేపథ్యంలో, 2002 వ సంవత్సరంలో మొలకెత్తిందా, ఇప్పుడు చెట్టు అయిందా అనే దాని జోలికి పోకుండా సమగ్ర దర్యాప్తు జరపాలని, అవసరమైతే.. సీబీఐ ఎన్క్వైరీ వేసి వాస్తవాలను వెలికి తీసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఎవరికైతే ఎలాట్‌మెంట్ చేశారో, ఎవరైతే బుక్ చేసుకున్నారో వాటన్నింటిని రద్దు చే సి వాళ్ల పెట్టిన డబ్బును తిరిగి ఇచ్చేయండి. అప్పుడే ఈ ప్రభుత్వానికి పారదర్శకత

వస్తుందని ఈ సభ ద్వారా కోరుకుంటున్నాను. రైతులకు వాళ్ల భూములను వాళ్లకు తిరిగి ఇచ్చేయండి. పాపాల భైరవుడు ఎవరో మేము బరాబరీ చెబుతాం. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలి. అవసరమైతే సీబీఐ దర్యాప్తు కూడా జరగాలి.

శ్రీ టి. భాను ప్రసాదరావు : అధ్యక్షా, బేసిక్‌గా 2002 వ సంవత్సరంలో ఎలాట్‌మెంట్ జరిగింది. 2002 వ సంవత్సరంలో 535 ఎకరాలను హౌసింగ్ కొరకు, ఫెయిర్ అండ్ హౌసింగ్ కొరకు, గోల్ఫ్ కోర్టు కొరకు చేసిన ఎలాట్‌మెంట్ ఇది. పబ్లిక్ యుటిలిటీ కొరకు ప్రభుత్వం భూమిని సేకరించవచ్చనే పాయింట్ ఉంది. ఈ ఫెయిర్ అండ్ హౌసింగ్‌లో రూ.5 కోట్ల రూపాయలతో కట్టుకునే ఇల్లు కూడా పబ్లిక్ యుటిలిటీ క్రిందకు వస్తుందా? రెండవది, మూడు యస్‌పీవీలు ఫార్మ్ చేయడం జరిగింది. ఒకటి, గోల్ఫ్ కోర్టు కోసం, రెండవది టౌన్ షిప్ కొరకు, మూడవది హోటల్ కొరకు. 2002 వ సంవత్సరంలో వాళ్లు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం గోల్ఫ్ కోర్టు కొరకు 235 ఎకరాలు, హోటల్ కొరకు 17 ఎకరాలు ఇచ్చారు. గోల్ఫ్ కోర్టు డెవలప్ చేయడానికి పెద్దగా పెట్టుబడి అవసరం ఉండదు కాబట్టి దానిని లీజుకు ఇచ్చారు. అదే హోటల్ కనస్ట్రక్షన్‌కు సంబంధించిన భూమిని అవుట్ రైట్‌గా సేల్‌కు పెట్టారు. వాళ్లు హోటల్ కట్టినట్లయితే లీజు పీరియడ్ అయిపోయిన తరువాత ఆ బిల్డింగులు ప్రభుత్వానికి ఒక ఆస్తిగా ఉండడానికి అవకాశం ఉండేది. దీనిలో వాటా 51 శాతం, 49 శాతం అని చెప్పడం జరిగింది. అది తప్పు సార్. 2002 వ సంవత్సరంలో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఎస్‌పీవీ-1లో చూచుకున్నట్లయితే 26 శాతం రాష్ట్ర వాటా, 74 శాతం ఎమ్మార్‌కు ఉంది. కేవలం గోల్ఫ్ కోర్టుకు సంబంధించి మాత్రమే రాష్ట్ర వాటా 51 శాతంగా ఉంది. టౌన్ షిప్‌కు సంబంధించి వాళ్లు చేసిన అగ్రిమెంటులోనే ఈ విషయం గురించి స్పష్టంగా ఉంది. అక్కడ గజం రూ.5000లకు అమ్మినట్లు ఎమ్మార్ ప్రాపర్టీస్ చూపెడుతున్న విషయం పూర్తిగా అన్యాయం. అక్కడ గజం రూ.5000లు లేదనే విషయం అందరికి తెలుసు. ఎవరికైతే ఐదు వేల రూపాయలకు అమ్మారో వారి దగ్గర నుండి ఐదు వేల రూపాయలకు కాకపోతే మరో వెయ్యి రూపాయలు కలిపి చెల్లించి వాటన్నింటిని ప్రభుత్వం తిరిగి సేకరించాలి. ఏ విధంగా అయితే రైతుల నుండి ప్రభుత్వం సేకరించిందో అదే విధంగా సేకరించాలి. ఈ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడుతుందనే ఒక మెసేజ్ ప్రజలలోకి పోవాల్సిన అవసరం ఉంది కాబట్టి తక్షణమే వాళ్లకు ఇచ్చిన భూములన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలి. మరలా వాటిని ఓపెన్ ఆక్షన్‌లో అమ్మినట్లయితే.. వచ్చే డబ్బుతో ఈరోజు మనం పడుతున్న ఇబ్బందులన్నింటిని ఎదుర్కోవచ్చని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, సెక్షన్ 145ను ఇంపోజ్ చేసి ఏపీఐఐసీ కాని, ఎమ్మార్ ప్రాపర్టీ వాళ్లు కాని ఆ భూములలోకి ప్రవేశించకుండా ఆ ప్రాపర్టీని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, సబ్జక్ట్ ముఖ్యమైనది కాబట్టి చాలా మంది గౌరవ సభ్యులు అన్ని పార్టీలకు సంబంధించిన వారు మాట్లాడడం జరిగింది.. దీనిలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని నేను మొదట్లో చెప్పదలచుకున్నాను. ఎందుకంటే.. ఈ రోజు

వచ్చిన ఆరోపణలను తీసుకుంటే ముందుగా ప్రభుత్వ సంస్థ అయిన ఏపీఐఐసీ తరపున యాక్షన్ ఇనీషియేట్ చేయడం జరిగింది. అపోజిషన్ పార్టీ లేవనెత్తిన తరువాత కాని, లేక ప్రెస్‌లో వచ్చిన తరువాత తీసుకున్న యాక్షన్ కాదు. మా ఏపీఐఐసీ అధికార్లే ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో డీవియేషన్ జరుగుతున్నదని తెలుసుకున్న తరువాత ఈ సంవత్సరం జనవరి నుండి మూడు సార్లు లెటర్లు వాళ్లకు రాయడం జరిగింది. వాళ్లు ఏ లెటర్‌కు కూడా సమాధానం ఇవ్వలేదు. అప్పుడు జూన్ మాసంలో ప్రస్తుతమున్న ఎం.డీ వాళ్లకు ఒక లీగల్ నోటీస్ పంపించడం జరిగింది. లీగల్ నోటీస్ పంపించిన తరువాత, అప్పుడు వాళ్లు కళ్లు తెరచి ముందు మీ దగ్గరకు వచ్చి మాట్లాడతామని చెప్పడం జరిగింది. కాని, వాళ్లు చేసిన డీవియేషన్లను తు.చ తప్పకుండా తప్పు పడుతున్నాము. డీవియేషన్లు జరిగాయని ఒప్పుకొంటున్నాము కాబట్టి దీనిపై తప్పకుండా ప్రభుత్వాన్ని అప్రీషియేట్ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరూ కూడా శంకించాల్సిన అవసరం లేదు. తప్పు చేసిన వారి మీద తప్పనిసరిగా ఏ చర్య తీసుకోవాలో ఆ చర్యను తీసుకోవాలనే నిర్ధారణకు ప్రభుత్వం వచ్చిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఇక్కడ ఎవరినీ ప్రొటెక్ట్ చేయడం లేదు. డీవియేషన్లు ఉన్నాయి. సభ్యులందరూ అడిగిన దానికి ఆన్సర్లున్నాయి. సభ్యులంతా అన్నారు without inhibition, yes. I hope this is a compliment. అంత ధైర్యంగా ఉన్నది ఉన్నట్లు, ట్రాన్సపెరెన్సీగా ఉన్న ఈ ప్రభుత్వాన్ని మీరంతా అప్రీషియేట్ చేయాల్సిన అవసరం ఉంది.

(హర్షధ్వానాలు)

We have initiated Sir. ఏపీఐఐసీకు తెలియకుండా ఎమ్మార్ ప్రాపర్టీస్ ఎం.జి.ఎఫ్‌తో ఒప్పందం చేసుకున్నారు without the knowledge of the APIIC and without prior notice of the APIIC As per the agreement signed...వాళ్లు ఎలాంటి డీవియేషన్లు చేసినా, it is not a deviation, but యాక్చ్యువల్‌గా వాళ్ల డబ్బుతోనే వాళ్లు కన్‌స్ట్రక్షన్ చేయాలి. కాని వాళ్ల దగ్గర అలాంటి పరిస్థితి లేకపోయినా ప్రెస్టేజీస్‌గా వాళ్ల దగ్గర డబ్బులున్నాయని చెప్పారేమో. But if they need, nobody else can help them. ప్రభుత్వం దగ్గర ముందుగా అనుమతి తీసుకోకపోవడమనేది చాలా పెద్ద డీవియేషన్. ఇలాంటి డీవియేషన్లన్నింటిని తెలుసుకున్న తరువాత ఏపీఐఐసీ బోర్డు మీటింగ్‌లో నిర్ణయాన్ని తీసుకొని, లీగల్ ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్‌ను, opinion of the top most legal expert of Solicitor General నుండి కూడా తీసుకోవడం జరిగింది. సొలిసిటర్ జనరల్ ఒపినియన్ తీసుకున్న తరువాతనే వారు కొన్ని విషయాలను మాకు చెప్పడం జరిగింది. By going his opinion only Sir, we have already given legal notice to Emaar, Dubai because that is the person with which we have taken the Joint Venture. 2001, 02, 03 సంవత్సరాలలో జరిగినటువంటి అప్పటి ఒక బిడ్ ప్రాసెస్‌లో ఎమ్మార్‌ను సెలెక్ట్ చేసింది అప్పటి ప్రభుత్వమే. దానిని ఎవరూ కూడా కాదనలేరు. We are not talking about any casting persons, facts are facts. ఎమ్మార్‌ను అప్పటి ప్రభుత్వం సెలెక్ట్ చేసింది. ఎకరం రూ.29 లక్షల చొప్పున అమ్మడానికి అప్పటి ప్రభుత్వం ఒప్పుకొంది. అప్పుడు వాళ్లు ఆమోదించిన బేసిక్

స్ట్రక్చర్ అలానే ఉంది. అక్కడ గోల్ఫ్ కోర్టు కావాలని, ఒక కన్వెషన్ సెంటర్ కావాలని, టౌన్‌షిప్ కావాలని ఒక మంచి ఉద్దేశ్యంతోనే తీసుకువచ్చి ఉంటారు. బేసిక్ స్ట్రక్చర్ మాత్రం అలానే ఉంది. గౌరవ సభ్యులన్నట్లు ఎం.ఓ.యూలో పెద్దగా మార్పులేమి జరగలేదు. డీవియేషన్లు ఏమి జరగలేదు. మెయిన్ బేసిక్ స్ట్రక్చర్ అలానే ఉంది. గౌరవ సభ్యులు భాను ప్రసాదరావు గారు చెప్పినట్లు.. ఒకటి లీజు ప్రాపర్టీ, మరొకటి సేల్ ప్రాపర్టీ. వీటిని రెండుగా విడదీస్తే they become 3 SPVs for us, where as 49% and 51% that comes in the convention centre. Let me correct the House, that is not in the township. This is a commercial convention. ఇది టోటల్‌గా కమర్షియల్ వెంచర్. దానిలో 26 శాతం మాత్రమే రాష్ట్ర వాటా ఉంది. గోల్ఫ్ కోర్టులో కూడా 26 శాతం వాటా మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

1.40pm

అందులో కూడా 26 శాతం ఉంది. ఈ రోజు పెద్ద పెద్ద ఇంటర్నేషనల్ కన్వెన్షనల్ సెంటర్లు 49:51 శాతం ఉంటుంది. ఆ రోజు అందరూ నిర్ణయించిదేమంటే –This is correct at the Government level that 49% for the lease property. ఒక పెద్ద హోటల్ కట్టాలంటే అందులో మనం యాభైశాతం పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ప్రభుత్వ ధనం ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాల కొరకు ఖర్చు పెట్టవలసి వస్తుంది. ప్రభుత్వం ముఖ్యంగా సంక్షేమ చర్యలపై దృష్టి పెట్టవలసి వస్తుంది కాబట్టి ఇటువంటి వాటిపై పెట్టుబడి పెట్టే బదులు, something that property is going to return to the Government. It returns to the Government back with the asset created. ఏ కన్వెన్షనల్ సెంటర్లకు మనం 33 సంవత్సరాలకు లీజు ఇచ్చి, తరువాత ఎక్స్‌టెండ్ చేసి అరవై ఆరు సంవత్సరాల తరువాత అక్కడ డెవలప్ అయిన హోటల్స్‌గానీ ఇతర సదుపాయాలతో ప్రభుత్వానికి ఆస్తిగా మారి తిరిగి వస్తుంది. The Government in all its majority has taken the decision that it will reduce to 26%, అందుకని మనం అందులో డబ్బులు ఎక్కువ పెట్టవలసిన అవసరం లేదు. Today it is paying 2% for lease rents. ఇంకొక మేలు ఏమిటంటే మొదట 66 సంవత్సరాలకు రెండు శాతం లీజు రెవెన్యూ ఉంటే ప్రస్తుతం దానిని మొదట 33 సంవత్సరాలకు రెండు శాతం లీజు రెవెన్యూ, ఎక్స్‌టెండ్ చేసిన తరువాత 33 సంవత్సరాలకు మూడు శాతం లీజు రెవెన్యూ చొప్పున ఒక శాతం పెంచడం జరిగింది. Government has taken every interest to protect the Government interest here. అంతేగానీ, 95:5 అనేటువంటివి మేము చెయ్యలేదండీ. It is not correct. EHTPL is the Joint Venture. The baby between the Emaar and the APIIC is called the Emaar Hill Township Private Limited (EHTPL) which is the Joint venture. అందులో మాకు 26 శాతం వారికి 74 శాతం . వారు ఏది చేసినా మాకు చెప్పాలి. కానీ, ఏపి ఐఐసికి తెలియకుండానే వారు 95:5 శాతం ఒప్పందం వారు కుదుర్చుకున్నారు. ఇది మేజర్ డీవియేషన్. Please do not attribute to the Government or APIIC. We have maintained that 26% in all 3 SPVs. What action you have taken means? The first legal notice has gone on 29.10.2010 as per the Solicitor General opinion. The legal notice was given by APIIC to Emaar, Dubai and that 60 days time was given again by the agreement. ఆ అరవై రోజుల టైం మాకు జనవరి 3తో పూర్తవుతుంది. ఈ మధ్యలో మాకు ఒక ఇన్‌టెరిమ్ రిపోర్టు వచ్చింది. We will certainly come for talks. ఆ సమాచారం కూడా మావద్ద ఉన్నది. So, we will sit across the Table.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇవాళ ఆస్తి మన చేతిలో ఉంటే దాని విలువ ఎంత అనేది క్యాలిక్యులేట్ చేసుకోవాలి.

(అంతరాయం)

మ. 1.50

(DR.J. GEETA REDDY : All this is handled by the Revenue Department. This is a revenue acquisition and should be taken by the Revenue Department. సిబిఐ ఎంక్వైరీ అని మీరంటున్నారు, మావాళ్లు అంటున్నారు. Everybody knows that we are waiting for this meeting with the Emaar people, Sir. After that, what decision will come out, everybody will come to know about it. సీతారాములు గారు అపోజిషన్, రూలింగ్ పార్టీలు కూడా క్రిటిసైజ్ చేస్తున్నాయని చెబుతున్నారు. సొలిసిటర్ జనరల్ చెప్పిన దానిపైన ఏమి యాక్షన్ తీసుకున్నారని అడిగారు. ఏమి యాక్షన్ తీసుకున్నామో ఇప్పుడే చెప్పడం జరిగింది. MOU క్రింద 49% to 26% ఎందుకు తీసుకున్నారని అడిగితే దాని గురించి కూడా ఇందాక నేను జవాబు చెప్పాను. తొందరగానే యాక్షన్ తీసుకోమని చెప్పారు. మాకు కూడా యాక్షన్ తీసుకోవాలనే ఉంది. చెంగల్‌రాయుడు గారు కూడా చాలా విషయాలు చెబుతూ ప్రభుత్వాన్ని బలపరుస్తూ మాట్లాడటం జరిగింది. యాదవరెడ్డి గారు కూడా వయొలేషన్స్ ఉన్నాయని అన్నారు. వయొలేషన్స్ ఉన్నాయని మేమే ఒప్పుకొంటున్నాము. We have initiated the actions I would generally say, you should appreciate the Government accepting the violations and initiations.

SRI KOMPALLY YADAVA REDDY : We have already appreciated and initiated the violations. For such a major violations, the Government is liberalized to cancel the original document.

DR.J. GEETA REDDY: Yes, we have to follow the due procedures. Names of the people అంటున్నారు. ఆ లిస్టు కావాల్సి వస్తే మీరు ఎక్కడైనా తెచ్చుకోవచ్చు. Under RTI Act, any information can be given, so that you can easily get the list of names. CBI ఎంక్వైరీ అంటున్నారు, pay back to the farmers అని సుధాకర్‌రెడ్డి గారు, భానుప్రసాద్ గారు అంటున్నారు.

శ్రీ టి.భాను ప్రసాద్ రావు : 2002 లో గానీ, 2003 లో గానీ ప్రాజెక్టును ఎప్పటిలోపల కంప్లీట్ చేయాలనేది ఎక్కడా మెన్షన్ చేయలేదు. ఏ ప్రాజెక్టు విషయంలోనైనా ఒక అగ్రిమెంటు జరిగినప్పుడు ఈ ప్రాజెక్టు ఇంత పీరియడ్‌లోపల కంప్లీట్ చేయాలని అగ్రిమెంటులో ఉంటుంది. కాని ఈ అగ్రిమెంటులో ఎక్కడా లేదు.

SRI KOMPALLY YADAVA REDDY : All strength has given to you and that is the reason why we are asking that will they again do justice?

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: వయొలేషన్స్, డీవియేషన్స్ ఎన్ని ఉన్నా, there might be in the interest of the public. డీవియేషన్స్, వయొలేషన్స్ ఉన్నాయని ఒప్పుకుంటూనే లీగల్‌గా కాంప్లికేషన్ ఉండవచ్చు. అయినప్పటికీ at this point of stage అగ్రిమెంట్లు అన్ని రద్దు చేసి..... ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కి లాస్ అయిన నేపథ్యంలో గౌరవ మంత్రి గారిని కోరేది ఈ స్టేజిలో ఏమి చెయ్యగలరనేది. APIIC 60 రోజుల్లో ఏమి యాక్షన్ తీసుకున్నది అనేది చెప్పాలి.

డా.జె.గీతారెడ్డి : APIIC 60 రోజుల్లో ఏమి యాక్షన్ తీసుకున్నది అంటే 60 రోజులు జనవరి, 3 వ తేదీకి పూర్తవుతుంది. ఆ మధ్యలో వాళ్లు మాకు లీగల్ నోటీస్ అందిందని ఎకనాలెడ్జ్‌మెంట్ పంపారు. చర్చలకు వస్తామని కూడా చెబుతున్నారు. వాళ్లు వచ్చిన తరువాత మీ తరఫు నుంచి ఈ డీవియేషన్స్ జరిగాయి ఇంత లాస్ వచ్చింది, as it is a legal notice which contains all the details in it. Yet, we will discuss to take stern and strict action. Nobody can be spared whether Sri P. Sudhakar Reddy or opposition parties, once the discussion takes place Sir, as per agreement, వాళ్లకు మనం అవకాశం ఇవ్వాలి కాబట్టి ఇస్తున్నాం అంతే. We are only following the rules and procedures. తప్పకుండా లీగల్ యాక్షన్ తీసుకుంటాము. Whatever actions to be taken on individual or on Companies, will be certainly taken అని సభ్యులకు నేను సభాముఖంగా చెబుతున్నాను. Whether it is going to be a CBI enquiry or whatever, will always come forward after this discussion with Emaar. We have to give them an opportunity to talk to us. They have made major deviations, which are unforgivable. We will give them an opportunity for rectification chances. We are going to make up the exchequer loss to the Government and then the Government will stand after the discussion with them, whatever strenuous actions have to be taken, will be certainly taken and nobody will be spared.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. నేను రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. ఒకటి ఎమ్మార్ ప్రాపర్టీసే కాకుండా 2002 సం. నుంచి ఈ రోజు వరకు జరిగిన ప్రాపర్టీస్ అన్ని అగ్రిమెంటులో చాలా ఉన్నాయి. అన్నింటి మీదా ఎంక్వైరీ వేస్తారా అనేది ఒకటి. APIIC నిబంధనల్లోనే ఏదో లోపం ఉన్నట్లుంది, లేకపోతే ఇన్ని కుంభకోణాలకు ఎందుకు ఇది కారణమవుతుంది. చట్టంలో హక్కులు, బాధ్యతల్లో ఏమన్నా మార్పు చేస్తారా? మూడవది 66 సంవత్సరాల దాకా ఇవ్వడానికి ప్రొవిజన్ ఉందన్నారు. 66 సంవత్సరాల దాకా మనం ఉంటామో లేదో? అప్పుడు మరలా తిరిగి 66 ఏళ్లు చేస్తారు. కాబట్టి దాన్ని 20 ఏళ్లకు కుదించడానికి ఏమన్నా అవకాశం ఉందా?

శ్రీ కె. దిలీప్ కుమార్ : సార్, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. సొలిసిటర్ జనరల్ ఒపీనియన్ ఇచ్చారని చెబుతున్నారు. He has asked you to initiate criminal proceedings, so whether you have initiated the criminal proceedings or not? He has also asked you to terminate the contract. అది ఎప్పటిలోపల చేస్తారు? నోటీస్‌లో మీరు ఎన్ని రోజులకు టైమిచ్చారో నాకు తెలియదు. తరువాత ఇక్కడ ఇచ్చిన ప్రాపర్టీస్

ఎవరెవరికి విల్లాలు కేటాయించారు, ఆ కంపెనీ ఎవరికి అమ్మిందో దయచేసి ఆ లిస్టును సభ ముందుంచుతారా?

డా.కె.నాగేశ్వర్ : సార్, మంత్రి గారు దీంట్లో suppression of value ఉందన్నారు. I.T. Act ప్రకారం suppression of value of property ఉంటే సూమోటోగా తీసుకుని 20% ఎక్కువ రేటుకు ఇచ్చి దాన్ని హ్యాండోవర్ చేసుకోవచ్చని చట్టంలో ఉన్నదని నాకు గుర్తు. ఆ విషయం నిజమేనా, ఉంటే ఐటి డిపార్టుమెంటు ద్వారా ఆ పని ఎందుకు చేయడం లేదు? రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న మంత్రులకు కూడా విల్లాస్ ఉన్నాయని పేపర్‌లో వస్తున్నాయి. ఆ విధంగా ఉన్నాయా, ఉంటే principles of Parliamentary Democracy లో conflict of interest క్రింద కేబినెట్ మంత్రులున్నప్పుడు వారికి సమాధానాలు చెప్పడం గానీ వారు దాన్ని వివరించడం గానీ ఏ రకంగా చట్టబద్ధమవుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇందులో అయిపోయిన రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేయడానికి తగిన చర్యలు ఏమి తీసుకున్నారనే విషయం మంత్రి గారు చెప్పలేదు. రిజిస్ట్రేషన్లు అయిపోయిన వాటిని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. దాని మీద ఏమి చర్యలు తీసుకుంటారు? అక్కడ బాధ్యత కలిగిన అధికారులున్నారు. ఇందులో ఎక్స్‌పర్ట్స్ కమిటీ గానీ సొలిసిటర్ జనరల్ గానీ వీళ్లందరూ ఇంతకు ముందే రిపోర్టులు ఇచ్చి ప్రైమాఫేసీగా డిసైడ్ చేశారు. ప్రైమాఫేసీ ఎప్పుడైతే ప్రూవ్ అయిందో, APIIC ఛైర్మన్ గారు ఎప్పుడైతే ప్రకటించారో అప్పుడు APIIC కూడా రిపోర్టు సమర్పించింది. కాబట్టి ఇంకా అధికారుల మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? అదీ గాక బి.పి. ఆచార్య గారిని హోం డిపార్టుమెంటులో వేశారు. అంటే పోలీస్ యాక్షన్ తీసుకోకుండా ఆయనకు తగిన రక్షణ కల్పించడానికి, పోలీసులందరూ ఆయన అధీనంలో ఉండటానికి వీలుగా ఆయనకు తగిన రక్షణ కల్పించడానికి వీలుగా ఆయనకు మంచి పోర్ట్‌ఫోలియో ఇచ్చారు. ఆయన, పార్థసారధి గారు వీళ్లిద్దరే డాక్యుమెంటు మీద 26% ను 5% కి తగ్గిస్తూ వాళ్లిద్దరే సంతకం చేశారు. సంతకం చేసిన వాళ్లది తప్పని చెప్పారు, వారు నేరం చేశారని చెబుతున్నారు. ప్రభుత్వం అంగీకరిస్తున్నది. వాళ్లిద్దరి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. నేను ఇందాక మాట్లాడినప్పుడు కేవలం మెరిట్స్ మీదనే మాట్లాడాను. వేరే ఎవరి మీదా ఎలిగేషన్స్ చేయలేదు. ఎలాట్‌మెంటు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వమే ఇచ్చింది కదా అని మంత్రి గారు చెబుతున్నారు. యాదవరెడ్డి గారు కూడా అసలు కంపెనీ సరియైన కంపెనీ కాదని చెప్పడం జరిగింది. అటువంటప్పుడు ప్రభుత్వం ఎప్పుడైతే మారిందో పాత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను పునఃసమీక్ష చేయవలసిన బాధ్యత కొత్త ప్రభుత్వం మీద ఉంది. ఆ ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగాలేవని గానీ, ఆ అగ్రిమెంట్స్ సరిగా లేవని గానీ ఆ కంపెనీ మంచిది కాదని అనుకున్నప్పుడు దాన్ని ఎందుకు ఆనాడే రద్దు చేయలేదు? ప్రభుత్వం ఆనాడే రద్దు చేసి ఉండవచ్చు కదా! ఈనాడు అన్ని ఎస్టాబ్లిష్ అయిపోయాయి. అన్ని ఎస్టాబ్లిష్ అయిపోయిన తరువాత కంపెనీని చర్చలకు పిలిచామని మంత్రి గారు చెబుతున్నారు. ఇప్పుడెందుకండీ, చర్చలు? వాళ్లు క్రిమినల్స్, చీటర్స్, ప్రభుత్వాన్ని మోసం చేసిన వాళ్లు, క్రెడిబులిటీ లేదని సభ్యులందరూ చెబుతున్నారు. అటువంటి కంపెనీని ఇంకా ప్రోత్సహించవలసిన అవసరం మనకు ఏమి వచ్చింది? వాళ్లతో చర్చలెందుకు? మరలా 26 శాతం

ఇస్తామని అంటారు, లేదా ఇంకోరకంగా అంటారు. ఇంతకు ముందే వయొలేషన్స్ జరిగాయి, మోసం చేశారు. That is enough for you. అగ్రిమెంట్స్ అన్నీ రద్దు చేయండి. మొత్తం ప్రాపర్టీస్ అన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఇంకా వాళ్లతో చర్చలెందుకు?

మ.2.00

ఇంకా, మీకు డీటైల్డ్‌గా ఐఏఎస్ ఆఫీసర్లతో మాటలు కానీ, ఇంకా ఇన్‌డెప్త్‌గా వారి మీద వెళ్ళవలసి వస్తే, సిబిఐ ఎంక్వైరీ చేయించండి. వారి చర్చలతో సంబంధం లేదు. ఈ రోజు సభలో అందరం అడుగుతున్నాం, వీటి మీద సిబిఐ ఎంక్వైరీ వేసినట్లయితే, మరింత డీటైల్డ్ ఎంక్వైరీ జరుగుతుంది. ఇప్పటివరకూ రెండు ఎంక్వైరీలు మాత్రమే జరిగాయి, ఒకటి ఎక్స్‌పర్ట్స్ ఎంక్వైరీ, రెండవది, సొలిసిటర్ జనరల్ ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ, డీటైల్డ్ ఎంక్వైరీ జరగలేదు. సిబిఐ చేత ఎంక్వైరీ చేయించినట్లయితే, వాళ్లు ఏమి సమాధానం చెపుతారో చూడండి. ఇమీడియట్‌గా వీరి మీద యాక్షన్ తీసుకోని, అక్కడ ఎటువంటి పనులు జరగడానికి వీలు లేదు, ఆ లాండును మీరు స్వాధీనం చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ రెండూ చేసిన తరువాతనే మీరు మాట్లాడాలి తప్ప, వారితో చర్చలు గానీ, సంప్రదింపులు గానీ చేసినట్లయితే, ప్రభుత్వం మీద అనుమానాలు వచ్చే పరిస్థితి వస్తుంది. దానికి స్కోప్ ఇవ్వకుండా చేయవలసిన బాధ్యత మీ మీద ఉన్నది. ఎందుకంటే, ఇందులో పార్థసారధి గారు ఒక బాధ్యత కగిలిన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు తాలూకు బావగారని అందరికీ తెలుసు. కాబట్టి, ఆయనను కాపాడుతున్నారనే భావం కూడా ప్రజలందరిలో ఉంది. అది లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ వ్యక్తులు ఎవరికైనా బంధువులు అయినప్పటికీ, మేము తగిన చర్యలు తీసుకుంటామనే భావం ప్రజలలో కలిగించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రభుత్వం ఒక అధికారిని మార్పు చేసేటటువంటి పరిస్థితి పోయి, ఏపిఐఐసిని ఇండస్ట్రీస్ శాఖ నుంచి డిలీట్ చేసి, దానిని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిపార్టుమెంటుకు కలిపిన విషయం is it not an insult to the Government Sir ? ఒక అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయలేక, ఒక అధికారిని సస్పెండ్ చేయలేక, ఆ అధికారిని రక్షించడం కోసం మన డిపార్టుమెంట్‌ను మార్చేయడం. ఇది సుమారుగా 50 సంవత్సరముల నుంచి ఉంది. వాటిని మార్చేసి ఇన్‌ఫ్రాస్టక్చర్ డిపార్టుమెంట్‌కు కలిపారు, అప్పుడు ఉన్నటువంటి మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నా పరిస్థితి ఏమిటి అన్నారు, Whether the APIIC is in my control or not ? సరే, అయితే, నేను ఇండస్ట్రీస్ మినిస్టర్‌ని. నీ క్రిందే ఉంచుతాము అన్నారు. కాబట్టి ఈ మంత్రిగారి క్రిందకే రావడం జరిగింది. లేకపోతే వేరే మంత్రికి వెళ్ళిపోయేది. ఇది చాలా అవమానకరమైన విషయం. రాష్ట్రప్రభుత్వంలో అందరం తలదించుకోవలసినటువంటి అంశం. ఒక అధికారికి దాసోహం అయిపోయాం. ఒక అవినీతిపరుడైన అధికారిని ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకు ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. దానికోసం tagging of the departments ను కూడా మార్చేసే దౌర్భాగ్య పరిస్థితి, బిజినెస్ రూల్స్‌కు, రాష్ట్ర పరిపాలన విధానాలకు వ్యతిరేకంగా ఈ రకమైన చర్యలను తీసుకుని, రాష్ట్రప్రభుత్వం ఎందుకు అన్‌పాపులర్ అయిపోయిందని నేను ప్రశ్నిస్తున్నాను. దయచేసి వాటిని మార్చండి, మళ్ళీ సరైన విధానాలను పెట్టండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఒకటే విషయం, సిబిఐ ఎంక్వైరీ వేస్తారా, వేయరా? అఫీషియల్స్ మీద ఇంపార్టెంట్ పోర్ట్‌ఫోలియో ఉంచి, వారి మీద బాధ్యతలను ఉంచారు. వాళ్ళను తగ్గిస్తారా, లేదా, దయచేసి ఈ విషయాల మీద చెపితే, మేము ఏదన్నా ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది.

SRI K. YADAVA REDDY: There is enough pinching evidence for the violation of the agreement. There is no need for any negotiation or dialogue with the Emaar properties. Therefore, my request to the Government is that they can take a decision on their own and there is no need of consulting or taking with them. If they do that, more thing would be attributed. That is the reason why there is no need of negotiations.

Dr. J. GEETHA REDDY: Sir, we have also felt in the same way. The Government is also not happy today the way in which the Emaar Properties treated. As per the procedure of the collaboration agreement i.e. legal document and other legal procedures we have to follow some legal process అని ఉంది, దానిని బట్టి చూస్తే, that is known as good faith negotiation. ఆ తరువాత వచ్చేది Arbitration. Arbitrator ను మనం అపాయింట్ చేసుకోవచ్చు. When we come to discussion we decided to go to Arbitration or Termination. The termination is also totally cancellation of the registration, which is also part take place before them as and when they come. It is not a chat with them. It is not a private organization. It is a Government. We have to do. As per the Collaboration agreement, we have given an opportunity to come whereby the procedure is adopted and there is a good faith Negotiation, Arbitration and finally Termination. That is the logical procedure took place in the agreement. అని నేను చెబుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అసలు, టెర్మినేషన్ చేసే ఉద్దేశ్యం ఉందా లేదా క్లారిఫై చెయ్యండి.

డా. జె. గీతారెడ్డి : వస్తుందండీ. As per the agreement it is going on. It is laid down procedures.

శ్రీ టి. భానుప్రసాద రావు : ఎగ్రిమెంట్‌ను వాళ్లు వైలేషన్ చేసిన తరువాత... Once they themselves have violated that agreement then why we have to follow the procedure.

Dr. J. GEETHA REDDY: Sir, as per the violation of the agreement.....

SRI T. BHANU PRASAD RAO : They themselves have violated the agreement.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అది కూడా పార్ట్ ఆఫ్ ది డిస్కషన్.

డా. జె. గీతారెడ్డి : సార్, భానుప్రసాద్ గారికి చెప్పడం ఏమిటంటే, వాళ్లు వైలేషన్ చేశారనే, మేము లీగల్ నోటీసు పంపాము. లీగల్ నోటీసులో ఏ వైలేషన్స్, ఏ డీవియేషన్స్ చేశారు మొదలైన వన్నీ చెప్పడం జరిగింది. నోటీసు ఇష్యూయింగ్ అంటేనే, we are going to proceed legally step by step. ఇందులో లా ఉంది, వైలేషన్ ఉంది, మళ్ళీ మళ్ళీ నేను చెప్పేది ఇదే ఆర్‌బిట్రేషన్ ఉంటుంది, తరువాత టెర్మినేషన్ వస్తుంది. Please, understand the legalities.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇప్పుడు అగ్రిమెంటులో చాలా స్పష్టంగా ఉంది, ఆర్‌బిట్రేషన్‌కు వెళ్లాలని ఏ అగ్రిమెంటులో కూడా లేదు, అగ్రిమెంటులో ఏం ఉన్నదంటే, ఏదన్నా, ఆర్‌బిట్రేషన్‌కు వెళ్ళవలసి వచ్చినప్పుడు, టెర్మినేషన్‌కు వెళ్ళవలసి వచ్చినప్పుడు, వైలేషన్‌కోసమని 60 రోజుల నోటీసు ఇవ్వండని, అది వచ్చిన తరువాత, మరొక 60 రోజులకు సంబంధించి నోటీసు ఇచ్చి, టెర్మినేషన్ చేయవచ్చు అనే ప్రొవిజన్ ఈ అగ్రిమెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది. అలా అన్నప్పుడు ఆర్బిట్రేషన్‌కు, చర్చలకు వెళ్ళవలసిన అవసరం లేదు, కాబట్టి ఆ రెండింటిని avoid చేయడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

Dr. J. GEETHA REDDY: Thank you for your suggestion. 60 రోజుల సమయం ఉందని, మరొక 60 రోజులు టెర్మినేషన్‌కని మీరే ఒప్పుకుంటున్నారు. That is the reason why we wanted to discuss with them. We have to discuss with the other party with regard to the committing of their mistakes in the agreement. So, we have issued a Legal Notice for termination of the agreement. This is for Mr. Bhanu Prasad Rao మీరు అసలు ఇందులో మమ్మల్ని అప్రీషియేట్ చేస్తూనే, ఇన్ని డౌట్స్ వ్యక్తపరచడం అవసరం లేదు. ఇందులో ఎలాంటి అపోహలు అవసరం లేదు. The Government will definitely protect the People and the State. యాక్షన్స్ తీసుకుంటున్నామని మీకు తెలియజేస్తున్నాను. Please, understand us. సిబిఐ అంటున్నారు, at this juncture, we have to go step by step. ఆ స్టెప్ అయిపోయిన తరువాత what is the necessary అనే దాని విషయంలో మళ్ళీ we can take action. After responding to the Legal Notice, necessary action would be initiated for cancellation of the registration. గౌరవ సభ్యులు శ్రీ నాగేశ్వరరావు అన్నట్లుగా, లిస్టుకు ఏమీ పెద్ద సమస్య లేదు, it can be easily obtainable.

శ్రీ కె. యాదవ రెడ్డి : సిబిఐ ఎంక్వైరీ వెయ్యాలంటే, అంత లెంగ్తీ ప్రాసెస్‌కు వెళ్లవలసిన అవసరం లేదు. పెద్ద అనుమానాలు ఉన్నాయి కాబట్టే అడుగుతున్నాము.

డా. జె. గీతారెడ్డి : చూడండి, we are going as per the Legal procedure. అన్ని సేల్ అగ్రిమెంట్లలో...

SRI K. YADAVA REDDY: Madam you can take Legal opinion. You can also go to the Hon'ble Supreme Court or any other Courts. It is a time factor. Definitely, it will take 20 to 30 years. డీవియేషన్ అయిపోయింది, వైలేషన్ చేశారు, దాని తప్పు క్లియర్‌గా కన్పిస్తోంది.

Dr. J. GEETHA REDDY: Sir, as per the collaboration agreement this procedure has to be followed.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ పాలడుగు వెంకట్రావుగారిని ఉద్దేశించి) మినిస్టర్‌గారు మాట్లాడుతున్నప్పుడు, మీరు మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఎప్పుడైనా ఇంటర్‌వెన్షన్‌ను అలౌ చేశారా మెంబర్లను? ఇంతకు ముందు మాట్లాడారు కదా! ముందు రిప్లై రానివ్వండి.

మ. 2 . 10

శ్రీ పాలడుగు వెంకట రావు ( అసెంబ్లీ ): అధ్యక్షా, ఇంతకుముందు ఈ కేసు విషయంలో పేపర్ల నిండా ఉంటే నిజంగా నాకు అర్థం కాలేదు. అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశాము. ఇపుడు క్లియర్‌గా అర్థం అయింది. మంత్రిగారు ఇంత ఎందుకు శ్రమ పడవలసి వచ్చిందో? పెట్టిన వాళ్లు మళ్లీ డిస్కషన్ చేయాల్సిన అవసరం లేదు. అన్నింటికంటే మించి మీ ప్రొసీజర్, గవర్నమెంట్ ప్రొసీజర్ ఇన్‌వాల్వ్ అయింది. పేదవారి భూములు తీసుకున్నారు అనేది వచ్చింది. కాబట్టి గవర్నమెంట్ ప్రొసీజర్ జరగాలంటే వెంటనే స్టాప్ చేసి ఇప్పుడయినా let our hands be clean. మన దగ్గర ఏ రకమైన సంబంధం లేకుండా పెట్టుకుంటే, లీగల్‌గా వెళ్లినపుడు వంద సంవత్సరాలు గడిచినా న్యాయం జరగదు.

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, రిప్లయిలో చెప్పిందే చెప్పాల్సి వస్తున్నది. We have categorically mentioned. 60 రోజుల లోపల వారికి టైం ఇచ్చాము కాబట్టి definitely we are going to take action after 60 days. గవర్నమెంట్ ఆర్డరు వచ్చిన దానిపైన అవసరమైతే, ఎపి ఐ ఐ సి రిజిస్ట్రేషన్ స్టాప్ చేయించింది. తరువాత సివిల్ కోర్టుకు వెళ్లడం జరిగింది. కంపెనీ లా బోర్డుకు వెళ్లడం జరిగింది. ఏ యాక్షన్ తీసుకోలేదు? అక్కడ జాప్యం జరిగింది. We are doing everything on the advice of the Members of the Opposition. Government on its own taking all due actions. ఈ యాక్షన్‌లో వెనుకబడ్డారు. వారికి చిత్తశుద్ధి ఉన్నపుడు అడిగిందే మళ్లీ మళ్లీ అడిగితే ఎట్లా? Definitely, as per the collaboration agreement, we will take action. We are the Government but not a private individual. We have to give 60 days time as per the collaboration agreement. After the stipulated period, certainly we will initiate action against them. Now, we can close the issue.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow at 10.00 am.

(Then the House adjourned at 2.13 p.m. to meet again on Wednesday the 15th December, 2010)